ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-8-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 201 పేజీలు: 12 వెల: 6.50


## జూడాలకు 5 శాతం స్టైపెండ్ పెంపు


జనవరి 1, 2026 నుంచి అమలు.. ఇకపై యేటా 3 శాతం పెంపు

సమ్మెను తాత్కాలికంగా విరమించి విధుల్లో చేరాలని ప్రభుత్వం విజ్ఞప్తి

2లో

# ఎపిపిఎస్‌సిని ప్రక్షాళన చేస్తాం

- అవకతవకలకు తావులేకుండా వ్యవస్థ ఏర్పాటు
- గ్రూప్-1 పరీక్షలో చరిత్రలో చూడని అక్రమాలు
- బరితెగించి గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలు
- ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో మూల్యాంకనం
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి జవాబు పత్రాలేమిటి?
- నిబంధనలకు విరుద్ధంగా హాయ్‌లాండ్‌లో పేపర్లు
- సిఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు సమాధానం చెప్పేందుకు సభకు రాలేదు
- గత ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో సిఎం చంద్రబాబు



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఎపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో ఊహకు కూడా అందని స్థాయిలో అక్రమాలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. గత పాలకులు బరితెగించి అక్రమాలకు పాల్పడ్డారని, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించాల్సిన గ్రూప్-1 సర్వీసు అభ్యర్థుల నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, సెక్యూరిటీ గార్డులతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని శాసనసభకు తెలియ చేశారు. 344 నిబంధన కింద శాసనసభలో చేపట్టిన ప్రత్యేకచర్చలో ఆయన ఈ అంశాలను ప్రస్తావించారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 315 ప్రకారం ఏర్పడిన ఎపిపిఎస్సీ రాష్ట్రానికి కీలకమైన అధికారులను ఎంపిక చేసే సంస్థ అని, దాని విశ్వసనీయతను దెబ్బతీసేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో సిఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు వాటిపై ప్రజలకు సమాధానం చెప్పేందుకు శాసనసభకు రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. ఎదురుదాడి చేసేందుకు 24 గంటలూ కుట్రలు చేయటం కాదని బాధ్యతాయుతంగా జవాబు చెప్పాలని సవాలు చేశారు.

**కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోలేదు**

2018లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 1.14 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 325 మందిని షార్ట్‌లిస్ట్ చేశారని. ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధించుకునే ఈ పరీక్షల నిర్వహణలో నిబంధనలను పూర్తిగావిస్మరించారని సిఎం చంద్రబాబు తెలిపారు. పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలను సైతం అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్టుతో తరలిస్తామని, అలాంటిది రాష్ట్రాన్ని పాలించే అధికారులను ఎంపిక చేసే గ్రూప్-1 పరీక్షల జవాబు పత్రాల విషయంలో భద్రతను గాలికి వదిలేసి ఇష్టానుసారం వ్యవహరించారని మండిపడ్డారు. డిజిటల్ మూల్యాంకనాన్ని పక్కనపెట్టి మాన్యువల్ ఎవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ కోర్టును >>2

## త్యాగం మీది.. అండ మాది

వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం

నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో

## బిసి రిజర్వేషన్ల పెంపుతో మారనున్న రాజకీయ ముఖచిత్రం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త సమీకరణాలు

### గ్రామం నుంచి జిల్లా వరకు బిసి నాయకత్వానికి ఊతం

**ఏలూరు, ఆగస్టు 19 పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రూరల్ ప్రాంతాల్లో 34 శాతం, అర్బన్ ప్రాంతాల్లో 33.1 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశముంది. ఇప్పటివరకు స్థానిక రాజకీయాల్లో ఉన్న ఆధిపత్య సమీకరణాలకు భిన్నంగా కొత్త బిసినాయకత్వం తెరపైకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రభావం గణనీయంగా ఉండనుంది. రిజర్వేషన్ రోస్టర్ ఖరారైన తర్వాత ఏయే స్థానాలు బిసిలకు కేటాయించబడతాయనే అంశం స్పష్టత రానున్నప్పటికీ.. రాజకీయ పార్టీల్లో మాత్రం ఇప్పటి నుంచే స్థానిక నాయకత్వంపై కసరత్తు ప్రారంభమయ్యే అవకాశముంది.

**34 శాతం.. గ్రామీణ రాజకీయాల్లో కీలక మలుపు**

రూరల్ ప్రాంతాల్లో 34 శాతం బిసి రిజర్వేషన్ అమలైతే సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిటిసి, జడ్పిటిసి వంటి స్థానాల్లో బిసిలకు మరింత ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంటుంది. దీంతో ఇప్పటివరకు రాజకీయంగా పెద్దగా అవకాశం లభించని అనేక మంది బిసి యువ నాయకులు స్థానిక సంస్థల ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది.

**సర్పంచ్ పదవులపై ప్రధాన పార్టీల దృష్టి:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ పదవులు గ్రామీణ రాజకీయాల్లో కీలకమైనవి. బిసి రిజర్వేషన్ పెరగడంతో ప్రధాన రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న బిసి నాయకులను గుర్తించి ముందుకు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. >>2

# డేటా సెంటర్లపై అపోహలు వద్దు

### 6.5 గిగావాట్ల డాటా సెంటర్ల లక్ష్యం పూర్తి

### పారిశ్రామిక కేటాయింపుల నుంచే డేటా సెంటర్లకు నీరు

### విశాఖకు ఐటీ సంస్థలు క్యూ, అనుబంధ సంస్థలు రాక

### అసెంబ్లీలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి లోకేష్



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్


**విజయవాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 6.5 గిగావాట్లకు మించకుండా లక్ష్యాన్ని పూర్తి చేశామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో డేటా సెంటర్లపై వస్తున్న అపోహలపై నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ "కొంతమంది కావాలని డేటా సెంటర్లపై అపోహలు సృష్టిస్తున్నారు. గూగుల్ అనే సంస్థ విశాఖ వస్తున్నామని ప్రకటించాకే ఐటి సంస్థలు విశాఖవైపు చూస్తున్నాయి. మనమంతా వాడే స్మార్ట్ ఫోన్ అందులో వినియోగించే ఎఐ డేటా సెంటర్లతో ముడిపడి ఉంది. 1995లో చంద్రబాబు ఐటి నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆ ప్రక్రియలో పనిచేసే ఎంప్లాయ్ చనిపోయారు. అప్పుడున్న ప్రతిపక్షం వాళ్లు కంప్యూటర్ రేడియేషన్ వల్ల ఆ ఎంప్లాయ్ చనిపోయారని ఆరోపణలు చేశారు. అప్పుడు వెనక్కి తగ్గి ఉంటే, హైదరాబాద్ ఈరోజు ప్రస్తుత స్థాయికి వచ్చేది కాదు. డేటా సెంటర్లపై వస్తున్న అపోహలు కూడా అలాంటివే" అని స్పష్టం చేశారు. "డేటా సెంటర్లకు సంబంధించి మాధవి మూడు సమస్యలు చెప్పారు. మొదటిది నీటి భద్రత, గోదావరి నుంచి ఐదేళ్ల సరాసరి తీసుకుంటే సాధారణంగా ప్రతిఏటా 3వేల టిఎంసిల నీరు బంగాళాఖాతంలో వృథాగా పోతోంది. మనం ఆ నీటిలో కొంత భాగాన్ని పోలవరంలోకి మళ్లించి గ్రావిటీ ద్వారా విశాఖకు తీసుకువస్తున్నాం. >>2

## స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

3లో



## జూడాల కళ్లకు గంతలు.. కూరగాయల అమ్మకంతో నిరసన..

**గుంటూరు మెడికల్ , ఆగస్టు 19 ప్రభాత వార్త:** పీజీ వైద్యుల సముచిత వేతనభత్యం పెంపుతో పాటు తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె పదో రోజుకు చేరుకుంది. మూడో దశలో భాగంగా మూడో రోజు కూడా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రుల్లో జూనియర్ వైద్యుల ఆందోళనలు కొనసాగాయి. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కొనసాగించారు. స్వచ్ఛంద రిలే దీక్షలో భాగంగా 15 మంది పీజీ వైద్యులు ఉదయం 9 గంటల నుంచిరాత్రి 9 గంటల వరకు దీక్షలో పాల్గొన్నారు.

**కళ్లకు గంతలు కట్టుకుని నిరసన**

నేటి ఆందోళనలో భాగంగా జూనియర్ వైద్యులు కళ్లకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టి పడాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. వైద్యుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

**కూరగాయలు విక్రయిస్తూ వినూత్న నిరసన**

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం నేపథ్యంలో పీజీ వైద్యులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజలకు తెలియజేసేలా కూరగాయలు విక్రయిస్తూ నిరసన చేపట్టారు. వేతనభత్యం ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా లేకపోవడంతో ఎదురవుతున్న ఆర్థిక భారాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

**ముఖ చిత్రాలపై నిరసన సందేశాలు**

మధ్యాహ్నం ముఖచిత్రాలపై నిరసన సందేశాలను చిత్రిస్తూ కార్యక్రమం నిర్వహించారు. తమ డిమాండ్లను సృజనాత్మకంగా ప్రజలకు తెలియ జేస్తూ జూనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

**అత్యవసర సేవలకు దూరంగా.. రోగుల రాక తగ్గుదల**

సమ్మె మూడో దశలో భాగంగా జూనియర్ వైద్యులు అత్యవసర వైద్య సేవల నుంచి కూడా వైదొలగడంతో ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల రాక తగ్గినట్లు జూడా ప్రతినిధులు తెలిపారు. పలువురు రోగులు ప్రత్యామ్నాయ వైద్య సదుపాయాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడే పేద, మధ్యతరగతి వర్గాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు.

**ఆందోళన మధ్యా.. రక్తదానానికి సిద్ధం**

సమ్మె కొనసాగుతున్నప్పటికీ సమాజం పట్ల తమ బాధ్యతను చాటేందుకు జూనియర్ వైద్యులు రేపు రక్తదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. వైద్యుల పోరాటం కొనసాగుతూనే ప్రజాసేవకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని వారు తెలిపారు.

**చర్చలకు సిద్ధం**

తమ సమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వం చర్చలకు ముందుకు వస్తే జూనియర్ వైద్యులు సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం తెలిపింది. సామరస్యపూర్వక చర్చలద్వారా సమస్యకు త్వరితగతినపరిష్కారం లభించాలని ఆకాంక్షి ంచింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తే ఎటు వంటి అంతరాయంలేకుండా రోగులకు వైద్యసేవలు అందించేందుకు

## జూడాలకు 5 శాతం స్టైపెండ్ పెంపు

**గుంటూరు మెడికల్ , ఆగస్టు 19, ప్రభాత వార్త:** జూనియర్ వైద్యుల స్టైపెండ్ పెంపు డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న స్టైపెండ్‌పై 5 శాతం పెంపునకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పెంపును 2026 జనవరి 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించింది. అనంతరం ప్రతి యేడాది ఇంటర్నీలకు 3 శాతం, పిజి, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు 3 శాతం చొప్పున స్టైపెండ్ పెంచనున్నట్లు వెల్లడించింది.ప్రస్తుతం ఇంటర్నీలకు నెలకు రూ.25,906 స్టైపెండ్ అందుతోంది. తమ స్టైపెండ్‌ను 15 శాతం పెంచాలని జూనియర్ వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం 5 శాతం పెంపునకు నిర్ణయం తీసుకుంది. జూడాల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించిందని, అయితే 15 శాతం పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది.

**యేటా రూ.586 కోట్ల వ్యయం**

జూనియర్ వైద్యుల స్టైపెండ్ల కోసం ప్రభుత్వం ఇప్పటికే ఏటా రూ.586.08 కోట్లను ఖర్చు చేస్తోందని తెలిపింది. 15 శాతం స్టైపెండ్ పెంపు అమలు చేస్తే ప్రభుత్వంపై యేటా మరో రూ.87.91 కోట్ల అదనపు భారం పడుతుందని పేర్కొంది. జూడాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జూలై 17 నుంచి వరుసగా చర్చలు జరిపిందని తెలిపింది. ఆగస్టు 15నకూడా జూడా ప్రతినిధులతో చర్చలు నిర్వహించినట్లు పేర్కొంది. 15 శాతం పెంపు డిమాండ్‌పై జూడాలు మరోసారి పునరాలోచించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

**వెంటనే విధుల్లో చేరాలి**

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు యథావిధిగా కొనసాగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జూనియర్ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని కోరింది.

## ఎపిపిఎస్‌సిని ప్రక్షాళన చేస్తాం

>> తప్పు దోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేశారని చంద్రబాబు అన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత సరిదిద్దుకోవాల్సింది పోయి హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం కోసం రూ.1.19 కోట్ల విలువైన పనులకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఒకవైపు కోర్టు ఆదేశాలు ఉండగానే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టారని తెలిపారు. హైకోర్టు ఈ వ్యవహారంపై విచారణ జరిపి విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు**

గ్రూప్-1 వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులు రాసిన పరీక్షా పత్రాలను అర్హత లేని ప్రైవేటు వ్యక్తులతో దిద్దించారని సిఎం చంద్రబాబు మండిపడ్డారు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, గృహిణులు, నిరుద్యోగులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు, ల్యాబ్ టెక్నీషియన్లతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, హెచ్‌ఓడిలు వంటి నిపుణులు చేయాల్సిన మూల్యాంకనాన్ని టీచర్లు, లెక్చరర్లు, ఇతర అనర్హులతో చేయించడం తీవ్ర ఉల్లంఘన అని అన్నారు. మొత్తం 158 మంది ప్యానల్‌ను ఎంపిక చేసి అందులో 72 మందికి మూల్యాంకన బాధ్యతలు అప్పగించారని, వారిలో 25 మంది అనధికారికంగా నియమించిన వారేనని చంద్రబాబు తెలిపారు. మరో 66 మంది ఎవాల్యుయేటర్లు అనధికారికంగా పరీక్ష పత్రాలు దిద్దారని ఆరోపించారు. ప్రైవేటు వ్యక్తుల ల్యాప్‌టాప్‌లకు పరీక్షా మూల్యాంకన వివరాలను పంపించారని, పిడిఎఫ్ జవాబు పత్రాలను ప్రైవేటు ఈ మెయిళ్లు, గూగుల్ డ్రైవ్, వాట్సప్ ద్వారా పంపించారని చెప్పారు. ఎపిపిఎస్సీ స్ట్రాంగ్ రూమ్ నుంచి జవాబు పత్రాలను అనధికారికంగా తరలించి 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో ఉంచారని సిఎం తెలిపారు. మొదట హైదరాబాద్‌లో, ఆ తర్వాత హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం నిర్వహించారని చెప్పారు. హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం జరగలేదని హైకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిన సమయంలోనే లాజిస్టిక్స్ కోసం రూ.1.14 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు.

**డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు**

కొత్త ఛైర్మన్‌గా గౌతమ్ సవాంగ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాన్యువల్ ఎవాల్యుయేషన్‌కు ఆదేశాలు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 49 వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్‌లు ముద్రించినట్లు చెప్పారు. జవాబు పత్రాల్లో వేర్వేరు రాతలు, మార్పులు, చేర్పులు, ఓవర్‌రైటింగ్‌లు గుర్తించారని తెలిపారు. 734 ఓఎంఆర్ స్లిప్‌లలో 718 స్లిప్‌లలో మార్పులు జరిగినట్లు వెల్లడించారు. 21 స్లిప్‌లపై ఎలాంటి సంతకాలు లేకపోవడం అక్రమాల తీవ్రతకు నిదర్శనమన్నారు. గ్రూప్-1 పరీక్ష రాసిన ఒక అభ్యర్థినే అదే పరీక్షకు ఎవాల్యుయేషన్ ఎగ్జామినర్‌గా నియమించడం మరింత దారుణమని సిఎం అన్నారు. ఎగ్జామినర్ల జాబితాలను వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో పెట్టారని తెలిపారు. మూల్యాంకనం జరిగే హాల్లో 17 రోజుల పాటు సిసి కెమెరాలు లేకపోవడం, మొబైల్ ఫోన్లను అనుమతించడం వంటి దారుణాలు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఎపిపిఎస్సీ నిబంధనల ప్రకారం వైటనర్ వినియోగించకూడదని స్పష్టం చేస్తుండగా, ఓఎంఆర్ వాల్యుయేషన్ స్లిప్‌లలో వైటనర్ వినియోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నివేదికలు వెల్లడించాయని చంద్రబాబు తెలిపారు.


**వ్యవస్థలు యువత భవిష్యత్తు కోసమే**

2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని చాలా సార్లు చెప్పానని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. ప్రజా వేదిక నుంచి రాష్ట్ర బ్రాండ్ వరకు దెబ్బతీశారని, ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు. వ్యక్తుల కోసం వ్యవస్థ కాదు.. యువత భవిష్యత్తు కోసమే వ్యవస్థ. తప్పు చేస్తే కఠినంగా శిక్ష పడుతున్న భయం ఉండాలని అన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని చంద్రబాబు అన్నారు. తప్పు చేసి పారిపోవడం కాదని, ఎందుకు జరిగిందో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యక్తులపై ఉందన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలను పూర్తిగా విశ్లేషించి తదుపరి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెప్పారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఎపిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తామని పారదర్శకమైన మూల్యాంకన విధానం, బలమైన భద్రతా ప్రమాణాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు, మేధావుల నుంచి అభిప్రాయాలు తీసుకుని సంస్కరణలు చేపడతామని వెల్లడించారు. ఇలాంటి అక్రమాలు మళ్లీ జరగకుండా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. తప్పు చేసిన వ్యక్తులు ఎప్పటికైనా దొరికిపోతారు అనడానికి ఎపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్షలే ఉదాహరణ అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంత దారుణమైన కుంభకోణం జరిగితే రాష్ట్ర భవిష్యత్తు ఏమిటో ప్రజలు ఆలోచించాలని ముఖ్యమంత్రి అన్నారు.

## శేషాచలంలోకి పెద్దపులి

### వెంకటగిరి రేంజ్‌లో జాడ గుర్తించిన అటవీశాఖ

**తిరుపతి,ఆగస్టు19 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవులు ఎర్రచందనం వృక్షసంపదకు నిలయం. ఇక్కడ స్మగ్లర్లను కట్టడిచేయడానికి ఇప్పటికే చిరుతలు, ఏనుగులు సంచారం ఉన్నా తాజాగా పెద్దపులి జాడలను శేషాచలం అడవిలో అటవీశాఖ అధికారులు కనుగొన్నారు. నల్లమల అటవీప్రాంతం నుండి ఇటువైపు సంచారం ఉన్నట్లు గుర్తించారు. తిరుపతి జిల్లాలోని శేషాచల అటవీ ప్రాంతంలో తొలిసారిగా ట్రాప్ కెమెరాలకు పెద్దపులి సంచారం చిక్కింది. పులి శేషాచలం అడవుల్లోకి ప్రవేశించినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. వెంకటగిరి రేంజ్ వేములూరు బీట్ పరిధిలో పెద్దపులి కదలికలు నమోదయ్యాయి.శేషాచలం అడవుల్లో పెద్దపులి సంచారంతో కలకలం మొదలైంది. తిరుపతి అడవుల్లో పెద్దపులి సంచరించడం చరిత్రలో ఇదే మొదటిసారిగా చెబుతున్నారు. కెమెరాకు చిక్కడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. స్థానికులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయాల్లో ఘాట్ రోడ్లు అటవీ మార్గాల్లో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పెద్దపులి ఇప్పుడు తిరుపతి-తిరుమల అటవీప్రాంతంవైపు వస్తే పరిస్థితి ఏంటనే ఆందోళన మొదలైంది.



బుధవారం వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు నష్టపరిహారం చెక్కు అందిస్తున్న సిఎం చంద్రబాబు

## త్యాగం మీది.. అండ మాది

### వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం

### నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన సిఎం చంద్రబాబు

### ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు

**విజయవాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం, బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

**రూ.518 కోట్ల మేర పరిహారం అందజేత:**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకుగానూ ఓటిఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటిఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్లైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

## మారనున్న రాజకీయ ముఖచిత్రం

>> దీంతో గ్రామస్థాయిలో ఇప్పటికే ఉన్న రాజకీయ సమీకరణాలు మారడమే కాకుండా కొన్ని గ్రామాల్లో కొత్త నాయకత్వం పుట్టుకొచ్చే అవకాశం ఉంది.

**ఎంపిటిసి, జడ్‌పిటిసిల్లోనూ ప్రభావం**

బిసి రిజర్వేషన్ ప్రభావం కేవలం గ్రామపంచాయతీలకే పరిమితం కాకుండా మండల, జిల్లా స్థాయి స్థానిక సంస్థలపైనా పడనుంది. ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాల రిజర్వేషన్‌లో మార్పులతో మండల రాజకీయాల్లో బిసి నాయకుల ప్రాధాన్యం పెరగవచ్చు. ఇప్పటివరకు గ్రామ రాజకీయాలకే పరిమితమైన పలువురు నాయకులు మండల, జిల్లా స్థాయికి ఎదిగే అవకాశం కూడా ఉంటుంది.

**పట్టణాల్లో 33.1శాతం.. కొత్త రాజకీయ సమీకరణాలకు అవకాశం**

అర్బన్ ప్రాంతాల్లో 33.1 శాతం రిజర్వేషన్ అమలు అయితే మున్సిపాలిటీలు, పట్టణ స్థానిక సంస్థల్లోనూ బిసిల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం తదితర పట్టణాల్లో వార్డు రిజర్వేషన్లు తుది రూపం దాల్చిన తర్వాత ఆయా ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయన్నది ఆసక్తికరంగా మారనుంది.

**బిసి మహిళలకు మరిన్ని అవకాశాలు**

బిసి రిజర్వేషన్లకు మహిళా రిజర్వేషన్లు కూడా వర్తించే సందర్భంలో బిసి మహిళలకు స్థానిక రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కొత్త మహిళా నాయకత్వం కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే స్థానిక సంస్థల్లో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతున్న నేపథ్యంలో బిసి మహిళలకు రిజర్వేషన్ మరింత రాజకీయ అవకాశాలను కల్పించనుంది.

**పార్టీల్లో టికెట్ల కేటాయింపుపై ప్రభావం:**

రిజర్వేషన్ల పెంపు ప్రభావం కేవలం ఎన్నికల ఫలితాలపైనే కాకుండా రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపికపైనా పడనుంది. ఏ గ్రామపంచాయతీ ఏ వర్గానికి రిజర్వ్ అవుతుంది? ఏ ఎంపిటిసి స్థానం బిసికి దక్కుతుంది? ఏ జడ్‌పిటిసి స్థానంలో బిసి అభ్యర్థిని నిలబెట్టాలి? అనే అంశాలపై రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో స్థానికంగా బలమైన బిసి నాయకులకు రాజకీయ పార్టీల్లో డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. గతంలో బిసిలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24శాతానికి తగ్గడంతో స్థానిక సంస్థల్లో బిసి ప్రాతినిధ్యం తగ్గిందని బిసి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం తిరిగి 34శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించడం బిసి వర్గాల్లో రాజకీయంగా ప్రాధాన్యమైన అంశంగా మారింది. జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస్ కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. స్థానిక సంస్థల్లో బిసిలకు ఎ,బి,సి,డి వర్గీకరణతో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

**కొత్త నాయకత్వానికి పునాది?**

స్థానిక సంస్థలు రాజకీయ నాయకత్వానికి తొలి మెట్టు. సర్పంచ్‌గా ప్రారంభమైన అనేక మంది నాయకులు తరువాత ఎంపిపి, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపి స్థాయికి ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్ల పెంపు ఉమ్మడి పశ్చిమగోదావరిలో కొత్త తరం బిసి రాజకీయ నాయకత్వానికి పునాది వేస్తుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. అయితే అసలు రాజకీయ చిత్రం తుది రిజర్వేషన్ రోస్టర్ విడుదలైన తర్వాతే స్పష్టమవుతుంది. ఏ గ్రామం, ఏ మండలం, ఏ వార్డు ఏ వర్గానికి కేటాయించబడుతుందన్నదే వచ్చే స్థానిక ఎన్నికల అసలు రాజకీయ సమీకరణాలను నిర్ణయించనుంది.

## డేటా సెంటర్లపై అపోహలు వద్దు

>> ప్రస్తుత సాంకేతికత ప్రకారం 6.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఇన్‌స్టాల్ అయితే 3 టిఎంసిల నీరు అవసరమవుతుంది. పోలో ఆల్టో ఇంటెల్ ఏర్పాటుచేసిన డేటా సెంటర్‌ను స్వయంగా చూశాను. అక్కడ వాటర్ కూల్ టెక్నాలజీ లేదు, అంతా ఎయిర్ కూల్ టెక్నాలజీ వాడుతున్నారు. ఇంకా కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. నీటి వినియోగం మరింత తగ్గించుకుంటూ వస్తున్నారు. ఎనర్జీ అవసరాలు కూడా తగ్గించే టెక్నాలజీ రాబోతోంది. పోలవరం నుంచి వస్తున్న నీరు ప్రత్యేకంగా విశాఖపట్నం నగర ప్రజల తాగు, సాగు, పరిశ్రమల అవసరాలకు కేటాయింపులు జరిగాయి. పరిశ్రమలకు కేటాయించిన నీటి వాటా నుంచే డేటా సెంటర్లకు అవసరమైన నీరందిస్తాం. రాబోయే 18నెలల్లో పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా విశాఖ ప్రజలకు తాగునీరు అందిస్తాం. డేటా సెంటర్లకు డెడికేటెడ్ పైప్ లైన్ ద్వారా నీరు అందిస్తాం తప్ప సిటీ ఇన్ ఫ్రా నుంచి మళ్లించేది లేదు" మంత్రి లోకేశ్ వివరించారు.

**థర్మల్ ప్లాంటులపై మాట్లాడరెందుకు?**

"గిగావాట్ థర్మల్ పవర్ ప్రాజెక్టు డేటా సెంటర్ ఉపయోగించే నీటి కంటే పదిరెట్లు ఎక్కువగా వినియోగిస్తుంది. విశాఖలో ఇప్పుడు డేటా సెంటర్లపై ధర్నా చేస్తున్న వారు ఏనాడు థర్మల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. ఎనర్జీ కావాలి, డేటా సెంటర్ వద్దనడం ఎలా సబబు? ఈరోజు ఉన్న పరిస్థితుల్లో ఎఐ అనివార్యం. అది మన జీవితం భాగమైంది. గూగుల్ పెద్దఎత్తున పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం వల్లే మిగిలిన గ్లోబల్ సంస్థలు విశాఖలో తమ డేటా సెంటర్లకు భూములు కేటాయించాలని అడుగుతున్నాయి. డేటా సెంటర్లు కనీసం 70శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలని స్పష్టంగా చెప్పాం. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌నే వాడాలని వారికి చెప్పాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా మంత్రి గొట్టిపాటి నాయకత్వంలో డిస్ట్రిబ్యూషన్ లైసెన్సు కూడా ఇచ్చాం. విద్యుత్ ఛార్జీల విషయంలో ఎలాంటి పెంపుదల ఉండదు. విద్యుత్ ఛార్జీలు ఎట్టి పరిస్థితుల్లో పెంచేది లేదని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నారు. పెంచకపోగా ఈ యేడాది 13పైసలు విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత ఎన్‌డిఏ ప్రభుత్వానిది. ప్రత్యేకించి ఒక సంస్థ 100 ఎంఎల్‌డి డిశాలినేషన్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తోంది. దానికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**ఎకో సిస్టమ్ వస్తుంది.. ఉద్యోగాలు తెస్తుంది:**

"డేటా సెంటర్ల వల్ల ఉద్యోగాలు వస్తాయా అనే చర్చ జరుగుతోంది. డేటా సెంటర్ చుట్టూ ఎకో సిస్టమ్ చాలా ముఖ్యం. ఎఐ డేటా సెంటర్స్ వస్తున్నాయి. అడ్వాన్స్‌డ్ చిప్స్ రావాలి. ఆ చిప్స్‌ను ఈరోజు గూగుల్ తీసుకువస్తుంది. దానివల్ల ఎఐకి సంబంధించిన కటింగ్ ఎడ్జ్, ఇతర కంపెనీలు విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుంటాయి. భారీ ఎత్తున వస్తున్న డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌కు ఎయిర్ కూలింగ్ సిస్టమ్ అవసరం. ప్రతి ఐదేళ్లకు దానిని అప్ గ్రేడ్ చేయాల్సి ఉంటుంది. దానివల్ల ఈరోజు కేరీర్, ఎల్జీ ఎపిలో పెట్టుబడులు పెడుతున్నాయి. మరో కంపెనీ కూడా ఈరోజు ఎపికి వస్తోంది. రైజింగ్ రాయలసీమలో మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తున్నందున అక్కడ కేవలం కూలింగ్ ఎకోసిస్టమ్ వల్ల 20వేలమందికి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించబోతున్నాం.

**రాష్ట్రవ్యాప్తంగా అనుబంధ సంస్థలు వస్తున్నాయి..**

పవర్ జనరేషన్, ట్రాన్స్ మిషన్ లైన్లు... 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు సరిపడా వరల్డ్ క్లాస్ డేటా సెంటర్లు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉంది. అందులో భాగంగా మరికొన్ని కంపెనీలు విశాఖలో భూములు అడుగుతున్నారు. వరల్డ్ క్లాస్ ట్రాన్స్ ఫార్మర్ల తయారీ, డెలివరీ కోసం ఇన్ ఫ్రా కావాలని కోరుతున్నారు. అది కూడా విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేస్తాం. పవర్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలు కూడా ఈరోజు రాయలసీమకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అక్కడ ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్ ఉన్నందునే అక్కడే పవర్ ఎలక్ట్రానిక్స్ వస్తున్నాయి. అందువల్ల పవర్ ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం. ఫైబర్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలను కూడా ఎపికి తీసుకువస్తున్నాం. విశాఖలో మూడు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటుచేసి గ్లోబల్ ల్యాండింగ్‌తో అనుసంధానిస్తున్నాం. దీనివల్ల ఐటి, జిసిసి, ఐటి అనుబంధ పరిశ్రమలు వస్తాయి. డేటా సెంటర్ల వల్ల లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్ సపోర్టింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ విశాఖ కేంద్రంగా తయారవుతోంది. గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ఒక లాజిస్టిక్స్ సంస్థ వెయ్యికోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. సర్వర్, పవర్ ఎలక్ట్రానిక్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్స్ స్టోర్ చేయడానికి విశాఖ కేంద్రంగా మరో ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తాం. దీనివల్ల వేర్ హౌసింగ్, కమర్షియల్, రెసిడెన్షియల్, ట్రాన్స్ పోర్టేషన్, హాస్పిటాలిటీ, రిటైల్, మెయింటెనెన్స్, సర్వీసెస్ లో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని మంత్రి లోకేశ్ వివరించారు.

**విశాఖపట్నం..ఇక ఎఐ పట్నం:**

"అశ్వినీ వైష్ణవ్ గూగుల్ శంకుస్థాపనకు వచ్చినపుడు ఇక విశాఖపట్నం కాదు... ఎఐ పట్నంగా మారబోతోంది అని చెప్పారు. విశాఖ గేట్ వే ఆఫ్ ఇండియా ఎఐ ఎకో సిస్టమ్ మార్చడం మా కమిట్మెంట్. దీంతోపాటు రియల్ ఎస్టేట్ వారు జిసిసిలు, ఐటి సెజ్‌లు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఒక అమెరికన్ యూనివర్సిటీ ఎఐ రిలేటెడ్ సబ్జెక్ట్‌తో విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయబోతున్నారు. ఆ పేరు ఇప్పుడు చెప్పడం ఒప్పందం ప్రకారం కుదరదు కనుక చెప్పడంలేదు" అని లోకేశ్ పేర్కొన్నారు.

**కావాలనే అపోహలు సృష్టిస్తున్నారు:**

"కావాలని కొందరు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఎక్కడా పర్యావరణ ఉల్లంఘనలు చేయడం లేదు. కొంతమంది కావాలని దొంగ వీడియోలు తీసుకొచ్చి ఏదో అయిపోతుందని చెప్పే మాటలను పట్టించుకోవద్దు. స్టాన్ఫోర్డ్ వర్సిటీ సమీపంలో పోలో వోల్టో డేటా సెంటర్ స్వయంగా చూశాను. కనీసం అక్కడ ఉన్నట్లు కూడా మాకు తెలియలేదు. దయచేసి విశాఖ ప్రజలు దుష్ప్రచారం నమ్మవద్దు, మేం పట్టుదల, కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాం. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో డేటా సెంటర్ మన గడ్డపై ఉండాల్సిన అవసరం చాలా ఉంది. కొత్తగా ఎఐ స్మార్ట్ ఫోన్లు, డివైజ్‌లు వస్తున్నాయి. ఆ డేటా అంతా ఎఐ డేటా సెంటర్‌లో స్టోర్ అవుతుంది. ఐదేళ్లలో ఆపరేటింగ్ సిస్టమ్స్ కూడా మారబోతున్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కష్టపడి పెట్టుబడులు తీసుకువస్తున్నాం. అపోహలు అస్సలు నమ్మొద్దు. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌లో రెన్యువబుల్ ఎనర్జీ వాడి గ్రీన్ స్టీల్ తయారు చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేసేపుడు భూమిని చదును చేయాలి. దానిని ప్రకృతి విధ్వంసం అనడం ఎంతవరకు న్యాయమో ప్రజలు ఆలోచించాలి. అభివృద్ధి జరిగే సమయంలో ప్రకృతిపై కొంత భారం ఉంటుంది. దానిని కనీస స్థాయిలో తగ్గించేందుకు ఒక కార్యాచరణ పెట్టుకొని మేం పనిచేస్తున్నాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నూరుశాతం సస్టయినబుల్ మెకానిజంతో డేటా సెంటర్స్, ఐటి ఎకో సిస్టమ్, అనకాపల్లిలో ఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్, స్టీల్ ఎకో సిస్టమ్ వస్తున్నాయి. వీటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది" అని మంత్రి లోకేశ్ చెప్పారు.

## వారం - వర్జ్యం

20-08-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
తి.అష్టమి రా.9.20
న.విశాఖ ఉ.9.09
వ.మ.1.36-మ.3.23
దు1. ఉ.10.04-ఉ.10.54
దు2. మ.3.07-మ.3.57
రాహు మ.1.30-మ.3.00 శుభ లేదు

## వార్తాఫలం

**మేషం :** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోకి వస్తుంది.

**వృషభం :** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది. మీకు అనుకూలాంశాలు ఎక్కువగా ఉంటాయి.

**మిథునం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వివాహ యత్నాలు లభిస్తాయి. ఆరోగ్యం వట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** నూతన కాంట్రాక్ట్‌లకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటారు. విహార యాత్రలు చేస్తారు.

**సింహం :** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. ప్రయాణాలు జాగ్రత్త.

**కన్య :** విద్యావకాశాలు పొందుతారు. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వస్త్ర లాభం.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పదవులలో, హోదాలు లభించటానికి సమయం పడుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృశ్చికం :** పాత బాకీలు వసూలవుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వివాహ యత్నాలు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు :** పెద్దల శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించటానికి కాలంకలసి రాదు. క్రయ విక్రయాలకు దూరంగా ఉండండి.

**మకరం :** విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది. ధన లాభం. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.


**కుంభం :** సంక్షేమ సంఘాల వలన లాభ పడతారు. మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. ఆరోగ్యం వట్ల మెలుకువ అవసరం.

**మీనం :** చాలాకాలంగా పరిష్కారం కాని కుటుంబ సమస్యలు ఈ రోజు పరిష్కారమవుతాయి. వాహన సౌఖ్యం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చరిత్రను సజీవంగా భవిష్యత్తు తరాలకు అందించే నేర్పరులు ఛాయా చిత్రకారులు

### -సిఎం చంద్రబాబు



**విజయవాడ.ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రను సజీవంగా భవిష్యత్తు తరాలు అందించే నేర్పరులు ఛాయా చిత్రకారులని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఓ ఫోటో చూడగానే ఇది మన గతమనే ఆలోచన వస్తుందన్నారు. ఫోటోల్లో బంధించిన అనేక ఘట్టాలు చిర స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన అసెంబ్లీ ప్రాంగణంలో ఫొటోగ్రాఫర్లతో కలిసి సందడి చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం కొద్దిసేపు ఫొటోగ్రాఫర్‌గా మారిపోయారు.

ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్ల కెమెరాను చేతిలోకి తీసుకుని, వారినే క్లిక్ అనిపించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో తనను కలిసిన మీడియా ఫొటోగ్రాఫర్లకు చంద్రబాబు తొలుత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిలో ఒకరి కెమెరాను తీసుకుని వారికి ఫొటోలు తీశారు. తాను తీసిన ఫొటోలను తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు ఓ ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. "చరిత్రను నమోదు చేసే, జ్ఞాపకాలను భద్రపరిచే ఫొటోగ్రాఫర్లకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ రోజు మన మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం గౌరవంగా భావిస్తున్నాను. వారి అంకితభావం, కళానైపుణ్యం, అవిశ్రాంత కృషి మనందరికీ కొత్త దృక్కోణాలను అందిస్తాయి.

ప్రతి చిత్రం రాబోయే తరాల కోసం కాలంలోని ఒక భాగాన్ని భద్రపరుస్తుంది. స్ఫూర్తినిచ్చే క్షణాలను బంధిస్తూ ఫొటోగ్రఫీ కమ్యూనిటీ ముందుకు సాగాలి అంటూ చంద్రబాబు తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్లతో బిసిలకు అందలం



**విజయవాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత నేతృత్వంలో బిసి నాయకుల సంబరాలు జరుపుకున్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి బిసి నేతలు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బిసిల అభ్యున్నతే లక్ష్యంగా టిడిపి ఆవిర్భవించిందన్నారు. బిసిలకు వెన్నుదన్నుగా అన్న ఎన్టీఆర్, సిఎం చంద్రబాబు నిలిచారన్నారు. బిసిలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు టిడిపి ప్రభుత్వాల హయాంలోనే లభించాయన్నారు. తొలుత ఎన్టీఆర్ బిసిలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యులు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సిఎం చంద్రబాబు బిసిలను అన్నిరంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. 1995లో సిఎం చంద్రబాబు ఆ సంఖ్యను 34శాతానికి పెంచారన్నారు. 2021 వరకూ ఆ రిజర్వేషన్లు కొనసాగుతూ వచ్చాయన్నారు. జగన్ వచ్చిన తరవాత స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లకు కోత విధించి, 24శాతం అమలు చేశారన్నారు. దీనివల్ల బిసిలు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. బిసిలకు పదవులే కాకుండా ఆర్థికంగా లబ్ధి కలిగించే పథకాలను సైతం జగన్ రద్దు చేశారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బిసిలను, ఆ సామాజిక వర్గ నేతలను తప్పుడు కేసులతో వేధించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బిసి రిజర్వేషన్లను 34శాతానికి పెంచుతూ సిఎం నిర్ణయం, చారిత్రాత్మక నిర్ణయమన్నారు. నిర్ణయాధికారంతోనే బీసీలకు అందలం దక్కుతుందని మంత్రి సవిత తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు దిశానిర్దేశం చేసేది సంస్కృతమే

- కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్
- ఉత్కర్ష మహోత్సవం-2026 ఘనంగా ప్రారంభం



**తిరుపతి(విద్య), ఆగస్టు 19 ప్రభాతవార్త:** వికసిత్ భారత్‌కు దిశ, దశ చూపించగల శక్తి సంస్కృత భాషకు ఉందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ అన్నారు. సంస్కృతంలో నిక్షిప్తమైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ అధ్యయనం చేసి, సమాజానికి ఉపయోగపడే విధంగా అన్వయించుకోవాలని సూచించారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతిలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఉత్కర్ష మహోత్సవం-2026ను బుధవారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఘనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, లాల్ బహదూర్ ఆచార్య జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. మురళీ మనోహర్ పాఠక్, రిజిస్ట్రార్ కె. వెంకటనారాయణ రావు తదితరులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మహోత్సవాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అర్జున్‌రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ 2020లో కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయాల చట్టం ద్వారా దేశంలోని మూడు కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాలకు కేంద్ర విశ్వవిద్యాలయ హోదా లభించిందన్నారు. భారతీయ సంస్కృతికి మూలాధారమైన సంస్కృత భాష అధ్యయనం, బోధన, పరిశోధనలకు ఈ విశ్వవిద్యాలయాలు దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సంస్కృతంలో ఉన్న విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞాన విషయాలను ఆధునిక అంశాలతో అనుసంధానం చేస్తూ పరిశోధనలు చేపడితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. సంస్కృత భాష అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల ద్వారా సహకరిస్తోందని తెలిపారు. ఉత్కర్ష మహోత్సవంలో పాల్గొంటున్న పండితులు విస్తృతంగా మేధోమథన సదస్సులు నిర్వహించి, సమాజానికి ఉపయోగపడే అంశాలను వెలికితీయాలని సూచించారు. మహోత్సవంలో భాగంగా మహాపరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అద్వైత వేదాంత విద్యార్థి వరద రాజన్‌కు వేదాంత విద్వన్మణి సత్కారంతో పాటు నగదు పురస్కారాన్ని మంత్రి అందజేశారు. ఆయనకు విద్యాబోధన చేసిన అద్వైత వేదాంత విభాగ ఆచార్యులు డా. శ్రీహరి శివరామ్ దాయగుడేను శాస్త్ర విద్వన్మణి బిరుదుతో సత్కరించారు. అలాగే కె.వి.ఎస్.ఎస్. అవధాని, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఆచార్యులు ప్రొ. ప్రతాప్‌లకు విశ్వవిద్యాలయం తరఫున ప్రాచ్య విద్యాభూషణ అవార్డులు ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం ప్రచురించిన 25కు పైగా పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ అర్జున్‌రామ్ మేఘ్వాల్ గతంలోనూ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఉత్కర్ష మహోత్సవంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. మరోసారి ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమానికి హాజరు కావడం సంస్కృత భాష, భారతీయ సంస్కృతిపై ఆయనకున్న అభిమానానికి నిదర్శనమన్నారు లాల్ బహదూర్ ఆచార్య జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. మురళీ మనోహర్ పాఠక్ మాట్లాడుతూ సంస్కృతాన్ని జనభాషగా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మూడు కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్కర్ష మహోత్సవం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొ. కె.గణపతి భట్ సభా సంచాలకులుగా వ్యవహరించగా, అడిషనల్ కోఆర్డినేటర్లు డా. భారత భూషణ్ రథ్, డా. నాగరాజు భట్ కార్యక్రమ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె. వెంకటనారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల, లక్నో క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొ. సర్వనారాయణ ఝా, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఆచార్యులు శ్రీవాత్సవ, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొ. దక్షిణామూర్తి శర్మతో పాటు వివిధ

# మత్స్యకారుల కోసం 7 నౌకలు, 2 విమానాలతో ముమ్మర గాలింపు

- భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులతో సమన్వయం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు పర్యవేక్షణలో సహాయక చర్యలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక,గాలింపు చర్యలను కొనసాగిస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలోని ఫిషరింగ్ ల్యాండ్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ వై.ఖోమ్. నైడియా దేవి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల బుచ్చిరాజు, నర్సాపురం బొమ్మిడి నాయకర్, మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్‌లతో కలిసి ఇన్ ఛార్జ్ మంత్రి క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తూ, గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు భరోసా కల్పించే దిశగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం, పోలీస్, మెరైన్ విభాగాలు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని తెలిపారు. ఆగస్టు 3వ తేదీన ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లారు. కోపనాతి రామకృష్ణ, కొల్లాటి యేసు దాసు, పాలేపు సంతోషరావు, కర్రి రాంబాబు, కొల్లాటి శ్రీనుబాబు, సంగడి తాతారావు, పోనాడి సతీష్‌లు ఈ బోటులో ఉన్నారు. వీరంతా అమలాపురం, ముమ్మిడివరం నియోజక వర్గాలకు చెందినవారని బాధిత కుటుంబాలు మంత్రికి తెలియజేశారు. సాధారణంగా పది రోజుల్లో తిరిగి వస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి సముద్రంలోకి వెళ్లినప్పటికీ, నిర్ణీత గడువు దాటిన తరువాత కూడా బోటు తిరిగి రాక పోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 17న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ డా.ఆర్ మహేష్ కుమార్ వెంటనే స్పందించి గాలింపు చర్యలను ప్రారంభించారని బాధితులు తెలియజేశారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం కోస్ట్‌గార్డ్‌కు చెందిన 5 నౌకలు, భారత నౌకాదళానికి చెందిన 2 నౌకలు, అలాగే నేవీకి చెందిన 2 అత్యాధునిక విమానాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. సుమారు 300 నాటికల్ మైళ్ల పరిధిలో సముద్ర ప్రాంతాన్ని జల్లెడ పడుతూ బోటు, మత్స్యకారుల ఆచూకీ కోసం నిరంతరంగా శోధన కొనసాగు తోందని మంత్రి అచ్చెన్నా యుడు భరోసా ఇచ్చారు. ఒడిశా, పశ్చిమ బెంగాల్, అసోం తదితర తీర ప్రాంతాల రక్షణ విభాగాలకు సమాచారం అందించి సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు. తాజాగా ఒడిశాలోని పారాదీప్‌కు సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో పసుపు రంగులో ఉన్న ముత్యాలమ్మ పేరుతో కూడిన బోటును గుర్తించినట్లు సమాచారం అందింది. దీనిపై అధికారులు అప్రమత్తమై, గుర్తించిన బోటు గల్లంతైన మత్స్యకారుల బోటేనా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించామని మంత్రి తెలిపారు. గాలింపు చర్యల్లో లభిస్తున్న తాజా సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, మత్స్యకారులను సురక్షితంగా గుర్తించి ఒడ్డుకు చేర్చే వరకు గాలింపు చర్యలు కొనసాగుతాయని మత్స్య శాఖ మంత్రి తెలిపారు.

### గాలింపు చర్యలపై సిఎం ఆరా..

**విజయవాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సముద్రంలో గళ్ళంతైన బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మత్స్యకారుల ఆచూకీని కనుగొనేందుకు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అల్లవరం మండలంలోని ఓడలరేవు, దుమ్ములపేట, వాసలతిప్ప గ్రామాలకు చెందిన ఏడుగురు మత్స్యకారుల గల్లంతు ఘటనలో జరుగుతున్న గాలింపు చర్యలపై సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులతో వర్చువల్ గా మాట్లాడారు. గాలింపు చర్యలు ఏ మేరకు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్స్, మెరైన్ పోలీసులు గాలిస్తున్నారని... జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు గాలింపు చర్యలను పర్యవేక్షిస్తోందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇప్పటికే రెండు డార్నియర్ విమానాలు నేవీ బోట్లతో పాటు మరో ఏడు బోట్లతో గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. కాకినాడ, భైరవపాలెం, విశాఖపట్నం, పారాదీప్ ప్రాంతాలకు చెందిన మత్స్యకారుల బోట్లను కూడా అప్రమత్తం చేసి గల్లంతైన బోటు ఆచూకీపై సమాచారం సేకరిస్తున్నామన్నారు. పారాదీప్‌కు 14 నాటికల్ మైళ్ల దూరంలో కొన్ని పడవలను గుర్తించామని, వాటి గురించి ఆరా తీస్తున్నామని అధికారులు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

- జిల్లా కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, జెడ్పీ సీఈఓలు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

**విశాఖపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి మల్లిఖార్జున ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, జెడ్పీ సీఈఓలు, మున్సిపల్ కమిషనర్లతో బుధవారం అమరావతి నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లాపరిషత్‌లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వార్డుల వారీగా వివరాలు, రిజర్వేషన్లు, ఓటర్ల సంఖ్య తదితర అంశాలను సరిచూసుకోవాలన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అవసరమైన డేటాను సిద్ధం చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, మౌలిక వసతులు, తగిన భద్రతా ఏర్పాట్లు ఉండేలా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు సులభంగా ఓటుహక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది వివరాలను సేకరించి, అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు చేపట్టాలని, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు నిబంధనలు, విధివిధానాలు, బాధ్యతలపై దశలవారీగా పూర్తి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి, సీలింగ్ మెటీరియల్ లభ్యతను ముందుగానే నిర్ధారించుకోవడంతో పాటు స్ట్రాంగ్ రూమ్‌లు, పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ప్రీఎలక్షన్ ప్రక్రియ, పోలింగ్, కౌంటింగ్, ప్రచురణలు, ఓటర్ల విభజన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రధానంగా మూడు దశల ఎన్నికల సరళిపై చర్చించారు. అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసిన 15వ రోజున పోలింగ్ నిర్వహించి, పోలింగ్ ముగిసిన 18వ రోజున ఫలితాలు ప్రకటించేలా ప్రణాళిక ఉంటుందని వివరించారు. మేయర్/మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో ఓటర్లకు రెండు ఓట్లు వేసే అవకాశం ఉన్నందున దీనిపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన 16వ రోజున పోలింగ్ నిర్వహించి, 19వ రోజున ఫలితాలు ప్రకటించే విధంగా షెడ్యూల్ ఉంటుందని చెప్పారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిన 14వ రోజున పోలింగ్ నిర్వహించాలని, అనంతరం ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకం, సామగ్రిని సిద్ధం చేయడం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ వివరించారు. జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, డిపిఒ శ్రీనివాసరావు, అదనపు కమిషనర్ రమణ మూర్తి, ఎస్.డి.సి. గోవిందు, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మం చౌదరిని పరామర్శించిన ఎమ్మెల్యేలు

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజు పరామర్శించారు. ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొంది పూర్తిగా కోలుకున్న అయన తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడలో ఉన్న ఎమ్మెల్యేలు బ్రహ్మం చౌదరి ఇంటికి వెళ్లారు. ఆయన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగా ఉందని బ్రహ్మం చౌదరి తెలిపారు. మరింత విశ్రాంతి తీసుకుని, మళ్లీ మీ సేవలు ప్రారంభించాలన్నారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీతో పాటు వివిధ సమయాల్లో పార్టీ కోసం అనేక సేవలందించిన బ్రహ్మంచౌదరి చిన్న వయసులోనే ఇలా అనారోగ్యానికి గురి కావడం బాధాకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అన్నారు. దేవుని దయ



వలన ఆయన త్వరగా కోలుకున్నారని, మరికొద్ది రోజుల్లో కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా తన సేవల్ని తిరిగి ప్రారంభిస్తారని వారు తెలిపారు.

## గుంటూరులో భారీ స్థాయిలో
# ఐటి సోదాలు

**గుంటూరు(క్రైమ్), ఆగస్టు 19 ప్రభాతవార్త:** చార్టెడ్ అకౌంటెంట్ ఇంట్లో ఐటీ బృందం మంగళవారం సాయంత్రం నుండి సోదాలు నిర్వహించారు. తెలిసిన వివరాలు ప్రకారం అరండల్ పేట 17/2లో తేజ కాంప్లెక్స్‌లోని చార్టెడ్ అకౌంటెంట్ దామా సుబ్రహ్మణ్యం చెందిన నివాసం వద్దకు ఆదాయ పన్ను శాఖ అధికారులు ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు. ఐదు కార్లలో 26 మంది వరుకు విచ్చేసి సోదాలు చేశారు. విజయవాడ, హైదరాబాద్ నుంచే కాకుండా సెంట్రల్ ఐఆర్ఎస్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సోదాల్లో కీలకమైన హార్డ్ డిస్కులు, ఫైళ్లను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. దీనికి సంబంధించిన కంపెనీ యజమానిని కూడా ఐటీ అధికారులు విచారిస్తున్నట్లు తెలియవచ్చింది.

వందల కోట్ల రూపాయలతో బ్యాంకులకు కుచ్చు టోపి పెట్టినట్లు అనుమానిస్తున్నారు. ఆరు బ్యాంకుల నుండి కోట్లలో లావాదేవీలు జరిగినట్లు అంచనా. దావా సుబ్రహ్మణ్యంపై గత నెల రోజులుగా నిఘా ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం.

ఓ బడా కంపెనీ యజమానికి బినామిగా కూడా వ్యవహరిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. ఆ కంపెనీ యజమానిని కూడా అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో విజయవాడ నుండి ఆరుగురు, హైదరాబాద్ నుండి 17 మంది, సెంట్రల్ నుంచి మరో ఇరువురు ఐఆర్ఎస్ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

# ఎసిబి వలలో ఇరిగేషన్ ఎఇ

**విజయనగరం, గరివిడి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా గరివిడి మండలంలోని కొండ లక్ష్మీపురం పంచాయతీ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇరిగేషన్ ఎఇ చింతాడ మహేష్ అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడుల్లో పట్టుబడ్డారు. కొండ లక్ష్మీపురానికి చెందిన మీసాల శ్రీను అనే వ్యక్తి కోళ్ల ఫారం ఏర్పాటుకి పంచాయతీ అనుమతులు కోరారు. అనుమతులకు రూ.15 వేలు లంచం ఎఇ డిమాండ్ చేశారు. దీంతో మీసాల శ్రీను ఎసిబిని ఆశ్రయించారు. ఎసిబి అధికారులు విజయనగరంలో లంచం తీసుకుంటుండగా ఎఇ మహేష్‌ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు.

# కీచక ఉపాధ్యాయుడు

- మాయమాటలతో మైనర్ విద్యార్థినిపై అత్యాచారం

**కంచిలి (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 19 ప్రభాతవార్త:** విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి వారికి ఉన్నత స్థానంలో నిలపాల్సిన ఉపాధ్యాయుడు కీచకంగా మారి మైనర్ విద్యార్థినికి మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. కుటుంబ సభ్యులు ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటపడింది. ప్రధానోపాధ్యాయుడు చాణక్య విలేకరులకు తెలియజేసిన వివరాలు ప్రకారం ఉపాధ్యాయుడు, మరో కళాశాలలో చదువుకుంటున్న మైనర్ విద్యార్థినికి సంవత్సరం కాలంగా మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. విద్యార్థినికి ఉపాధ్యాయుడికి మధ్య చరవాణిలో కొంతకాలంగా చాటింగ్ జరుగుతుంది. అయితే తల్లిదండ్రులకు అమ్మాయి ప్రవర్తనలో మార్పు గమనించి నిలదీశారు. తల్లిదండ్రులు నిలదీయడంతో అమ్మాయి పూర్తిగా జరిగిన విషయాలను తెలియజేసింది. జరిగిన సంఘటనను 45 రోజుల క్రితం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమక్షంలో ఉపాధ్యాయుడిని నిలదీశారు. అమాయకురాలైన తమ కుమార్తెను ఉపాధ్యాయుడు మాయ మాటలతో లొంగదీసుకున్నాడని, తమది పేద కుటుంబమని కుమార్తె విషయం బయటకు తెలిస్తే తమ కుటుంబ సభ్యులంతా సంఘంలో, సమాజంలో బతకలేక, మరణమే శరణ్యమని ప్రధానోపాధ్యాయులు ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతకీ న్యాయం జరగపోవడంతో, జరిగిన విషయాన్ని జిల్లా ఉపవిద్యా శాఖ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై జిల్లాఉప విద్యాశాఖ అధికారి మూడు రోజుల క్రితం ఉన్నత పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టారు. జరిగిన విషయాలను కుటుంబ సభ్యుల నుండి తెలుసుకొని, వివరాలంతా ప్రధానోపాధ్యాయుల నుండి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందుకొని ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# డాక్టర్ ప్రియాంక హత్య కేసులో నిందితుల రెండు రోజుల పోలీస్ కస్టడీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో డాక్టర్ ప్రియాంక హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరిని రెండు రోజుల పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. బుధవారం ఉదయం 11 గంటల నుంచి శుక్రవారం ఉదయం 11 గంటల వరకు నిందితులను పోలీసులు విచారించనున్నారు. విచారణ అధికారి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పాటిల్ దేవరాజ్ మునీష్ ఆధ్వర్యంలో నిందితులను బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఘటనకు ముందు, ఘటన జరిగిన సమయంలో, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. డాక్టర్ ప్రియాంక ప్రయాణిస్తున్న స్కూటీని నిందితుల కారు ఏ విధంగా ఢీకొట్టింది? ప్రమాదం అనంతరం నిందితులు ఎక్కడికి వెళ్లారు? కారు ఎందుకు వేగంగా అక్కడి నుంచి వెళ్లింది? తదితర అంశాలపై విచారణ సాగుతోంది.

అలాగే ప్రసాదిత్య మాల్‌లో నిందితులకు, సిబ్బందికి మధ్య జరిగిన వివాదానికి కారణాలు, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపైనా పోలీసులు ప్రశ్నలు సంధిస్తున్నట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలతో నిందితుల వాంగ్మూలాలను పోలీసులు సరిపోల్చనున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావడమే లక్ష్యంగా దర్యాప్తు కొనసాగు తోంది.


## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001(CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఏప్రిల్ 01, 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఆ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు, క్రింద ఇవ్వబడిన పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి.

| రుణ ఖాతా నం./రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23630000106461, జాగర్లమూడి అరుణకుమారి (రుణగ్రహీత) జాగర్లమూడి రంగారావు (సహ-రుణగ్రహీత) | 27-ఏప్రిల్-26 రూ.8,69,527/-, ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల అయిదువందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే 27-ఏప్రిల్-26 నాటికి | 14-ఆగస్ట్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా మార్టూరు సబ్‌డివిజన్ జె.పాంగలూరు మండలం-జాగర్లమూడివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ముప్పవరం గ్రామం, సర్వే నం. 375/1 ఉత్తర వైపు, డోర్ నం. 5-53 గల ఆస్తి. దీని విస్తీర్ణం 242 చదరపు గజాలు లేదా 202.312 చదరపు మీటర్లు; ఇది రాకపోకలు మరియు సులభతర వినియోగ హక్కులతో కూడిన స్థలం. సరిహద్దులు: తూర్పున - జాగర్లమూడి అరుణ కుమారి గారి స్థలం, పడమరన - పంచాయతీ రోడ్డు, ఉత్తరాన - 25 అడుగుల వెడల్పు గల బజారు, దక్షిణాన - చెరుకూరి సుబ్బారావు మరియు ఇతరుల స్థలం. | | |
| (Loan A/C No.) 23630000022048, పల్లెపొగ్గ సాంబయ్య (రుణగ్రహీత) పల్లెపొగ్గ రమాదేవి (సహ-రుణగ్రహీత) | 27-ఏప్రిల్-26 రూ.6,43,600/-, ఆరు లక్షల నలభై మూడు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే 27-ఏప్రిల్-26 నాటికి | 14-ఆగస్ట్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల R.D, మార్టూరు S.D, మార్టూరు మండలం, ద్రోణాదుల గ్రామ పంచాయతీ పరిధిలోని ద్రోణాదుల గ్రామం, సర్వే నంబర్ 390 ఇంటి నంబర్ 7-139 సమీపంలో గల స్థిరాస్తి. ఈ ఆస్తి పరిధిలో 121 చదరపు గజాలు లేదా 101.156 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం, అన్ని రకాల రాకపోకలు మరియు సులభతర వినియోగ హక్కులతో కూడి ఉంది. దీని సరిహద్దులు: తూర్పున -పంచాయతీ సిమెంట్ బజార్; పడమరన - పల్లెపోగు నీలాంబరం గారి ఇల్లు; ఉత్తరాన - జంధ్రాజుపల్లి సుబ్బారావు గారి ఇల్లు; దక్షిణాన - పల్లెపోగు నోహేసు గారి ఇల్లు. | | |
| (Loan A/C No.) 24660001873716, దానరాజు పల్లి కోటేశ్వరరావు (రుణగ్రహీత) దానరాజుపల్లి సుమతి (సహ-రుణగ్రహీత) | 27-ఏప్రిల్-26 రూ.8,30,282/-, ఎనిమిది లక్షల ముప్పై వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే 27-ఏప్రిల్-26 నాటికి | 14-ఆగస్ట్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా బాపట్ల ఆర్‌డి మార్టూరు ఎస్‌డి బల్లికురవ మండలం కొణిదెన శివారు పాతమల్లాయపాలెం గ్రామపంచాయతీ కొణిదెన గ్రామం సర్వే నెం 986-1 అసెస్‌మెంట్ నెం 27 ఇంటి నెం 7-314 సైట్ 121 చదరపు గజాలు లేదా 101.16 చదరపు మీటర్ల మేర నిర్మించబడింది 420 చదరపు అడుగుల RCC పై కప్పు నివాసిత ఇల్లు. విద్యుత్ మీటర్ S నెం 4621320000820 విద్యుత్ ఫిక్చర్లు నీటి కనెక్షన్ మరియు అన్ని గృహ సంబంధిత ఉపకరణాలు తూర్పు సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: దానరాజుపల్లె నాగేశ్వరరావు ఇల్లు, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: దానరాజుపల్లె డేవిడు స్థలం. దక్షిణం : ఏపూరి పోతురాజు సైట్ | | |
| (Loan A/C No.) 23630000038038, మల్లవరపు చిన్నదాసు (రుణగ్రహీత) మల్లవరపు మస్తానమ్మ (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ.8,09,478/-, ఎనిమిది లక్షల తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 14-ఆగస్ట్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్‌డి వినుకొండ సబ్-డివిజన్, సావల్యాపురం మండలం, కరుమంచి గ్రామ పంచాయతీ పరిధిలోని కరుమంచి గ్రామకంఠం ప్రాంతంలో గల స్థలం. దీని వివరాలు: అసెస్‌మెంట్ నం. 986, ఇంటి నం. 6-986 డి నం. 430. విస్తీర్ణం: 3500 చదరపు లింకులు లేదా 169.4 చదరపు గజాలు/142.296 చదరపు మీటర్లు. ఇది అన్ని రకాల రాకపోకలు మరియు అనుబంధ వినియోగ హక్కులతో కూడిన స్థలం. సరిహద్దులు: తూర్పున పంచాయతీ రోడ్డు, పడమరన మల్లవరపు చిన్న లోకయ్య గారి ఆస్తి, ఉత్తరాన మల్లవరపు కుమార్ గారి ఆస్తి, దక్షిణాన సి.సి.రోడ్డు. | | |
| (Loan A/C No.) 24660002270224, సభావత్ భీముడు నాయక్ (రుణగ్రహీత) | 8-డిసెంబర్-25 రూ.7,34,608/-, ఏడు లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే 6-డిసెంబర్-25 నాటికి | 14-ఆగస్ట్-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: నరసరావుపేట రెవెన్యూ డివిజన్ - నరసరావుపేట సబ్-డివిజన్ - బాపట్ల జిల్లా - బల్లికురవ మండలం – కొప్పెరపాడు గ్రామ పంచాయతీ – కొప్పెరపాడు గ్రామం, ఇంటి నం. 228/B/1 - అసెస్‌మెంట్ నం. 570- ఇంటి నం. 5-66 గల ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల మధ్య 104.33 చదరపు గజాలు లేదా 87.23 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం; ఇందులో అన్ని ఆమరికలు మరియు అనుబంధ హక్కులతో కూడిన 400 చదరపు అడుగుల RCC భవనం ఉంది. సరిహద్దులు: తూర్పున మూడవత్ ధన నాయక్ ఇల్లు, పడమరన సభావత్ బాల నాయక్ ఇల్లు, ఉత్తరాన సభావత్ తులసి నాయక్ ఖాళీ స్థలం, దక్షిణాన సభావత్ తులసి నాయక్ మరియు సభావత్ భీముడు నాయక్ స్థలాలు; అలాగే రాకపోకల కోసం 5 అడుగుల వెడల్పు గల దారి మరియు పంచాయతీ బజార్ ఉన్నాయి. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) నిబంధన 8తో చదువబడే అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8(6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డారు".

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది: 19/08/2026
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.


వార్త

ఒక దేశం కీర్తి ప్రతిష్టలు ప్రధానంగా ఆ దేశ రచయితలపై ఆధారపడి ఉంటాయి.

న- శామ్యూల్ జాన్సన్

# న్యాయప్రక్రియ నత్తనడక!

న్యాయవ్యవస్థలో ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉండటం ఏవర్గానికీ సంతృప్తికరంగా లేదు. తాజాగా సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదికలో దేశం మొత్తం మీద 5.74 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. ఇది నిజంగా ఆందోళనకరమే. సాధారణ పౌరులు అనుకోకుండా వ్యాజ్యాల్లో చిక్కుకోవడం, తమకు సంబంధం లేని కేసుల్లో ఇరుక్కోవడం కోర్టులనాశ్రయించడంలో తమ జీవితాలనే పణంగా పెట్టిన సందర్భాలు కోకొల్లలు. ఒక్క నేరస్థుడు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక నిరపరాధి శిక్షించబడకూడదనే ఏకైక న్యాయ సిద్ధాంతం మీద న్యాయ వ్యవస్థలో వివిధ క్రిమినల్ కేసులు సాగుతుంటాయి. ఈ కోవకు చెందకపోయినా ప్రధానంగా చూస్తే ప్రజాప్రతినిధులపై ఉన్నకేసుల విచారణ వేగవంతం చేయాల్సిన ఆవశ్యకతను సుప్రీంకోర్టు పదేపదే నొక్కి చెబుతోంది. ఎవరేం చేసినా,ఎవరెన్ని చెబుతున్నా సాధారణ కేసులుకానీ, ప్రజాప్రతినిధులపై ఉన్న అవినీతి వగైరా కేసులు కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన చతికిలపడిపోతున్నా యి. ఇలాంటి కేసుల్లో నష్టపోయేది ఎవరంటే ఎంతో నిజాయితీగా కోర్టులను ఆశ్రయిస్తున్న కక్షిదారులే.ఏంపాపం చేసుకున్నారని వాళ్లకీ శిక్ష. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే గెలిచిన వాడు కోర్టు బయట ఏడుస్తాడ'నే జనశ్రుతి ఉండనే ఉంది. దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై 4192 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిలో లోక్‌సభలో 543 మంది ఎంపీల్లో 251 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. 533మంది రాజ్యసభ సభ్యుల్లో 75మంది క్రిమినల్ కేసులు నడుస్తున్నాయి. సాధారణంగా నిందితులు రాజ్యాంగ పదవుల్లో ఉన్నప్పుడు కేసుల అసాధారణ జాప్యం జరగడం పరిపాటి. కేసుల్లో ఇరుకున్న ప్రజాప్రతినిధులు వాయిదాలు కోరుతూ న్యాయప్రక్రియను ఎంత కాలం వీలైతే అంతకాలం పరిష్కారం కాకుండాన్యాయ శాస్త్ర, చట్టంలోని లోపాలను ఆసరాగా తీసుకుని ఓపట్టాన తెమలనీయరు. అది సహజం. అలా వీళ్ల కేసులు సుదీర్ఘ కాలం న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉంటాయి.మరి సాధారణ ప్రజలపరిస్థితి ఆ దేముడికే తెలియాలి.'కోర్టువాయిదా'లనేవి వాళ్ల పాలిట శాపాలుగా మారతాయి. తాజాగా ప్రజాప్రతినిధుల కేసులో అపరిష్కృతంగా ఉన్న అంశంలో ఒకప్రజాప్రయోజన వ్యాజ్యంలో 'అమికస్‌క్యూరి'గా నియమితులైన సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లోని వివరాలు ఒక్కసారిగా ప్రక్రియలోని డొల్లతనాన్ని హెచ్చరిం చినట్లుగా అనిపించింది. ఆయన అఫిడవిట్‌లోని సారాంశ మేమిటంటే 'సుప్రీం కోర్టు ఎన్నిసార్లు ఆదేశాలిచ్చినా ప్రజాప్రతినిధులపై కేసులకు తార్కిక ముగింపు దొరకడంలేదు. అదంతా వ్యవస్థాగత లోపమేనంటున్నారాయన.నేరన్యాయ విచారణ ప్రక్రియలో ఉన్నలోపాన్ని ఎత్తిచూపారు. కేసులు అపరిష్కృతంగా వాయిదాలు వేసుకుంటూ ఏళ్ల తరబడి అటకమీదనే ఉంటున్నాయన్నది సమాజానికి తెలియనిదీ కాదు. దాని మీద ఎంత కసరత్తు జరిగినా సత్ఫలితాలు మాత్రం 'హుళక్కే'. ప్రజాప్రతినిధుల మీదఉన్న కేసులవాయిదాలు, సుదీర్ఘ వాయిదాలు, వంటి అంశాలను అర్థంచేసుకోవచ్చు. కానీ సాధారణ పౌరుల కేసుల పరిష్కారంలో 'సాగతీత' కక్షిదారులను ఎంత నిర్బలురను చేస్తుందో చెప్పనలవికాదు. ఒక వ్యక్తి అతి చిన్న వయసులో కోర్టుకు చేరిన పిత్రార్జిత ఆస్తుల విభజన కేసుల్ని చూస్తే ఆ వ్యక్తి పండు ముదుసలై పళ్లూడిపోయాక కానీ హాయిగా నవ్వుకు నేందుకు కూడా వీలుకాదు. ఒకసారి కోర్టు వ్యాజ్యంలో చిక్కుకుంటే ఇక న్యాయం కోరే కక్షిదారుని ముఖారవిందమే చూడబోము. వాయిదాల తీరుపై ఉన్న ధర్మాసనం నిర్దిష్ట ఆదేశాలుండి న్యాయవాదుల నుంచి సరైనసహకారం లభిస్తే తప్ప సాధారణ కక్షిదారుల న్యాయానికి తాత్కాలిక సంకెళ్లు వేసినట్లే. ప్రజాప్రతినిధుల్లో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ముఖ్యమంత్రులు కూడా కేసుల్లో ఉండటంకొంతఅసౌకర్యం కలుగుతున్నమాట వాస్తవమే అయినా మిగిలిన కేసుల సంగతి ఏమిటో ఆలోచన చేయాలి. న్యాయం ముందు అందరూ ఒక్కటేనని తరచు వినిపించే మాట. అది వాయిదాల న్యాయప్రక్రియలో మాత్రమే పనిచేస్తోంది. అలా అని సుమోటో రిట్ పిటిషన్లు రోజువారీ అప్పటికప్పుడు అత్యవసరం పేరిట లంచ్‌మోషన్‌లో వచ్చేరాజకీయప్రాధాన్యమున్న కేసుల గురించి సమాచారాన్ని మరుసటి రోజు పేపర్లలో, చానళ్లలో పరకాయిస్తున్నప్పుడు మన కేసులు వాయిదాల కేనా?అని సాధారణ కక్షిదారుడు విచారించకుండాఉండడు. ఏ క్రిమినల్ కేసునైనా అభియోగాలు నమోదు చేసిన తేదీ నుండి ఏడాదిలోగా తీర్పు రావాలని నిర్దేశిత సమయంగా నిర్ణయిస్తే మంచిదనేసూచన 'అమికస్ క్యూరీ' అఫిడవిట్‌లో ప్రస్తావించారు. మూడేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నకేసులను హైకోర్టు నిరంతర పర్యవేక్షణలోకి తీసుకోవాలి. అలాగే ప్రజాప్రతినిధుల కేసుల విషయంలోనూ హైకోర్టుల పర్యవేక్షణ అవసరమేనని హైకోర్టుకు సూచనలున్నాయి. దోషులుగా తేలిన ప్రజాప్రతినిధులను శాశ్వతంగా రాజకీయాల్లో పాల్గొనకుండా నిషేధించాలనికోరుతూ న్యాయవాది అశ్వినీ కుమార్ 2016లో దాఖలుచేసిన 'పిల్'లో 'అమికస్ క్యూరీ' విజయ్ హన్సారియా తన 22వ నివేదికను సమర్పించారు. ఏ కేసుకైనా నిర్దిష్ట విచారణ గడువును ఉన్నత ధర్మాసనం నిర్దేశిస్తే కోర్టుల్లో విచారణవేగవంతమయ్యే వీలుంది. దేశంలో 15 కోట్ల నుండి 20 కోట్ల మంది ప్రజలు నేరుగా కోర్టుకేసుల వలలో చిక్కుకుని న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు.వారి ఘోషఆలకించే విధంగా మరిన్ని సంస్కరణలు అవసరం.కేసు ఎలాంటిదైనా అత్యంత అరుదైన సందర్భాలు, లేదంటే తప్పనిసరి విధిలేని పరిస్థితుల్లో మాత్రమే 'వాయిదా'కు అర్హత పొందేటట్లు నిర్దేశించాలన్న సూచనలు లేకపోలేదు. ప్రజాప్రతిని ధుల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది.



అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.

జార్జి బెర్నార్డ్ షా



పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు, పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.

చాణక్యుడు

# హాకర్ల జీవనోపాధిని దెబ్బతీస్తున్న జోన్లు

**పట్టణాల అభివృద్ధి, సుందరీకరణ, ట్రాఫిక్ నియంత్రణ అవసరమే కానీ ఆ అభివృద్ధి పేదల జీవనోపాధిని బలి తీసుకునే విధంగా ఉండకూడదు. పెద్ద షాపింగ్ మాల్స్, కార్పొరేట్ వాణిజ్య సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించి, చిన్న వ్యాపారులను పట్టణాల నుంచి బయటకు నెట్టడం సమంజసం కాదు.వీధి వ్యాపారులు పట్టణ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. తక్కువ ధరలకు ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించడంలో, స్వయం ఉపాధిని పెంపొందించడంలో, నిరుద్యోగాన్ని తగ్గిం చడంలో వారిపాత్ర విశేషమైనది. అందువల్ల వారిని సమస్యగా కాకుండా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములుగా ప్రభు త్వం గుర్తించాలి.రుణాలు మంజూరు చేయాలి. జి.ఓ.ఎం. ఎస్. నెం.140లోని రెడ్, అంబర్, గ్రీన్ జోన్ల విధానాన్ని పునఃసమీక్షి ంచి రద్దు చేయాలి. టౌన్ వెండింగ్ కమిటీలను చట్టం ప్రకారం పునర్వ్యవస్థీకరించి, వీధి వ్యాపారుల నిజమైన ప్రతినిధులకు ప్రాధాన్యం కల్పించాలి.**

రాష్ట్రంలో 10 లక్షల మంది పైగా పట్టణాలు నగరాలు మండల కేంద్రాలతో పాటు ప్రధాన గ్రామాలలోనూ రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకుంటూ బతుకుతున్నారు. దాదాపు 50 లక్షల మంది కుటుంబ సభ్యులు ఇదే జీవనాధారంగా ఉన్నది. చిరు వ్యాపారులకు ఉపాధి కల్పనే కాకుండా సాధారణ ప్రజలకు చౌకగా కూరగాయలు,పళ్ళు ఇతర సరుకులు అందిస్తూ సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారు. వీధుల్లో వ్యాపారాలు చేసుకునే వారిని రక్షణ కొరకు సుప్రీంకోర్టులు అనేక తీర్పులు ఇచ్చాయి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేశాయి. నిబంధనలు రూపొందించాయి అవి కాగితాలికే మిగిలిపోయాయి. వీరికి రక్షణ కొరవడింది. వేధింపులు నిత్యకృత్యం అయ్యాయి. ఒకవైపున మున్సిపల్, మరొకవైపున పోలీసులు, వివిధ శాఖలు వీరితో బంతాట ఆడుకున్నట్లు జీవితాలతో ఆడుకుంటున్నారు. వీరి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ దొంగల్లా చూస్తున్నారు. పట్టణాభివృద్ధి, సుందరీకరణ, రోడ్ల వెడల్పు, ప్రమాదాల నివారణ పేరుతో వీరిని అక్కడక్కడ తొలగిస్తున్నారు. ప్రత్యామ్నాయం లేకుండా చేస్తున్నారు. దీనితో వారి కుటుంబాలను బజారున పడేస్తున్నారు. నిబంధనల ప్రకారం వీధి వ్యాపారుల సర్వే చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నోటీసులు లేకుండా తొలగించరాదు. రుణ సదుపాయం కల్పించాలి. మంచినీరు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇవన్నీ గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారు. నిబంధనల ప్రకారం వెండింగ్ జోన్లు ప్రవేశపెట్టి కొన్ని వీధుల్లో చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలి. అలా కాకుండా కూటమి ప్రభుత్వం (జి.ఓ.ఎం.ఎస్). నెం.140 ద్వారా రాష్ట్రంలోని 51పట్టణ, స్థానిక సంస్థల్లో స్ట్రీట్ వెండింగ్ ప్లాన్‌లకు ఆమోదం తెలపడం పట్టణాభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, పరిశుభ్రత, వీధి వ్యాపారుల జీవనోపాధి వంటి కీలక అంశాలపై మరోసారి చర్చకు దారి తీసింది. పట్టణాలను క్రమబద్ధీకరించడం, ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం, పాదచారులకు సురక్షి తమైన మార్గాలను కల్పించడం ప్రభుత్వ బాధ్యతే. అయితే అదే సమయంలో లక్షలాది మంది వీధి వ్యాపారుల జీవనోపాధిని రక్షి ంచడం కూడా రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన ప్రభుత్వ బాధ్యత. దేశంలో కోట్లాది మంది నిరుద్యోగులు, స్వయం ఉపాధిపై ఆధారపడిన కుటుంబాలకు వీధి వ్యాపారమే ప్రధాన జీవనా ధారం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన మహి ళలు, వికలాంగులు, వృద్ధులు, యువకులు, చిన్న వ్యాపా రులు రోడ్లపైనే చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి జీవనోపాధిని దెబ్బతీసే విధానాలు సామాజిక న్యాయానికి విరుద్ధం. స్ట్రీట్ వెండర్స్ (జీవనోపాధి రక్షణ, వీధి వ్యాపార నియంత్రణ) చట్టం-2014ను కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారులను రక్షి ంచడానికి తీసుకొచ్చింది. ఈ చట్టం ఉద్దేశం హాకర్లను పట్టణాల నుంచి తొలగించడం కాదు. వీధి వ్యాపారులను గుర్తించి, సర్వే నిర్వహించి, గుర్తింపుకార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేసి, పట్టణ ప్రణాళికలో భాగ స్వాములుగా గుర్తించడమే ఈచట్టం ప్రధాన లక్ష్యం. అందు వల్ల స్ట్రీట్ వెండింగ్ ప్లాన్‌ల అమలుకూడా అదే స్ఫూర్తితో జరగాలి. ప్రభుత్వం గుర్తించిన వెండింగ్ జోన్లలో మాత్రమే వ్యాపారం చేయాలని నిర్ణయించడం పరిపాలనా పరంగా సమంజసంగా కనిపించినా, ఆ జోన్లు నిజంగా జీవనోపాధి ని కొనసాగించడానికి అనుకూలంగా ఉన్నాయా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.ప్రజల రాకపోకలు లేని ప్రాంతాలకు వ్యాపారులను తరలిస్తే వారి ఆదాయం



పూర్తిగా దెబ్బతింటుంది. ఇదిచట్టం కల్పించిన జీవనోపాధి హక్కును నిర్వీర్యం చేయడమే.స్ట్రీట్ వెండర్స్ చట్టం ప్రకారం -(2014) టౌన్ వెండింగ్ కమిటీ మొత్తం ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలి. ప్రతి పట్టణంలో పారదర్శకంగా సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి వీధి వ్యాపారికి గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ ఇవ్వాలి.టౌన్ వెండింగ్ కమిటీల్లో నిజమైన వీధి వ్యాపారుల ప్రతి నిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ అనేక పట్టణాల్లో ఈ ప్రక్రియను పక్కనబెట్టి, సర్వేలు పూర్తిచేయకుండా, గుర్తింపుకార్డులు ఇవ్వకుండా, నేరుగా తొలగింపులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది స్ట్రీట్ వెండర్స్ చట్టానికి విరుద్ధం మాత్రమే కాకుండా, సుప్రీంకోరు, వివిధ హైకోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు కూడా వ్యతిరేకం. రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన నగరాలతో పాటు ఇతర పట్టణాల్లో కూడా రెడ్, అంబర్, గ్రీన్ జోన్ల విధానాన్ని అమలు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ విధానం వీధి వ్యాపారుల హక్కులను తీవ్రంగా పరిమితం చేసే ప్రమాదం ఉంది. రెడ్ జోన్ ప్రాంతాల్లో వీధి వ్యాపారాలకు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు. విజయవాడ నగరంలో 418ప్రధాన కూడళ్లు, ప్రధాన రహదారులను రెడ్ జోన్లుగా ప్రకటించారు. బందర్ రోడ్, మహాత్మా గాంధీరోడ్, సిద్ధార్థ కళాశాల రోడ్, వన్‌టౌన్, గాంధీనగర్, సింగ్‌నగర్, బీఆర్‌టీఎస్ రోడ్, రైల్వే స్టేషన్ పరిసరాలు, కాళేశ్వరరావు మార్కెట్, లెనిన్ సెంటర్ వంటి ప్రాంతాలు ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా జీవనోపాధి సాగిస్తున్న వేలాది మంది హాకర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీనితో వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం నెలకొంది. అంబర్ జోన్ ప్రాంతాల్లో పరిమిత సంఖ్యలో మాత్రమే వ్యాపారులకు అనుమతి ఉంటుంది. నిర్ణీత సమయాల్లో లేదా కొన్ని రోజులలో మాత్రమే వ్యాపారం చేసే అవకాశం ఉంటుంది. దీనివల్ల రోజువారీ ఆదాయంపై ఆధారపడే చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారు. ఒక రోజు వ్యాపారం లేకపోయినాకుటుంబ పోషణ కష్టమయ్యే పరిస్థితుల్లో ఈ విధానం అన్యాయంగా మారుతుంది. వీధి వ్యాపారానికి అనుమతి ఉన్న ప్రాంతా లను గ్రీన్ జోన్లుగా పేర్కొంటున్నారు. అయితే చాలా గ్రీన్ జోన్లు జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉన్నాయి. వినియోగదారులు లేని ప్రాంతాల్లో వ్యాపారం చేస్తే ఆదాయం ఎలా వస్తుంది? వారి కుటుంబాలు ఎలా బ్రతు కుతాయి అనేది ప్రశ్న. వ్యాపారం జరిగే ప్రాంతాలే హాకర్ల జీవనాధారం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో గ్రీన్ జోన్ పేరుతో వ్యాపారులను ఖాళీ ప్రదేశాలకు తరలించడం అంటే వారి జీవనోపాధిని హరించడమే. విజయవాడలో బీసెంట్ రోడ్ గ్రీన్ జోన్ పరిధిలోనే ఉన్నప్పటికీ, అక్కడ గుర్తింపు కార్డులు కలిగిన హాకర్లను కూడా తరచూ తొలగిస్తున్నారు. ఇది ప్రభుత్వం ప్రకటించిన విధానానికే విరుద్ధంగా ఉంది. చట్టబద్ధమైన గుర్తింపు కార్డులున్నప్పటికీ హాకర్లను వేధించడం ఆందోళనకరమైన విషయం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) ప్రకారం ప్రతి పౌరుడికి తనకు నచ్చిన వృత్తి లేదా వ్యాపారం చేసే హక్కు ఉంది. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో జీవనోపాధి కూడా అంతర్భాగమేనని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో స్పష్టం చేసింది. అందువల్ల వీధి వ్యాపారులను ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించకుండా, పునరావాసం ఇవ్వకుండా బలవంతంగా తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. కావున ప్రభుత్వాలు కూడా వ్యాపార ప్రదేశాలో మౌలిక సదుపాయలు, రక్షణ కల్పించాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణాల అభివృద్ధి, సుందరీకరణ, ట్రాఫిక్ నియంత్రణ అవసరమే కానీ ఆ అభివృద్ధి పేదల జీవనోపాధిని బలి తీసుకునే విధంగా ఉండకూడదు. పెద్ద షాపింగ్ మాల్స్, కార్పొరేట్ వాణిజ్య సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించి, చిన్న వ్యాపారులను పట్టణాల నుంచి బయటకు నెట్టడం సమంజసం కాదు.వీధి వ్యాపారులు పట్టణ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. తక్కువ ధరలకు ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించడంలో, స్వయం ఉపాధిని పెంపొందించడంలో, నిరుద్యోగాన్ని తగ్గించడంలో వారిపాత్ర విశేషమైనది. అందువల్ల వారినిసమస్యగా కాకుండా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములుగా ప్రభుత్వం గుర్తించాలి.రుణాలు మంజూరు చేయాలి. జి.ఓ.ఎం.ఎస్. నెం.140లోని రెడ్, అంబర్, గ్రీన్ జోన్ల విధానాన్ని పునఃసమీక్షి ంచి రద్దు చేయాలి. టౌన్ వెండింగ్

# 'ఆర్గానిక్ సాగు'తో ఆరోగ్య విప్లవం రావాలి

కాలగిరి శ్రీనివాస్ రెడ్డి

గతంలో ఆకలితో అలమటించిన భారతదేశం హరిత విప్లవంతో ఆహార స్వయం సమృద్ధిని సాధించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. కానీ, ఆనాడు సాధించిన విజయం నేడు ఒక ప్రాణాంతక సంక్షోభానికి దారితీస్తుందని ఎవరూ ఊహించలేదు. ఒకప్పుడు 'ఆహారమే ఔషధం' అని గర్వంగా చెప్పుకున్న మన నేలపై, నేడు 'ఆహారమే విషం' అనే చేదు నిజం ప్రతి పళ్లాన్నీ భయపెడుతోంది. పొలాల్లో దిగుబడి పెంచాలనే ఆరాటం, మార్కెట్‌లోపంట మెరిసిపోవాలనే కక్కుర్తి కలగలసి మన నిత్య జీవితాన్ని ఒక విషవలయంలోకి నెట్టేశాయి. పంట పరిమాణం (రాశి) కంటే నాణ్యత (వాసి) ముఖ్యమనే పరమసత్యాన్ని మరచిపోయిన పరిణామమిది. కేంద్ర వ్యవసాయ శాఖలోక్‌సభలో సమర్పించిన అధికారిక వివరాలు ఈ విష సంస్కృతి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. జాతీయ స్థాయిలో పురుగు మందుల అవశేషాల పర్యవేక్షణ ప్రాజెక్ట్ కింద దేశవ్యాప్తంగా పరీక్షి ంచిన 70,652 పండ్లు, కూరగాయల శాంపిళ్లలో ఏకంగా 2,223 సాంపిళ్లు ఆహార భద్రత ప్రమాణాలసంస్థ నిర్ణయించిన సురక్షి త పరిమితులను మించి ప్రమాదకర రసాయనాలను కలిగి ఉన్నాయని తేలింది.జాతీయ స్థాయి లో ఉల్లంఘనల సగటు 3.1శాతంగా ఉంటే, మనతెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి మరింత దిగ్భ్రాంతికరంగా ఉంది. తెలం గాణలో పరీక్షి ంచిన 8,198 శాంపిళ్లలో 486(5.9శాతం) శాంపిళ్లు కల్తీగా తేలి దేశంలోనే అత్యధిక సంఖ్యను నమో దు చేయగా, ఆంధ్రప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో అత్యధికం గా 6.4శాతం శాంపిళ్లు విష రసాయనాల మయమ య్యాయి. కర్ణాటకలో 3.6శాతం, మహారాష్ట్రలో4.9శాతం మేర ప్రమాదకర అవశేషాలు ఉండగా, తెలంగాణలో హెక్టా రుకు వాడే క్రిమిసంహారకాల మోతాదు (0.530 కేజీ) జాతీయ సగటు (0.277 కేజీ)



కంటే దాదాపు రెట్టింపు కావడం మనల్ని నివ్వెరపరుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిషేధించిన మోనోక్రోటోఫాస్, క్లోర్‌పైరి ఫాస్, కార్బోఫ్యూరాన్ వంటి నిషిద్ధ రసాయనాలు నేటికీ మన పొలాల్లో యథేచ్ఛగా చిలకరించబడుతున్నాయి. ఈ రసాయన విషం ప్రతిరోజూ మన శరీరంలోకి చేరి నిశ్శబ్దంగా మన ఆరోగ్య వ్యవస్థను ధ్వంసం చేస్తోంది. జ్ఞాపకశక్తి మందగించడం, తీవ్రమైన నాడీ సంబంధిత రుగ్మతలు, హార్మోన్ల అసమతుల్యత, సంతానలేమి వంటి సమస్యలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రాణపదంగా చూసుకునే చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదల అటకెక్కుతోంది. కాలేయం, మూత్రపిండాల వైఫల్యంతో పాటు క్యాన్సర్ వంటి మహమ్మారులు ప్రతి ఇంటా భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. పంట పండించే రైతు కుటుంబాలు, ముఖ్యంగా పొలాల్లో పనిచేసే మహిళలు, పిల్లలు ఈ విషప్రభావానికి మొదటి బాధితులుగా మారుతుండటం అత్యంత విచారకరం. ఈ ప్రాణాంతక పరిస్థితి నుంచి బయటపడాలంటే మన ఆలోచనా ధోరణి మారాలి. హరిత విప్లవం ఆకలి తీర్చింది నిజమే,కానీ ఇప్పుడు మనకు కావలసింది ఆరోగ్యకరమైన ఆహార విప్లవం. సమగ్ర సస్యరక్షణ, సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను యుద్ధప్రాతిపదికన ప్రోత్సహించాలి. భారత్ ప్రపంచంలోనే అత్యధికంగా ఆర్గానిక్ రైతు కలిగిన దేశంగా ఉన్నప్పటికీ, రసాయన రహితసాగు వైపు రైతులు ధైర్యంగా అడుగులు వేయాలంటే ప్రభుత్వాల మద్దతు అనివార్యం. ప్రారంభంలో దిగుబడి తగ్గినా రైతు నష్టపోకుండా ఉండేందుకు ప్రత్యేక కనీస మద్దతు ధర, ప్రీమియం ధరలు, పంట కొనుగోలు హామీని అందించాలి. కేవలం ఉపన్యాసాలు కాకుండా ఆర్థికప్రోత్సాహకాలు దక్కినప్పుడే రైతు సేంద్రీయ బాట పడతాడు. పొలం నుండి మన పళ్లెం వరకు ప్రతి స్థాయిలోనూ కఠిన పర్యవేక్షణ ఉండాలి. నిషేధిత రసాయనాలు అమ్మేవ్యాపారులపై నిర్దాక్షి ణ్యమైన చర్యలు తీసుకోవాలి. ఎగుమతిఅయ్యేపంటలకు, దేశీయంగా మనం తినే ఆహారానికి ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలను వర్తింపజేయాలి. వినియోగదారులుగా మనం కూడా

# ఆర్థిక రంగాన్ని వణికిస్తున్న 'ఎల్‌నినో' దడ

నండూరి రవిశంకర్

ఈ ఏడాది అత్యంత శక్తివంతమైన ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు అనూహ్య రీతిలో మారిపోతాయని, ఉష్ణోగ్రతలు భారీగా పెరగొచ్చని, రుతుపవనాలు అసాధారణంగా ఉండొచ్చని భావిస్తున్నారు. ముఖ్యంగా దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా రుతుపవనాలపై ఏవిధంగా ఉంటుందనే దానిపై నిశితంగా పరిశీలిస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో అభివృద్ధి చెందుతున్న ఎల్‌నినో వాతావరణ వ్యవస్థ సాధారణ వర్షపాత విధానాన్ని తీవ్రంగా దెబ్బతీయనుంది. దీని ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో కరవును, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాలను తెచ్చే అవకాశం ఉందని నేషనల్ జియోగ్రాఫిక్ నివేదించింది. అందుకే దీన్ని 'సూపర్ ఎల్‌నినో'గా సైంటిస్టులు చెబుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలోని నీరు అసాధారణంగా వేడెక్కడాన్ని ఎల్‌నినో అంటారు. ఇది 2నుంచి 7సంవత్సరాలకు ఒకసారి కనిపించే ఊహించని వాతావరణ దృగ్విషయం. ఇది జరిగినప్పుడు వాతావరణంలో తేమ కదలికలను మార్చి, కొన్ని చోట్ల పొడి పరిస్థితులను, మరికొన్ని చోట్ల భారీ వర్షాలను కలిగిస్తుంది.గతంలో ఎల్‌నినో బలహీనమైన రుతుపవనాలు, కరవు, పంట నష్టాలు వంటి పరిస్థితులను కలిగించింది. గతంలో 1982-83, 1997-98, 2015-16లో ఇటువంటి భారీ మార్పులు సంభవించాయి. ఈ ఏడాది కొన్ని చోట్ల వర్షపాతం తగ్గడం, మరికొన్ని చోట్ల అధిక వర్షపాత ఘటనలు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శీతాకాలం, వసంతకాలంలో జరిగే పరిణామాలు రుతుపవనాల సీజన్‌పై గరిష్ట ప్రభావాలు చూపుతాయనిఅమెరికా ఎన్‌ఓఎఎ వాతావరణ అంచనా కేంద్రం ఆపరేషనల్ ప్రిడిక్షన్ బ్రాంచ్ చీఫ్ జాన్ గోట్‌షాల్క్ తెలిపారు. ఈ ఏడాది జూన్,ఆగస్టు 2026 మధ్యలో ఎల్‌నినో మొదలై ఏడాది చివరివరకు కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా కాలానుగుణ వర్షాలు పడే ప్రాంతాల్లో ఆహార భద్రత, కరవు, కారుచిచ్చు వంటి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉంది. మరోవైపు ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని చోట్ల బలమైన రుతుపవనాల కారణంగా అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. భారత్‌లో సాధారణంగా ఎల్‌నినో సంవత్సరాల్లో తక్కువవర్షపాతం నమోదవుతుంది. భారత వాతావరణశాఖ ఇప్పటికే ఈఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. ఈ క్రమంలో పసిఫిక్ సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను జాగ్రత్తగా పరిశీలిస్తోంది. హిమాలయాల్లో తక్కువ మంచు కవరేజ్, అమెరికా నైరుతి ప్రాంతంలో పొడి శీతాకాలం వంటి కారకాలు ఎల్‌నినోఉన్నప్పటికీ రుతుపవనాలను బలపరిచే అవకాశం కూడా లేకపోలేదు. అయితే ఈసారి పసిఫిక్ వేడెక్కడం బేసిన్‌వైడ్‌గా కనిపిస్తుంది.భారత్, ఇండోనేషియా, పశ్చిమ ఆఫ్రికా రుతుపవన వ్యవస్థను ప్రభావం చూపే అవకాశం ఉందని గాట్‌షాల్క్ పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిపోవడంవల్ల భారత్‌లో కరవు సంభవించే అవకాశాలున్నాయి. అలాగే మధ్య ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్‌తోపాటు దక్షి ణ పసిఫిక్, మధ్య అమెరికా, ఉత్తర బ్రెజిల్ వంటి ప్రాంతాల్లోనూ కరవు సంభవించే అవకాశాలున్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నా రు. 1876-78 మధ్య పసిఫిక్ మహాసముద్ర జలాల ఉష్ణోగ్రతలు 3.5డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. ఫలితంగా ఏర్పడిన సూపర్ ఎల్‌నినో కారణంగా ప్రపంచ దేశాల్లో కరవు విలయ తాండవం చేసింది. పంటలు పండకపోవడం తో తినడానికి తిండి లేక, తాగునీళ్లు అసలే లేక అప్పటి ప్రపంచ జనాభాలో 4శాతం మంది మృత్యువాతపడ్డారు. భారత్‌లో ఈ సంఖ్య 96లక్షలపైనే. భారత్‌లో ముఖ్యంగా దక్షి ణాదిన బాంబే, మైసూరు, మద్రాస్, హైదరాబాద్ ప్రావి న్స్‌లలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు తలెత్తి పంటలు పండలేదు. దీంతో లక్షలాది మంది రైతులు,నేత కార్మికులు కూలిపనుల కోసం ఉత్తరాదికి వలస వెళ్లారు. దక్షి ణాదిలో జనాభా తగ్గడానికి ఈ కరవు కూడా ఒక కారణమైందని అంటారు. భారత్‌లో తలెత్తిన ఈ కరవును గ్రేట్ ఫెమైన్ (మహా కరవు) లేదా మద్రాస్ ఫెమైన్ (మద్రాస్ కరవు)గా పిలుస్తారు. ఈ కరవు కారణంగా చైనా, బ్రెజిల్, ఆఫ్రికా దేశాలపైనా తీవ్ర ప్రభావం పడింది. పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. ఇప్పటికీ ఆఫ్రికా దేశాలపై ఈ కరవు ప్రభావం ఉన్నదని నిపుణులు చెప్తారు. భారత్ వంటి ఆసియా దేశాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదవుతుంది. ఫలితంగా కరవు పరిస్థితులు రావొచ్చు. మరికొన్ని తీరప్రాంత దేశాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించొచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఎండలు మండిపోతాయి. అలాగే ఉష్ణోగ్రతలు కొత్త రికార్డులు నమోదు చేస్తాయి. ఇక పసిఫిక్, హవాయి, పశ్చిమాసియా దేశాల్లో తుఫాన్లు తీవ్రమవుతాయి. అట్లాంటిక్ మహాసముద్రంలో తుఫాన్ల ఉధృతి తగ్గుతుంది. భూమిపైనే అత్యంత వేడి దేశంగా భారత్ రికార్డులకెక్కింది.ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత వేడినగరాల జాబితాలోఉన్న 100నగరాలు భారత్‌కు చెందినవే కావడం గమనార్హం.ఇలాంటి సమయంలో నైరుతి రుతుపవనాలు ఐదు రోజుల ముందుగానే కేరళను చేరుతాయన్న ఐఎండీ అంచనాలు రైతులకు కాస్తఊరటనిచ్చాయి. సూపర్ ఎల్‌నినో ఏర్పడే పరిస్థితులు అంతకంతకూ పెరుగుతుండటం అన్నదాతలకు కొత్త భయాలను తీసుకొస్తున్నది. ఖరీఫ్‌లోనే దేశంలో 6570శాతం వరకూ ధాన్యం దిగుబడివచ్చే అవకాశం ఉన్నది. సూపర్‌ఎల్‌నినో కారణంగా ఈసారి ఖరీఫ్‌లో సరైన వర్షాలు పడకపోవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. సరైనవానలు లేకధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయి దేశంలో ఆహారసంక్షోభం కూడా తలెత్తే ప్రమాదం ఉన్నదని మరికొందరు అంచనావేస్తున్నారు.దిగుబడి రాకపోవడంతో గ్రామీణప్రాంతాల్లోని ప్రజలు ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదంఉన్నదని చెప్తున్నారు. ఇప్పటికే యుద్ధాలతో పతనమైన

# ప్రజావాక్కు

### పర్యావరణ రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

**పరిశ్రమల** నుంచి వెలువడే పొగ,కొండల్లా పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, భానుడి భగభగలు,అకాల వర్షాలు, ఎల్‌నినో ప్రభావం,భూగోళం ఎంతటి ప్రమాదకర పరిస్థితులలోకిజారిపోయిందో తెలియజేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గాలి,నీరు, భూమి, జీవజాతులను కాపాడుకోవలసినవసరముంది. ఇవిభూమిపై సమతుల్యతను కాపాడటానికి,ప్రకృతి వనరులను భవిష్యత్ తరాల కోసం నిల్వఉంచడానికి, కాలుష్యాన్ని నివారించడానికి ఉపయోగపడతాయి.వీటిని కాపాడుకోవాలంటే మొక్కలు నాటడం అడవులను కాపాడుకోవడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పునర్వినియోగ వస్తువులను వాడటం, నీటిని వృథా చేయకుండా ఆదా చేయడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనవనరులను ప్రోత్సహించడం, చెత్తను తగ్గించి, సక్రమంగా పారవేయడం,పరిసరాల శుభ్రతకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవడం వల్ల అంటువ్యాధులు సోకవు,స్వచ్ఛ ప్రాణవాయువు, చల్లదనమిచ్చే వర్షాలతో జీవరాశికి ముప్పుండదు.

- డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### ఆశకు అంతం లేదా?

**ఆశకు** అంతం లేదంటారు. దురాశ దుఃఖానికి చేటు అని చదువుకున్నాం. మానవుడి జీవితంలో కీలకపాత్ర పోషించే ఆశమితంగా ఉండాలంటారు. మనిషి ఉల్లాసంగా ఉండడానికి ఆశ కూడా ఒక కారణం అంటే అతిశయోక్తి కాదు. మంచికన్న మనీకే మక్కువ ఎక్కువ. తల్లిదండ్రుల బిడ్డల మీద ఆశ మరింత కష్టపడడానికి పునాది వేస్తుంది. ఆశ నిత్యనూతనం, అందమైన నిరీక్షణ, ప్రతి మనిషి జీవితంలో ఆశ నిరాశలమధ్య ఊగిసలాడే సందర్భాలనేకం. శ్రమ,పట్టుదలతో కోరికలను సొంతం చేసుకోవచ్చు.

- ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

### ఫెర్టిలైజర్ ఫర్ సేల్ యాప్ వాడాలి

రాష్ట్ర రైతులు వ్యవసాయానికి వాడుకునే ఎరువుల బస్తాలు ఇక నుండి ఫెర్టిలైజర్ ఫర్ సేల్ యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలనిఅధికారులు సూచిస్తున్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులు రైతులకు మరింత అవగాహన కల్పించాలని కోరుతున్నారు. ఈ యాప్ ద్వారా బ్లాక్‌లో అమ్మకాలు,డీలర్ల మధ్య సమన్వయం, రైతులకు వీలైన సమయంలో ఎరువులు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### అప్రమత్తత

**కూరగాయలు** తాజాగా, శుభ్రంగా కనిపిస్తే చాలు అని మనం వెంటనే కొనేస్తుంటాం. అయితే కొందరు వ్యాపారులు కూరగాయలు తాజాగా కనిపించేందుకు రసాయనాలతో కడుగుతున్న సందర్భాలు ఉన్నాయి. విషయం తెలియక వాటిని కొనుగోలు చేసి మనమే ఇంటికి తెచ్చుకుంటున్నాం. అందుకే కూరగాయలు కొనేటప్పుడు వాటిసహజమైన రంగు, తాజాదనాన్ని గమనించడం అవసరం. వ్యాపారులు కూడా కేవలం లాభాపేక్షతో కాకుండా ప్రజలఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన, సహజమైన కూరగాయలను అందించాలి. ప్రజలకు మంచి ఆహారం అందించడం ప్రతి వ్యాపారి సామాజిక బాధ్యతగా భావించాలి.మనం కూడా కూరగాయలను ఇంటికి తెచ్చిన తర్వాత శుభ్రమైన నీటితో బాగా కడిగి ఉపయోగించాలి. వ్యాపారులు బాధ్యతగా, ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఆరోగ్యకరమైన ఆహారం ప్రతి కుటుంబానికి అందుతుంది. ఆరోగ్యమే మన నిజమైన సంపద.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### అవయవదానంపై అవగాహన అవసరం

**అవయవదానం** గురించి సమాజంలో అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఒక వ్యక్తి మరణానంతరం దానం చేసిన అవయవాలతో గరిష్ఠంగా ఎనిమిది మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. కణజాల దానం కూడా పలువురికి కొత్త జీవితాన్ని అందించగలదు.అయినప్పటికీ అవయవదానంపై ఉన్న అపోహలు, అనవసర భయాలు, అపార్థాలు దాతలసంఖ్య పెరగడానికి అడ్డంకిగామారుతున్నాయి. మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, పేగులు, ఎముకలు, ఎముక మజ్జ, చర్మం, కళ్ల కార్నియా వంటి అవయవాలు, కణజాలాలను అవసరమైన వారికి మార్పిడి చేయడం ద్వారా వారి జీవితాలను పొడిగించవచ్చు. జీవించి ఉన్న వ్యక్తి కూడా వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా ఒక మూత్రపిండం లేదా కాలేయం, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, పేగుల్లో కొంత భాగాన్ని దానం చేయగలడు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పలుకుబడితో దౌర్జన్యాలు

**స్థానిక** ప్రజా ప్రతినిధులు సర్పంచ్ కుటుంబ సభ్యులు వివిధ గొడవలతో దాడులు దౌర్జన్యాలు గ్రామాలలో అలజడులు సృష్టిస్తున్నారు. ప్రజాప్రతినిధుల పలుకుబడితో అధికారులను ఇబ్బంది పెడుతున్నారు. ఎక్కువగా గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు.

- కదురు శ్రీనివాస్, వరంగల్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

MN 5 PAGE-GNT :MN 5 PAGE-GNT 01/01/2001 10:38 Page 1



# జూడాలకు 5 శాతం స్టైపెండ్ పెంపు

**-జనవరి 1, 2026 నుంచి అమలు.. ఇకపై ఏటా 3 శాతం పెంపు**

**-సమ్మెను తాత్కాలికంగా విరమించి విధుల్లో చేరాలని ప్రభుత్వం విజ్ఞప్తి**

గుంటూరు మెడికల్,ఆగస్టు 19,(ప్రభాతవార్త

జూనియర్ వైద్యుల స్టైపెండ్ పెంపు డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న స్టైపెండ్‌పై 5 శాతం పెంపునకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పెంపును 2026 జనవరి 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించింది. అనంతరం ప్రతి ఏడాది ఇంటర్న్‌లకు 3 శాతం, పీజీ, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు



3 శాతం చొప్పున స్టైపెండ్ పెంచనున్నట్లు వెల్లడించింది.ప్రస్తుతం ఇంటర్న్‌లకు నెలకు రూ.25,906 స్టైపెండ్ అందుతోంది. తమ స్టైపెండ్‌ను 15 శాతం పెంచాలని జూనియర్ వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం 5 శాతం పెంపునకు నిర్ణయం తీసుకుంది. జూడాల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించిందని, అయితే 15 శాతం పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది.

**ఏటా రూ.586 కోట్ల వ్యయం..**

జూనియర్ వైద్యుల స్టైపెండ్ల కోసం ప్రభుత్వం ఇప్పటికే ఏటా రూ.586.08 కోట్లను ఖర్చు చేస్తోందని తెలిపింది. 15 శాతం స్టైపెండ్ పెంపు అమలు చేస్తే ప్రభుత్వంపై ఏటా మరో రూ.87.91 కోట్ల అదనపు భారం పడుతుందని పేర్కొంది. 2010 నుంచి 2024 వరకు జూనియర్ వైద్యుల స్టైపెండ్‌ను 3.5 రెట్లు పెంచినట్లు ప్రభుత్వం వివరించింది.

**జూలై 17 నుంచి వరుస చర్చలు...**

జూడాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జూలై 17 నుంచి వరుసగా చర్చలు జరిపిందని తెలిపింది. ఆగస్టు 15న కూడా జూడా ప్రతినిధులతో చర్చలు నిర్వహించినట్లు పేర్కొంది. 15 శాతం పెంపు డిమాండ్‌పై జూడాలు మరోసారి పునరాలోచించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

**వెంటనే విధుల్లో చేరాలి....**

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు యథావిధిగా కొనసాగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జూనియర్ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని కోరింది. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసి చర్చలకు రావాలని విజ్ఞప్తి చేసింది.24 గంటల వైద్య సేవల్లో జూనియర్ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది. రోగులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జూనియర్ వైద్యులు విధులను కొనసాగించాలని కోరింది. ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు నిరంతరాయంగా అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.



# గుంటూరు వార్త

## భారీ స్థాయిలో ఐటి సోదాలు

**గుంటూరు క్రైమ్,ఆగస్టు19,ప్రభాతవార్త:** చార్టెడ్ అకౌంటెంట్ ఇంట్లో ఐటీ బృందం మంగళవారం సాయంత్రం నుండి సోదాలు నిర్వహించారు.తెలిసిన వివరాలు ప్రకారం అరండల్ పేట 17/2లో తేజ కాంప్లెక్స్ లోని చార్టెడ్ అకౌంటెంట్ దామా సుబ్రహ్మణ్యం చెందిన నివాసం వద్దకు ఆదాయపన్ను శాఖ అధికారులు ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు. ఐదు కార్లలో26 మంది వరకు విచ్చేసి సోదాలు చేశారు. ఈ సోదాల్లో కీలకమైన హార్డ్ డిస్క్ లు,ఫైళ్ల ను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. దీనికి సంబంధించిన కంపెనీ యజమానిని కూడా అధికారులు విచారిస్తున్నట్లు తెలియవచ్చింది.వందల కోట్ల రూపాయలతో బ్యాంకులకు కుచ్చు టోపి పెట్టినట్లు అనుమానిస్తున్నారు. ఆరు బ్యాంకుల నుండి కోట్లలో లావాదేవీలు జరిగినట్లు అంచనా జరుగుతుంది.దామా సుబ్రహ్మణ్యం పై గత నెల రోజులగా నిఘా ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. ఓ బడా కంపెనీ యజమానికి బినామిగా కూడా వ్యవహారిస్తున్నట్లు అనుమానం వ్యక్తపరుస్తున్నారు.ఆ కంపెనీ యజమానిని కూడా అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో విజయవాడ నుండి ఆరుగురు,హైదరాబాద్ నుండి 17 మంది,సెంట్రల్ నుంచి మరో ఇరువురు ఐఆర్ఎస్ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

# జూడాల కళ్లకు గంతలు..కూరగాయల అమ్మకంతో నిరసన..!

**స్టైపెండ్ పెంపు, న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు**

**10వ రోజూ ఆందోళన**

**మూడో దశలో కొనసాగుతున్న సమ్మె..**

**15 మందితో రిలే నిరాహార దీక్ష**

**నేడు రక్తదాన కార్యక్రమం.. చర్చలకు సిద్ధమన్న జూడా**

గుంటూరు మెడికల్,ఆగస్టు 19(ప్రభాతవార్త )

పీజీ వైద్యుల సముచిత వేతనభత్యం పెంపుతో పాటు తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె పదో రోజుకు చేరుకుంది. మూడో దశలో భాగంగా మూడో రోజు కూడా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రుల్లో జూనియర్ వైద్యుల ఆందోళనలు కొనసాగాయి.

గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కొనసాగించారు. స్వచ్ఛంద రిలే నిరాహార దీక్షలో భాగంగా 15 మంది పీజీ వైద్యులు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు దీక్షలో పాల్గొన్నారు.



**కళ్లకు గంతలు కట్టుకుని నిరసన...**

నేటి ఆందోళనలో భాగంగా జూనియర్ వైద్యులు కళ్లకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టి పడాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. వైద్యుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

**కూరగాయలు విక్రయిస్తూ వినూత్న నిరసన...**

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం



నేపథ్యంలో పీజీ వైద్యులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజలకు తెలియజేసేలా కూరగాయలు విక్రయిస్తూ నిరసన చేపట్టారు. వేతనభత్యం ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా లేకపోవడంతో ఎదురవుతున్న ఆర్థిక భారాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

**ముఖ చిత్రాలపై నిరసన సందేశాలు...**

మధ్యాహ్నం ముఖచిత్రాలపై నిరసన సందేశాలను చిత్రిస్తూ కార్యక్రమం నిర్వహించారు. తమ డిమాండ్లను సృజనాత్మకంగా ప్రజలకు తెలియజేస్తూ జూనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

**అత్యవసర సేవలకు దూరంగా.. రోగుల రాక తగ్గుదల..**

సమ్మె మూడో దశలో భాగంగా జూనియర్ వైద్యులు అత్యవసర వైద్య సేవల నుంచి కూడా వైదొలగడంతో ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల రాక తగ్గినట్లు జూడా ప్రతినిధులు తెలిపారు. పలువురు రోగులు ప్రత్యామ్నాయ వైద్య సదుపాయాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడే పేద, మధ్యతరగతి వర్గాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు.

**ఆందోళన మధ్యా.. రక్తదానానికి సిద్ధం**

సమ్మె కొనసాగుతున్నప్పటికీ సమాజం పట్ల తమ బాధ్యతను చాటేందుకు జూనియర్ వైద్యులు రేపు రక్తదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. వైద్యుల పోరాటం కొనసాగుతూనే ప్రజా సేవకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని వారు తెలిపారు.

**చర్చలకు సిద్ధం....**

తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్చలకు ముందుకు వస్తే జూనియర్ వైద్యులు సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం తెలిపింది. సామరస్యపూర్వక చర్చల ద్వారా సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించాలని ఆకాంక్షించింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తే ఎటువంటి అంతరాయం లేకుండా తిరిగి రోగులకు వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.

## 28వ రోజుకు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల దీక్షలు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్19, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల బృందం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 28వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష్య, ఉపాధ్యక్షులు డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ పి.రవి, కోశాధికారి డా. తౌసిఫ్‌లు తమ సమస్యల పరిష్కారం కోసం 28రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ గతంలో ఆమోదించిన యూజిసి పే స్కేల్‌ను వెంటనే మాకు వర్తింప చేయాలన్నారు. మా సేవలను ప్రభుత్వ ఉత్వర్వుల ప్రకారం పాలకమండలిలో మా సమస్యలపై చర్చించి తమ సర్వీసులను క్రమబద్ధీకరించి మాకు న్యాయం చేయాలని విన్నవించారు. తమ వేతనాల పెంపుకోసం నియమించిన కమిటీ సిఫార్సులను అమలుచేయాలని విజ్ఞప్తిచేశారు. మినిమం టైంస్కేల్ అమలుచేసి తమకు సహకరించాలని కోరారు. జీఓం ఎంఎస్ నెం.114 ప్రకారం అర్హులైన తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, జీఓఎంఎస్. నెం.46 ప్రకారం యూజిసి పే స్కేల్స్ వర్తింపచేయాలని కోరారు.

## కష్టపడి చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటాం

**రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ**

**గుంటూరు విద్య ఆగస్టు 19 ప్రభాతవార్త :** జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు కష్టపడి చదువుకునే విద్యార్థుల కోసం వసతి గృహాల నిర్మాణ ఆవశ్యకత ఎంతైనా ఉందని, వారికి అండగా ఉంటామని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ అన్నారు.



బుధవారం నగరంలోని కమ్మ జన సేవా సమితి సర్వసభ్య సమావేశంలో రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి చేస్తున్న కృషి వల్ల హాస్టల్ కు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థినులకు ఆధునిక వసతులతో హాస్టల్ ను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థినిల సౌకర్యార్థం హాస్టల్స్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అత్యంత ఆధునిక వసతులతో కూడిన హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. సమితి అధ్యక్షులు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ ఈ హాస్టల్ నందు ప్రస్తుతం 1670 మంది విద్యార్థినిలకు వసతి పెంచడం జరిగిందన్నారు. వంటనూనె, గ్యాస్ వినియోగం తగ్గించేందుకు జర్మనీలో తయారైన రేషనల్ ఐకాంబి ప్రో మిషన్ల రెండిటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి వల్ల శుభ్రమైన వాతావరణంలో పోషక విలువలు ప్రోటీన్లు సమృద్ధిగా ఆరోగ్యకరమైన రుచికరమైన ఆహారాన్ని తక్కువ సమయంలో విద్యార్థులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, ప్రముఖ వ్యాపారవేత్త చల్లా రాజేంద్రప్రసాద్, సమితి ఉపాధ్యక్షులు మాదల రత్నగిరి బాబు, డా. రాయపాటి శ్రీనివాస్, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, వంకాయలపాటి బలరామకృష్ణయ్య, గంటా పున్నారావు, డా. కొండబోలు కృష్ణ ప్రసాద్, గోరంట్ల పునాయి చౌదరి, బొల్లేపల్లి సత్యనారాయణ, కరణం పట్టాభి సీతారామారావు, కావూరు రవిచంద్ర, వడ్లమూడి శివరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టడమే ప్రభుత్వ లక్ష్యం

**చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ.**

**ప్రత్తిపాడు(వట్టిచెరుకూరు), ఆగస్టు19, ప్రభాతవార్త:** ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అన్నారు. వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని ఊర చెరువు అభివృద్ధి పనులను బుధవారం ఆయన





తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కృషి సంచయి యోజన కింద రూ.50 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువును ఆహ్లాదకరంగా, సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. చిన్నారులు ఆడుకునేందుకు క్రీడా పరికరాలు, పెద్దలు సేదతీరేందుకు బల్లలు, చెరువు గట్టు చుట్టూ మొక్కలు, నడక మార్గం, వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో గ్రామ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార ప్రదేశంగా చెరువును అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఊర చెరువు పరిసర ప్రాంతంలో సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో చిన్నచిన్న చెరువులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రధానంగా ఊర చెరువులో 14 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఒక భాగం, 7 ఎకరాల విస్తీర్ణం కలిగిన మరో భాగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అప్పాపురం కాలువ నుంచి గురుత్వాకర్షణ ద్వారా నిరంతరం నీరు చెరువులోకి చేరడం చెరువుకు మరో ప్రయోజనకరమైన అంశమని తెలిపారు.

చెరువు పరిరక్షణ, పూడికతీత, అభివృద్ధి పనుల వివరాలను గ్రామస్తులు కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ చెరువును సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవడంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, నీటి వనరులను పరిరక్షించేందుకు గ్రామస్థులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ఇళ్లు లేని నిరుపేదలకు నివేశన స్థలాల పట్టాల పంపిణీ, తదితర అంశాలపై దృష్టి సారించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసరావు, జిల్లా నీటి యాజమాన్యం సంస్థ పిడి శంకర్, జడ్పీ సీఈవో జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, బివి. నాగ సాయికుమార్, ఎంపీడీవో ఎలీషా బాబు, తహసీల్దార్ రాజీవ్ కుమార్, సహాయ ఇంజినీర్లు కిరణ్‌కుమార్, బాబురావు, శ్రీనివాసరావు, ఏపీఎం, ఇందిరా ప్రియదర్శిని, ఉప ఎంపీడీవోలు జ్యోతి, ఝాన్సీ రాణి, గ్రామ మాజీ సర్పంచ్ ఆరమళ్ల విజయకుమార్, మాజీ ఉపసర్పంచ్ ఎడ్లపల్లి సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏదుపాటి శివయ్య, ఎంపీటీసీ సభ్యుడు కొత్తపల్లి నాగరాజు, స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ చెక్‌పోస్ట్ వద్ద 11 లీటర్ల మద్యం స్వాధీనం

**మాచర్ల క్రైమ్ ఆగష్టు 19 ప్రభాతవార్త:**

తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాచర్ల మండలం నాగార్జునసాగర్ అంతర్‌రాష్ట్ర పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. తెలంగాణ నుంచి ఏపీ వైపు వస్తున్న ఓ కారును పోలీసులు అనుమానంతో ఆపి తనిఖీ చేయగా,అందులో అక్రమంగా తరలిస్తున్న 11 లీటర్ల తెలంగాణ మద్యం గుర్తించారు. దీంతో మద్యాన్ని స్వాధీనం చేసుకుని, కారును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ వ్యవహారంలో రెంటచింతలకు చెందిన వైసీపీ నేతలు పూజల వెంకట్రామయ్య,వెంకటేశ్వర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసుకున్న మద్యంతో కలిసి నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు.



## అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట బందోబస్తు

గుంటూరు క్రైమ్,ఆగస్టు19,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర వీవీఐపీలు,వీఐపీల భద్రతతో పాటు శాసనసభ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గుంటూరు జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.ఈ నేపథ్యంలో బుధవారం గుంటూరు రేంజ్ ఐ జి పి తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాసనసభ పరిసర ప్రాంతాలను 3వ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.అసెంబ్లీకి వచ్చే ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, వాహన తనిఖీ కేంద్రాలు, ప్రవేశ ద్వారాలు, వీవీఐపీ/వీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను ఐ జి పి పరిశీలించారు. ప్రతి వ్యక్తి, వాహనాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాల కదలికలను గుర్తించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.అసెంబ్లీ భవనం, శాసనసభ–శాసన మండలి హాళ్లు, ప్రవేశ ద్వారాలు, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, తమకు కేటాయించిన ప్రాంతాలను విడిచిపెట్టకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ పరిశీలనలో గుంటూరు ఐజిపి తోపాటు తుళ్లూరు సిఐ కే శ్రీనివాసరావు హాజరయ్యారు.

# దివ్యాంగుని ఇంటి వద్దకే సర్

**నోటీసులపై స్వయంగా వెళ్లి విచారించిన గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కిరణ్ కుమార్...**

**సంతోషం వ్యక్తం చేసిన దివ్యాంగుడు..**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామన్నతహసీల్దార్**

గుంటూరు మెడికల్,ఆగస్టు19(ప్రభాతవార్త )

చక్రాల కుర్చీకి పరిమితమైన ఓ దివ్యాంగుడి ఓటు హక్కుకు ఆ అధికారి చొరవ ఊపిరి పోసింది. ఓటు హక్కు నిలిపేందుకు ముందుకు కదిలిన గుంటూరు పశ్చిమ తహసీల్దార్, ఏఈఆర్వో కిరణ్ కుమార్ ప్రయత్నానికి ప్రజాస్వామ్యం చిరునవ్వులొలికింది. తహసీల్దార్ చేసిన ప్రయత్నం తోటి ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియలో భాగంగా గత నెల మ్యాపింగ్ పూర్తి చేశారు. అనంతరం అన్ మ్యాపింగ్, 2002 ఓటర్ల జాబితా, ఇప్పటి జాబితాలో మార్పులకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా బుధవారం ప్రత్తిపాడు శాసనసభ నియోజకవర్గం గుంటూరు పశ్చిమ మండలం పరిధిలోని పెదపలకలూరులో ఏఈఆర్వో అండ్ తహసీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో హియరింగ్ నిర్వహించారు. హియరింగ్ కు నోటీసులు అందుకున్న ఓటర్లు వచ్చి తమ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ఓటు హక్కు నిలుపుకోవాలి. అయితే ఎస్సీ కాలనీకి చెందిన ఆముదాల బాలస్వామి (50 సంవత్సరాలు) దివ్యాంగుడు కావడంతో హియరింగ్ వద్దకు రాలేకపోయారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కిరణ్ కుమార్ రాత్రి ఏడు గంటల సమయంలో స్వయంగా బాలస్వామి నివాసానికి వెళ్లారు. అక్కడే సదరు ఓటరు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి విచారణ చేశారు. బీఎల్వో వెంకటవరప్రసాద్ సహకారంతో విచారణకు అవసరమైన అన్ని సంబంధిత పత్రాలను సేకరించారు. ఓటు హక్కు కల్పిస్తామని



బాలస్వామికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆముదాల బాలస్వామి మాట్లాడుతూ తనకు ప్రజాస్వామ్యంపై అత్యంత గౌరవం ఉందని, ఓటు హక్కు పొందడం ఆనందంగా ఉందని తెలిపారు. తన పరిస్థితిని తెలుసుకుని, అవసరమైన పత్రాలను సేకరించి విచారణ నిర్వహించిన తహసీల్దార్ కు ధన్యవాదాలు చెప్పారు. అనంతరం ఏఈఆర్వో కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరుకు సముచిత అవకాశం కల్పించడమే లక్ష్యమని, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు.

# వినుకొండ గడ్డ..మట్కా జూదానికి అడ్డా...

**పట్టణంలో వీధికొకరు బ్రాకెట్ ఏజెంట్లు**

**బానిసలుగా మారుతున్న యువత**

**లక్షలు గడిస్తున్న నిర్వాహకులు,ఏజెంట్లు**

**ఆర్థికంగా చిన్నాభిన్నమౌతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలు**

**వినుకొండ,ఆగస్ట్19,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణం మట్కా(బ్రాకెట్) జూదానికి అడ్డాగా మారింది. పట్టణంలో కొన్నేళ్ళుగా కొనసాగుతున్న మట్కా జూదానికి బానిసగా మారి అనేక మంది యువత,ప్రజలు తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఒక్క రూపాయి పెట్టుబడితో 100 రూపాయలు వస్తాయనే ఆశ వారిని బ్రాకెట్ జూదానికి వ్యసనపరులుగా మార్చి ఆర్థికంగా దిగజార్చుతోంది. మట్కా జూదం నిషేధంలో ఉన్నప్పటికీ వినుకొండలో మట్కా ఏజెంట్లు సెల్‌ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేయించి జూదాన్ని జోరుగా నడుపుతున్నారు. పట్టణంలో వీధికొకరు బ్రాకెట్ ఏజెంట్లు ఉన్నట్లు వినికిడి. పట్టణంలోని నర్సరావుపేట రోడ్డు అరుణాహాలుసెంటర్,ఏనుగుపాలెం రోడ్డు పాత లక్ష్మిహాలు సెంటర్,మార్కాపురం రోడ్డు చెక్‌పోస్టు సెంటర్,వెల్లటూరు రోడ్డు తదితర ప్రాంతాల్లోని పలు హోటళ్ళు,టీస్టాల్స్,బార్ షాపుల వద్ద ఏజెంట్లు కూర్చొని అమయాకపు యువతను,రోజువారి కూలీ పనులు చేసుకొనే సామాన్య,మధ్యతరగతి ప్రజలను ఆఫ్‌లైన్,ఆన్‌లైన్ జూదానికి అలవాటు చేస్తూ లక్షలు గడిస్తున్నారు. గతంలో పలుమార్లు పోలీసులు మట్కా జూదంపై దాడులు చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేసినప్పటికీ ఈ జూదం మాత్రం పట్టణంలో యథేచ్ఛగా కొనసాగుతూనే వస్తుంది. ముంబాయి కేంద్రంగా నడుస్తున్న ఈ జూదంలో 001 నుంచి 99 అంకెల వరకు బెట్టింగ్ పెట్టాల్సి ఉంటుంది. పెట్టిన నంబరు తగిలితే వెంటనే గెలిచిన సొమ్మును బ్రాకెట్ నిర్వాహకులు బెట్టింగ్ రాయుళ్ళకు అందిస్తుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ సమయాల్లో వీటికి సంబంధించిన ఫలితాలు వస్తుంటాయి. స్థానికంగా ఉండే ఏజెంట్లు ముందుగా బెట్టింగ్ కాసే వారి నుంచి డబ్బులు కలెక్ట్ చేసుకుంటారు. ఫలితాలు వచ్చిన తరువాత ఎవరికైతే నంబరు వస్తుందో వారికి డబ్బులు చెల్లిస్తుంటారు. ఒకసారి ఈ జూదం ఊబిలో చిక్కుకున్న వారు పోయిన తమ డబ్బులు తిరిగి ఎలాగైనా వస్తాయనే ఆశతో మళ్ళీ మళ్ళీ జూదం ఆడుతూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. మట్కా జూదానికి ఒక్కసారి అలవాటు పడితే వదిలించుకోవడం కష్టమే. ముఖ్యంగా పేద,మధ్యతరగతి కుటుంబాలపై బ్రాకెట్ జూదం పెను ప్రభావం చూపుతోంది. జూదం కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు గతంలో ఉన్నాయి. పట్టణంతోపాటు గ్రామాలకు పాకిన ఈ జూదం నిర్వాహకులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.



## నేడు అవగాహనలో హాస్యవల్లరి

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 19,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల విభాగాలైన మనమూపాడుదాం రండి, హాస్యవల్లరి బృందాల సభ్యులు సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఈ నిర్ణయం మేరకు ఆగస్టు 20గురువారం సాయంత్రం 6గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో రెండు బృందాల సభ్యులు మంచి పాటలతో,నవ్వు నవ్వించు కార్యక్రమాలతో ఆలరిస్తారు.

## శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహా స్వామి సేవలో ఆర్డిఓ

**కారంపూడి.ఆగష్టు 19 ప్రభాతవార్త:** ..“మండలంలోని పేట సన్నీ గండ్ల గ్రామ శివారులోని నల్లమల అడవులలో స్వయంభు గా వెలసిన శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహా స్వా మిని గురజాల ఆర్డీవో మురళి, తాసి ల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ బుధవారం స్వామివారి సేవలో పాల్గొన్నారు. దేవస్థాన ఈవో శివనాగి రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు గుండాల శ్రీనివా సరావులు ఘనంగా సన్మానించారు. సింగరేట్ల లక్ష్మీ నరసింహా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సుదర్శన హోమం కార్యక్రమం, పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.‘



## పలుగురాయి క్వారీని పరిశీలించిన అధికారులు

**కారంపూడిఆగష్టు 19 ప్రభాతవార్త:** “...“మండలంలోని లక్ష్మీనరసి ంహా స్వామి దేవస్థాన మాన్యంలోని పలుగురాయి క్వారీ ని బుధవారం అధికారులు పరిశీలి ంచారు.2 023లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు నమోదు అయింది. కౌంటర్ దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల ఆదేశాల మేరకు అధికారులు పరిశీలించారు. దేవాదాయ శాఖ అధికారులు క్వారీని లీజుకు ఇచ్చారు. క్వారీ పరిశీలించి నివేదికను కలెక్టర్ కు పంపనున్నారు. పరిశీలించిన వారిలో గురజాల ఆర్డీవో మురళి, తాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, దేవస్థాన ఈవో శివనాగిరెడ్డి, మైనింగ్ ఏడి ప్రకాష్, పొల్యూషన్ ఏఈ పాల్గొన్నారు.




## ఎస్సై వాసు బాధ్యతలు స్వీకరణ



**కారంపూడిఆగష్టు 19 ప్రభాతవార్త:** ..“కారంపూడి ఎస్సై ఎం వాసు బుధవారం బాధ్యతలు చేపట్టారు. మిర్చి వ్యాపారి అయ్యప్ప భార్య ఆత్మహత్యాయత్నం ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ అనంతరం ఆయనపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేశారు. ఎస్సై వాసు బాధ్యతలు స్వీకరించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. మిర్చి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు.‘

## ఏబీవీపీ మాచర్ల పట్టణ నూతన కార్యవర్గం నియామకం

**మాచర్ల టౌన్ ఆగష్టు 19 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మాచర్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు ఏబీవీపీ విభాగ కన్వీనర్ అజయ్‌కుమార్ తెలిపారు.విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు వారిలో దేశభక్తి, క్రమశిక్షణ,సామాజిక బాధ్యతలను పెంపొందించేలా నూతన కార్యవర్గం పనిచేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు ఏబీవీపీ నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.మాచర్ల పట్టణంలోని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఏబీవీపీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.నూతన కార్యవర్గం: నగర కార్యదర్శిగా కార్తీక్, సంయుక్త కార్యదర్శులుగా హేమంత్,రాహుల్,నగర ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా శంకర్,నగర ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా గోపి నియమితులయ్యారు.కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఇన్స్ట్రక్టర్ల పోస్టుల్లో స్థానికులకు తొలిప్రాధాన్యత

**..ఎంఈవో 2 శివనాగేశ్వరరావు**

**రెంటచింతల ప్రభాతవార్త ఆగష్టు 19:**మండలంలోని వివిధ పాఠశాలల్లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల పోస్టులకు 202627 విద్యా సంవత్సరంలో సెప్టెంబరు 1 నుండి 2027 ఏప్రిల్ 30 వరకు పని చేయుటకు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థుల నుంచి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఎంఈవో 2 శివ నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా పోస్టుల ఎంపికలో స్థానికులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఎస్జీటీలు 6 పోస్టులుండగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 8 వున్నాయన్నారు. వాటిలో హిందీ 06, బయాలజీ 01, ఫిజిక్స్ 01 వున్నాయన్నారు.ఎస్జీటీలకు రూ.10 వేలు,స్కూల్ అసిస్టెంట్లుకు రూ.12,500 జీతం చెల్లిస్తారన్నారు.



## పార్క్‌క్లస్టర్.. ఒక పరిశ్రమ

### కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ సందర్శన

**యడ్లపాడు, అగస్టు 19, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో పరిశ్రమల సమస్యలను క్షేత్రస్థాయిలో ముందస్తు గా గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిశ్రమల అధికారి ఎస్వి సురేష్ కో ఆర్డినేటర్‌గా వివిధ శాఖల జిల్లా అధికారుల బృందం ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్‌ను బుధవారం సందర్శించి పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ముఖ్యంగా విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన విధానాలు, సోలార్-విండ్ పవర్, గ్రిడ్ ఇంజెక్షన్, పారిశ్రామిక ప్రోత్సాహకాలు మరియు ఇతర శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. పరిశ్రమ ప్రతినిధులు తమ యూనిట్‌కు సంబంధించిన విద్యుత్ మరియు పునరుత్పాదక ఇంధన అవసరాలు, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, హైబ్రిడ్ పవర్ పాలసీ తదితర అంశాలపై అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, విధానాల ప్రకారం పరిశ్రమకు వర్తించే రాయితీలు, సదుపాయాలు మరియు ఇతర ప్రయోజనాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అలాగే పరిశ్రమకు సంబంధించిన పారిశ్రామిక ప్రోత్సాహకాల దరఖాస్తులు, క్లెయిమ్‌లు మరియు ఇతర పెండింగ్ అంశాలను పరిశీలించి, అర్హత మరియు అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చర్చించారు. సమావేశంలో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు తమ పరిధిలోని అంశాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పరిశ్రమల సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం సమన్వయం చేస్తుందని జిల్లా పరిశ్రమల అధికారి ఎస్వి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎమ్ కెఎస్ రాంప్రసాద్, ఎస్‌ఫఒ ఎ అన్వేష్ కుమార్ రెడ్డి, ఎసిస్టెంట్ఇన్‌స్పెక్టర్ జె సుధాకర్, ఈఈ ఎపిసిపిడిసిఎల్ వై యెదుకొండలరావు, ఈఈ ఎండి నజీనా బేగం, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ షేక్ మహబూబ్ సుభానీ, ఫైర్ సర్వీస్ డిడిఅర్ఫఒ ఎస్ శ్రీధర్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ డాక్టర్ ఎంఎల్ నరసింహారావు, యడ్లపాడు తహసీల్దార్ జె విజయశ్రీ తదితర అధికారులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ తరఫున యూనిట్ హెడ్ జనరల్ మేనేజర్ వి మురళి, జిఎమ్ ప్లాంట్ విజిలెన్స్ ఎం సురేంద్ర రెడ్డి, మేనేజర్ ఇహెచ్ఎస్ వి శ్రీనివాసులు రెడ్డి, జిఎమ్ ఎం నరసింహం, డిప్యూటి జిఎమ్ ఎలక్ట్రికల్ ఎం బుజ్జి బాబు సమావేశంలో పాల్గొని పరిశ్రమకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఒక రోజు ఒక పరిశ్రమ – ఒక పార్క్/ క్లస్టర్ ” కార్యక్రమం ద్వారా పరిశ్రమల వద్దకే జిల్లా స్థాయి అధికారులు వెళ్లి సమస్యలను తెలుసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.




# స్పైసెస్ పార్క్‌లో మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు

### పరిశ్రమల సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ

**యడ్లపాడు, అగస్టు 19, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం, పారిశ్రామిక పార్కులు మరియు క్లస్టర్లలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అవి జటిలం కాకమునుపే వాటిని వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించి క్షేత్రస్థాయిలో పరిష్కరించడం లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు చేపట్టిన వన్ డే – వన్ ఇండస్ట్రియల్ పార్క్ / వన్ ఇండస్ట్రీ” కార్యక్రమంలో భాగంగా యడ్లపాడు మండలంలోని స్పైసెస్ పార్క్‌ను పరిశ్రమలకు సంబంధించిన జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు బుధవారం సందర్శించి పరిశ్రమల సమస్యలు, మౌలిక వసతులు మరియు భవిష్యత్ పారిశ్రామిక కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. స్పైసెస్ పార్క్‌లోని ఐటిసి లిమిటెడ్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా పరిశ్రమల అధికారి (డిఐఒ) ఎస్వి సురేష్ అధ్యక్షత వహించారు. స్పైసెస్ పార్క్‌లో ఆరు యూనిట్ల ఉత్పత్తి సమావేశంలో స్పైసెస్ బోర్డు అధికారులు మరియు పరిశ్రమల ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, స్పైసెస్ పార్క్‌లో ప్రస్తుతం ఐటిసి లిమిటెడ్, మనీకాన్‌కోర్, గార్‌మియా అగ్రో, గ్రీన్ గ్రాస్ అగ్రో, హెన్‌కీ అగ్రో మరియు సాన్యా స్పైసీ యూనిట్లు సంబంధిత ఉత్పత్తి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, సత్యా ట్యాక్సు, డికె యంటర్ ప్రైజెస్, స్వామీ స్పైసీ, ఎస్‌కె అగ్రో, బోస్ నాట్యురల్స్, జాబ్స్ ఇంటర్ నేషనల్స్ తదితర యూనిట్లు తమ పారిశ్రామిక కార్యకలాపాలను ప్రారంభించే దశలో ఉన్నాయని ఆయా పరిశ్రమల ప్రతినిధులు తెలిపారు. వీటిలో పలు యూనిట్లు నవంబరు నెలాఖరు లోగా ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కొత్త యూనిట్లు కార్యకలాపాలు ప్రారంభించడంతో స్పైసెస్ పార్క్‌లో పారిశ్రామిక కార్యకలాపాలు మరింత విస్తరించడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం, మిరప మరియు ఇతర సుగంధ ద్రవ్యాలకు విలువ జోడింపు, ప్రాసెసింగ్ మరియు ఎగుమతులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు తెలిపారు.

**..మౌలిక వసతుల సమస్యలపై చర్చ :**

సందర్భంగా స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ స్పైసెస్ పార్క్‌లో పరిశ్రమలు సాధారణంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు మరియు మౌలిక వసతుల అవసరాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్పైసెస్ పార్క్ చుట్టూ భద్రతాపరమైన అవసరాల దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, దీనికి సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ద్వారా అవసరమైన ఎస్టిమేట్‌ను సిద్ధం చేయాలని కోరారు. పార్క్‌లో పరిశ్రమల కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో ఒక పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. పరిశ్రమల ఆస్తులు, ముడి పదార్థాలు, ఉత్పత్తులు, గోదాములు మరియు కార్మికుల భద్రతతో పాటు, అంతర్జాతీయ కొనుగోలుదారులు పార్క్‌ను సందర్శించే సందర్భంలో భద్రత కల్పించేందుకు పోలీస్ ఔట్‌పోస్ట్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అలాగే పార్క్ వెనుక వైపు నుంచి రాకపోకలకు వీలుగా అదనపు ఎంట్రీ గేట్ ఏర్పాటు చేయాలని కోరారు.

**..విద్యుత్, నీటి సదుపాయాల కల్పనకు చర్యలు :**

స్పైసెస్ పార్క్‌కు డెడికేటెడ్ పవర్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు, 33 కేవీ/11 కేవీ విద్యుత్ లైన్లకు సంబంధించిన సమగ్ర ఎస్టిమేట్‌ను ఎపిసిపిడిసిఎల్ సంబంధిత శాఖల ద్వారా సిద్ధం చేయాలని కోరారు. ప్రస్తుతం ఒక్కో పరిశ్రమకు సోర్స్ పాయింట్ నుంచి ప్రత్యేకంగా విద్యుత్ కనెక్షన్ అంచనాలు రూపొందించడం వల్ల కనెక్షన్ ఛార్జీలు అధికమవుతున్నాయని తెలిపారు. అందువల్ల పార్క్‌కు సంబంధించిన మొత్తం విద్యుత్ మౌలిక వసతుల వ్యయాన్ని అంచనా వేసి, కొత్తగా కనెక్షన్లు పొందే పరిశ్రమలపై ప్రపోర్షనేట్ పద్ధతిలో ఖర్చును కేటాయించే విధానం పరిశీలించాలని కోరారు. అదేవిధంగా పార్క్‌లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్లు మరియు నీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు సంబంధిత శాఖల ద్వారా అవసరమైన ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని కోరారు.

**..80 అడుగుల అప్రోచ్ రోడ్డు ఏర్పాటు :**

జాతీయ రహదారి నుంచి స్పైసెస్ పార్క్ వరకు 80 అడుగుల వెడల్పుతో అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ రహదారి ద్వారా రెండు కంటైనర్ వాహనాలు ఎదురెదురుగా సులభంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు 80 అడుగుల అప్రోచ్ రోడ్డుకు అవసరమైన ఎస్టిమేట్‌ను సిద్ధం చేసి నట్టు తెలిపారు. ..పరిశ్రమలకు అన్ని విధాలా సహకారం డిఐఒ ఎస్వి సురేష్ : సమావేశం ముగింపు సందర్భంగా జిల్లా పరిశ్రమల అధికారి ఎస్వి సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన సమస్య ఏ శాఖ పరిధిలోనిదైనా తన దృష్టికి తీసు కువస్తే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన సమన్వయాన్ని కల్పించి, సానుకూల పరిష్కారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పరిశ్రమలకు సంబంధించిన బ్యాంకు రుణాలు, ఆర్థిక సమస్యలు మరియు ఇతర బ్యాంకింగ్ సంబంధిత అంశాలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి పరిశ్రమలకు అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పైసెస్ పార్క్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న పరిశ్రమలతో పాటు కొత్తగా స్థాపించబోయే పరిశ్రమలు కూడా వీలైనంత త్వరగా తమ ఉత్పత్తి కార్యకలాపాలను ప్రారంభించేలా జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సురేష్ తెలిపారు. పల్నాడు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించడం పెట్టుబడిదారులకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందించడం పరిశ్రమల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా స్పైసెస్ పార్క్‌ను మరింత అభివృద్ధి చేసి స్థానిక ముడి పదార్థాలకు విలువ జోడింపు మరియు ఎగుమతులను ప్రోత్సహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ..సమావేశానికి హాజరైన అధికారులుసమావేశంలో స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఆనంద్ డెబ్రామా, లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ మేనేజర్ కేఎస్ రాంప్రసాద్, యడ్లపాడు తహసీల్దార్ జే విజయశ్రీ, ఎపిపిసిబి అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వీ ప్రజు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ షేక్ ఎం సుభానీ, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జే సుధాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



స్పైసుస్ పార్క్‌లో సమావేశమైన అధికారులు, కంపెనీ ప్రతినిధులు

**..పరిశ్రమల ప్రతినిధులు :**

ఎస్అగ్రోస్ తరఫున ఎస్ వెంకటకుమార్, ఎస్‌కె అగ్రో అండ్ బైయోటెక్ తరఫున గౌరవ్ కుమార్ సాహు, శక్తి గ్రూప్ తరఫున చంద్రశేఖర్, స్వామి ఐస్‌మిల్స్ ప్రైవేట్ టిమిటెడ్ తరఫున టీ గణేష్, ఐసిఐయక్స్ఎమ్ తరఫున జే శ్రీనివాస్, ఐటిసి లిమిటెడ్ తరఫున కెఎస్‌బీ బాలాజీ, స్పైసెస్ బోర్డు తరఫున సామ్యో జోసెఫ్, మనీకాన్‌కోర్ తరఫున కెఎం రామ్, ఎపి స్టేట్ వేర్ హౌసింగ్ తరఫున ఎంవివి భాస్కర్ రెడ్డి మరియు శ్రీ రేష్, డికె ప్రానింగ్ తరఫున డీ రాధాకృష్ణ, సత్యా ఇమ్న్యాక్టు తరఫున స్వాత రామకృష్ణ, జ్యాబ్స్ ఇంటర్ నేషనల్ తరఫున వినీత్ పారీ మరియు శ్రీ గోపిచంద్, రామీ అగ్రో ప్రైవే తరఫున అశోక్ కుమార్, బోస్ నాట్యురల్ ఫ్లవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున టీ నాగేంద్ర రెడ్డి, సన్యా స్పైసీ తరఫున గోపి కిషోర్, ఎమ్‌కె అగ్రో యక్స్‌పోర్ట్సు తరఫున విఆర్ మణికంత, గ్రీన్ గ్రాస్ తరఫున దినేష్ తదితర పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధే లక్ష్యం

**హక్కుల పరిరక్షణే నినాదం**

**.మాచర్ల టౌన్ ఆగష్టు 19 ప్రభాతవార్త:** బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంపై బీసీ వర్గాల తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్(మాచర్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు)కొమెర దుర్గారావు తెలిపారు.బీసీల అభ్యున్నతికి అండగా నిలుస్తూ,వారి హక్కుల కోసం కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు గవర్నర్ కోటాలో వడ్డెర బిడ్డ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీసీ మంత్రిని సన్మానించి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అనంతరాములు,టీడీపీ సీనియర్ నాయకులు(బీసీ నాయకులు) బృంగా రమణా రావు,మంజుల వెంకటేశ్వర్లు, నిమ్మకాయల వెంకటేశ్వర్లు,బీసీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### సత్తెనపల్లి సర్కిల్ నేర సమీక్షా సమావేశంలో డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య

**సత్తెనపల్లి (ఆగస్టు 19, ప్రభాతవార్త):** సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయంలో బుధవారం సత్తెనపల్లి సర్కిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సత్తెనపల్లి డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెండింగ్ దర్యాప్తు కేసులు, ఎన్‌బీడబ్ల్యూలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనం కేసులపై సమీక్షి ంచారు.సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్, రాజుపాలెం ఎస్ఐ సి.హెచ్. మణికృష్ణ, నెకరికల్లు ఎస్ఐ కె. సతీష్, ముప్పాళ్ల ఎస్ఐ పి. అనిల్‌కుమార్ సమావేశంలో పాల్గొనా న్నరు.ఈ సందర్భంగా డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య మా ట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దర్యాప్తు కేసు లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎన్‌బీడ బ్ల్యూ ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు తగిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.ఇటీవల రాజుపా లెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచి, దర్యాప్తు అధికారులకు సహకరించిన ....ఏఎస్ఐ కిరణ్‌కుమార్ (రాజుపా లెం పీఎస్), హెడ్ కానిస్టేబుల్ నారాయణ (రాజుపా లెం పీఎస్), పీసీ రాంబాబు (రాజుపాలెం పీఎస్), పీసీ అశోక్ (నెకరికల్లు పీఎస్)....లను డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య గిఫ్టులు అందజేసి అభినందించారు.పోలీసు సిబ్బంది ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు



## ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన కల్పించాలి

### పోస్టర్లు, ఐఈసీ కరపత్రాలు ఆవిష్కరించిన డీఎంహెచ్‌ఓ డా. రత్న మన్మోహన్

**సత్తెనపల్లి (ఆగస్టు 19, ప్రభాతవార్త):** ఆగస్టు 20న నిర్వహించనున్న ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు డీఎంహెచ్‌ఓ డా. రత్న మన్మోహన్, డీఎంఓ డా. నజీర్, డీఎంఓ సిబ్బందితో కలిసి నరసరావుపేటలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పోస్టర్లు, ఐఈసీ కరపత్రాలను ఆవి ష్క రించారు.ఈ సందర్భంగా వెక్టర్ ద్వారా సంక్రమి ంచే వ్యాధుల నివారణపై ప్రజల్లో విస్తృత అవగా హన కల్పించాలని అధికారులు సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, దోమల నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.ఎన్‌వీబీడీసీపీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులపై నిఘాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల వృద్ధికి అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



## యువతకు అంబేడ్కర్ ఆశయాలను చేరువ చేయాలి

### పెళ్లి కుమార్తెకు అంబేడ్కర్ చిత్రపటం బహుకరించిన జొన్నలగడ్డ జొన్నలగడ్డ విజయ్‌కుమార్

**సత్తెనపల్లి (ఆగస్టు 19, ప్రభాతవార్త):** పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో బుధవారం కొరబండి మస్తానరావు-మాణికుమారి దంపతుల కుమార్తె ప్రసన్న వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ హాజరై నూతన వధువు ప్రసన్నను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధువుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా యువతకు స్ఫూర్తినిచ్చే అంబేడ్కర్ చిత్రపటాలను బహుకరించడం ద్వారా ఆయన ఆశయాలను భావితరాలకు చేరువ చేయవచ్చని జొన్నలగడ్డ విజయ్‌కుమార్ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సమాజానికి అందించిన సేవలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఆయన ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో నాయకులు యర్రా వెంకటేశ్వర్లు, కొరబండి అంథోని, క్రాంతి, మస్తాన్, కారుమంచి గంగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాన్యం భూములను పరిశీలించిన ఈవో పూర్ణచంద్రరావు

**గురజాల, ఆగష్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని పల్లెగుంత గ్రామంలో గత శివాలయానికి సంబంధించిన మాన్యం భూములను బుధవారం ఈవో పూర్ణచంద్రరావు పరిశీలించారు. మాన్యం భూమిలో శ్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామస్థులు అభ్యర్థించడంతో భూములను పరిశీలించారు. దేవాలయ భూముల స్వాధీనం, బదిలీకి సంబంధించి హైకోర్టు నుంచి ఉత్తర్వులు కోరవలిసి ఉందన్నారు.



## కూటమి నేతలు హర్షం

**పిడుగురాళ్ల, ఆగష్టు 19 ప్రభాతవార్త :** నూతనంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన వర్ల రామయ్య, దలవాయి రమాదేవిలకు కూటమి నేతలు అభినందనలు తెలిపారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద వారు హర్షం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి పదవులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎస్ఐఆర్ గ్రామ సభలో గందరగోళం

**యడ్లపాడు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** వంకాయ లపాడు రెవెన్యూ పరిధిలో నిర్వహించిన ఎస్ఐ ఆర్ గ్రామ సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. సుమారు 840 మందికి నోటీసులు జారీ చేయగా, అందుకు అనుగుణంగా సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో గ్రామస్తులు ఒక్కసారిగా అధిక సంఖ్యలో సభకు హాజరయ్యారు.దీంతో సభా ప్రాంగణంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారని ముందుగానే తెలిసినప్పటికీ, తగిన వసతులు, ఏర్పాట్లు చేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల అవగాహన లోపం, సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి, క్రమబద్ధంగా గ్రామ సభ నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.



## ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలను ఖండించండి: ఏఐవైఎఫ్ పిలుపు

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** చిలకలూరిపేట:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ సుభాని పిలుపునిచ్చారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు ధర్నా నిర్వహించి, అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని చెబుతున్న పాలకులు, వారి అస్తవ్యస్త విధానాలతో యువతను నిరుద్యోగం, వలసలు, అనిశ్చిత భవిష్యత్తులోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం లక్షలాది ఖాళీలను భర్తీ చేయకుండా పెండింగ్‌లో పెట్టిందని, నోట్ల రద్దు, జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలతో ఎం ఎస్ ఎం ఈ రంగం దెబ్బతిని ఉపాధి అవకాశాలు కుదేలయ్యాయని విమర్శించారు. శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, గిగ్ వర్క్ విధానాలను తెచ్చి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా 4 లక్షల ఉద్యోగాల భర్తీ, నెలకు ..3,000 నిరుద్యోగ భృతి, కొత్త పరిశ్రమల ఏర్పాటు వంటి ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని అన్ని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మద్యం బాబులకు మాచర్ల కోర్టు షాక్.. రూ.10 వేల జరిమానా

**దుర్గి, ఆగస్టు19, ప్రభాతవాద్దుర్గి,** పల్నాడు జిల్లా:రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా దుర్గి పోలీసులు మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు గౌరవ న్యాయస్థానం భారీ జరిమానా విధించింది.పోలీసుల కథనం ప్రకారం.. మాచర్ల పట్టణానికి చెందిన మొగిలి రాయప్ప బాబు, నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన మల్లెల వెంకటేష్‌లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దుర్గి పోలీసుల తనిఖీల్లో అడ్డంగా బుక్కయ్యారు. దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. బి. గోపాల్ వీరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, నిందితులను మాచర్ల ॥వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ॥ తరగతి న్యాయ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి, నేరం రుజువుకావడంతో నిందితులిద్దరికీ ఒక్కొక్కరికి రూ. 10,000/ చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు: ఎస్.ఐ. బి. గోపాల్ఈ సందర్భంగా దుర్గి ఎస్.ఐ. బి. గోపాల్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది తోటి రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా ముప్పని పేర్కొన్నారు. వాహనదారులు తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. దుర్గి మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 10:36 Page 1



# 27న గవర్నర్ పర్యటన

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చిలకలూరిపేట మండలం బొప్పూడి ఆంజనేయస్వామి దేవాలయానికి రానున్నారు.ఆలయ అభివృద్ధి పనులకు గవర్నర్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులను ఆదేశించారు.గుంటూరు జిల్లా జడ్జి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, పల్నాడు జిల్లా జడ్జి నరేంద్ర రెడ్డి, సంయుక్త కలెక్టర్ సంజనా సింహాతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయంలోని కోనేరు, ధ్వజస్తంభం, నడక మెట్ల మార్గం, ఘాట్ రోడ్డు తదితర ప్రాంతా లను పరిశీలించారు .వాహనంలో కొండపైకి వెళ్లి అక్కడి పరిస్థితులను అధికారులు పరిశీలించారు. ఆలయ ఈవో సుభద్ర ఆలయ వివరాలను కలెక్టర్‌కు



వివరించారు. ఆలయం కింద 114 ఎకరాల భూమి ఉన్నట్లు ఈవో తెలిపారు.బొప్పూడి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.నిధులతో గరుడ వాహనం ఏర్పాటు, పుష్కరిణి శుభ్రపరిచే పనులు, కొండపైకి రోడ్డు నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.గవర్నర్ పర్యటన సందర్భంగా బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయాలని నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలెక్టర్ ఆదేశించారు.బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీఓ బాలకృష్ణ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, డ్వామా పీడీ లింగమూర్తి, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, నరసరావుపేట తహసీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

**నకరికల్లు ఆగస్టు 19 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్1, గ్రూప్2, పోలీస్ శాఖలో ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులను పెంచి నోటిఫికేషన్లు విడుదల చేయాలని, డీఎస్సీని ప్రతి ఏడాది నిర్వహించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని, వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేసి, గత పరీక్షల నిర్వహణపై సీబీఐ విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రోడ్డ అంజిరెడ్డి, యు.రాజు, గడ్డం సురేంద్రబాబు, నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఎరువుల దుకాణాల్లో వ్యవసాధికారుల తనిఖీలు

**వినుకొండ,ఆగస్ట్19,ప్రభాతవార్త:** జిల్లా వ్యవసాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి జి.వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆయా దుకాణాల్లోని డీఏపీ నిల్వలు,స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు,సరఫరా వివరాలు,విక్రయ రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలను షాపు నిర్వాహకులు పాటించాలని,



రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలు అందించేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ,తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఏవో వరలక్ష్మి తెలియజేసారు. తనిఖీల్లో వ్యవసాయాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

### కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు

**నరసరావుపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సమగ్ర ముందస్తు ప్రణాళికతో సన్నాహాలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఎన్నికల



సన్నాహాలు, ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి సమీకరణ, సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఎన్నికల నిర్వహణ అత్యంత సమయ పరిమితితో కూడుకున్న బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, చివరి నిమిషంలో సమస్యలు తలెత్తకుండా ప్రతి అంశానికి ముందుగానే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి,ఎంపీటీసీ–జెడ్పీటీసీ ఫారాలు, బుక్‌లెట్లు, శిక్షణ తదితర ముందస్తు ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్లు, స్వీప్ కార్యక్రమాలు, పరిశీలకుల నియామకం, నామినేషన్లు, నోటీసులు తదితర ఎన్నికల ప్రక్రియలను సమర్థవంతంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రతి నిర్ణయం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో నిష్పాక్షికత అత్యంత కీలకమని, ఏ అభ్యర్థి లేదా వర్గానికి అనుకూలంగా వ్యవహరించారనే అనుమానం కూడా రాకుండా అధికారులు తమ విధులను నిర్వర్తించాలన్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు నిబంధనలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి నిష్పాక్షికంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.బ ద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సిబ్బంది, ఎన్నికల సామగ్రి, రవాణా, భద్రత తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, కొత్త మండలాలు, జిల్లా పరిషత్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా జాబితాలను సిద్ధం చేయాలని అన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఓటర్ల జాబితాల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అనంతరం పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల పునవ్వ్యస్థీకరణ, ప్రచురణ ప్రక్రియను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వివరించారు. జిల్లాలో గ్రామ పంచాయతీలు, వార్డులు, పట్టణ స్థానిక సంస్థలు మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లాలోని పోలింగ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సిబ్బంది నేరుగా సందర్శించి తనిఖీ చేస్తున్నారని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల తనిఖీ ప్రక్రియను నిర్దేశిత సమయానికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన సవరణలు, మార్పులను నిబంధనల ప్రకారం చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిలాల్లో ఎస్పీ పోస్ట్ ఖాళీగా ఉందని, బ్యాలెట్ బాక్సులకు సంబంధించి కొంతమేర సిబ్బంది కొరత వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కృత్తికా శుక్లా,డీఆర్ఓ, డీపీఓ సుధాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాదుల దురాగతాలకు బలైన మైనారిటీ యువతుల కుటుంబాలను ఆదుకోండి : ప్రత్తిపాటి

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజ్ఞప్తి

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** అసెంబ్లీ వాయిదా అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాటి.. నియోజకవర్గ ఎత్తిపోతల పథకాల ఆధునికీకరణ.. కొండవీడు అభివృద్ధి.. మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని చంద్రబాబును అభ్యర్థించిన ప్రత్తిపాటి.. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు నిర్ణయంపై ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా అభినందించిన ప్రత్తిపాటిప్రేమ మాయలో పడి... నమ్మిన యువకుల వంచనకు గురై, చివరకు వారి చేతిల్లోనే దారుణంగా హత్య గావింపబడిన యువతులు షేక్ హసీనా, ఆషా కుటుంబాల్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.మంగళవారం అసెంబ్లీ వాయిదా అనంతరం సచివాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసిన ప్రత్తిపాటి.. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన నియోజకవర్గానికి చెందిన ఇద్దరు మైనారిటీ యువతుల హత్యోదంతాన్ని, కేసు పురోగతిలో పోలీసుల విచారణ తీరును సీఎంకు వివరించారు. మైనారిటీ వర్గానికి చెందిన ఇద్దరు యువతులు నమ్మిన వారిచేతిలోనే హత్యగావింపబడటం దురదృష్టకరమని, చేతికందివచ్చిన బిడ్డల్ని కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న వారి కుటుంబాల్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి, ముఖ్యమంత్రి చంద్రబాబును వేడుకున్నారు. బాలికలు, యువతులు, మహిళల పట్ల ఉన్మాదుల్లా ప్రవర్తించేవారికి చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా, ప్రభుత్వపరంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబును ప్రత్తిపాటి కోరారు.ఎత్తిపోతల పథకాల ఆధునికీకరణ..కొండవీడు అభివృద్ధి.. మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎంను అభ్యర్థించిన ప్రత్తిపాటి ఎల్ నినో ప్రభావం చిలకలూరిపేట నియోజకవర్గంపై అధికంగా ఉందని, ఈ పరిస్థితుల్లో ప్రజల తాగు, సాగునీటి అవసరాలు తీర్చే ఎత్తిపోతల పథకాల (లిఫ్ట్ లు) ఆధునికీకరణకు అవసరమైన నిధులు, పాలనా అనుమతులు వెంటనే మంజూరయ్యేలా చూడాలని ప్రత్తిపాటి, ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అధికారులు సకాలంలో లిఫ్ట్ ల పునరుద్ధరణ పూర్తయితేనే ప్రజల నీటివెతలు తీరుతాయని ప్రత్తిపాటి సీఎంకు తెలియచేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల్లో



అతి ముఖ్యమైన కొండవీడు కోట అభివృద్ధి ప్రణాళికలు కార్యరూపం దాల్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, వచ్చే కొండవీడు ఉత్సవాల నాటికి ప్రభుత్వ లక్ష్యాల పూర్తికి అధికారులు సహకరించేలా చూడాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. చిలకలూరిపేటలో నిర్మించాలనుకున్న మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రత్తిపాటి, సీఎం చంద్రబాబును కోరారు. పెండింగ్ లో ఉన్న నియోజకవర్గ సీఎం.ఆర్.ఎఫ్, ఎల్.వో.సీ దరఖాస్తుల్ని త్వరగా పరిష్కరించి, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యసేవలకు అవసరమైన నిధులు వెంటనే అందించి వారిని ఆదుకోవాలని ప్రత్తిపాటి, ముఖ్యమంత్రిని కోరారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పన దిశగా చరిత్రాత్మక ఆలోచన చేసిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. గొడ్డలి పార్టీ మోసాలు. జగన్ నయవంచనతో ఐదేళ్లు అన్నివిధాలా నష్టపోయిన బడుగువర్గాలను అన్నివిధాల అండగా నిలిచేలా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని ప్రత్తిపాటి సీఎం చంద్రబాబుకు తెలియచేశారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలు వర్ల రామయ్య,రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** శాసనమండలిలో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య, దళవాయి రమాదేవి నియమితులయ్యారు. ప్రభుత్వం ప్రతిపాదించిన వారి పేర్లకు గవర్నర్ ఆమోదం తెలపడంతో నియామక ప్రక్రియ పూర్తయింది.ఈ సందర్భంగా నరరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం వర్ల రామన్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖలో సేవలందించిన అనంతరం ప్రజా జీవితంలోకి వచ్చిన వర్ల రామయ్య టీడీపీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సీనియర్ నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2018లో ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.2009లో తిరుపతి లోక్‌సభ, 2014లో పామర్రు అసెంబ్లీ స్థానాల నుంచి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వర్ల రామయ్య, 2020లో రాజ్యసభ అభ్యర్థిగానూ పోటీ చేశారని అరవింద బాబు గుర్తుచేశారు. పదవులు, ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం లభించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.



## ఫోటోగ్రాఫర్లతో మాది ఆత్మీయ అనుబంధం

### జనసేన యువ నేత మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ కుటుంబానికి ఫోటోగ్రఫీ రంగంతో దశాబ్దాల కాలంగా విడదీయరాని ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఫోటోగ్రఫీ రంగంలో విశేష సేవలందించిన తన మేనమామలు దాసరి నరసింహారావు, దాసరి రమణారావు, దాసరి కొండలరావులను ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు. నాటి నుంచి నేటి వరకు తమ కుటుంబంతో అనుబంధాన్ని కొనసాగిస్తున్న తోట



మల్లికార్జునరావుతో పాటు, ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తిలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరి సేవలను కొనియాడారు. కాలం మారుతున్నా ప్రతి మధుర జ్ఞాపకాన్ని తమ కెమెరా కంటితో భద్రపరుస్తూ చరిత్రలో నిలుపుతున్న ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చు: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాటి శుభాకాంక్షలువేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చని, అదీ ఫోటోగ్రఫీకి ఉన్న శక్తి అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చరిత్రను సచిత్రంగా ముందు తరాలకు అందించడంలో కూడా ఫోటోగ్రఫీ పాత్ర ఎనలేదని కొనియాడారు.



ప్రతిఒక్కరి జీవితాల్లోని గతాన్ని, అందమైన అనుభూతుల్ని పదిలంగా భద్రపరచడంలో ఛాయాచిత్రాలకు ఏవీ సాటి రావన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫోటోగ్రఫీలో రెండు అవార్డులు అందుకున్న కేసానుపల్లి సుబ్బారావు

**వినుకొండ, ఆగస్ట్19,ప్రభాతవార్త:** ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకల్లో భాగంగా హుస్సేన్ ఖాన్ ఆర్ట్ ఫోటోగ్రఫీ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఫోటోగ్రాఫర్‌లకు నిర్వహించిన ఖమ్మం ఫోటోగ్రఫీ కాంటెస్ట్ 2026 బహుమతి ప్రధాన కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఖమ్మం ఎన్‌జివో భవనం నందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ పోటీలు ఫోటోగ్రఫీ పిక్టోరియల్(బ్లాక్ వైట్),కలర్,వెడ్డింగ్,ఫెస్టివల్, నేచర్,ప్రీ వెడ్డింగ్ 6 విభాగాల్లో పోటీలు జరిగాయి. కాగా ఈ పోటీల్లో పల్నాడు జిల్లా,వినుకొండకు చెందిన ఫోటోగ్రాఫర్ కేసానపల్లి సుబ్బారావు వెడ్డింగ్ విభాగంలో తీసినపెళ్ళి తంతు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్,షీల్డ్ మరియు పెస్టివల్ విభాగంలో శివ నాట్యంకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్,షీల్డ్ అవార్డ్ లు గెలుపొందారు. ఖమ్మం అడిషనల్ డీయస్ పీ బొజ్జ రామానుజం చేతుల మీదుగా అవార్డ్ లు అందుకోవడం జరిగినట్లు తెలిపారు.రెండు అవార్డ్ లు గెలుచుకున్న కేసానపల్లి సుబ్బారావును వినుకొండ నియోజకవర్గ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వంగపల్లి బ్రహ్మం,లెనిన్,సెక్రటరీ రాయల



శ్రీకాంత్,మోహన్,కంచెర్ల సుబ్బారావు,మేడపి వెంకట్రావు,శ్యాం, వెంకటేష్,గోవాడ శ్రీవాసరావు,పి.మల్లేశ్వరరావు, హనుమంతు,కేపీ ,సిపి,అలంకార్‌శ్రీను,తులసిరెడ్డి,బాబు,గోపి,సుధాకర్,అంజి,వీరాంజి,నాగేశ్వరావు,సీతయ్య,నజీర్,ఖాసిం,చిన్నమల్లయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

## వివాహిత ఆత్మహత్య

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండలం గోపాలవారిపాలెంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శీలం రాజేశ్వరి (18) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సుమారు ఏడు నెలల క్రితమే ఈమెకు వివాహం జరిగినట్లు తెలుస్తోంది. రాజేశ్వరి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** చిలకలూరిపేటలో కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సంజన



సింహ పరిశీలించారు.ఎస్ఈ (నీటిపారుదలశాఖ), నరసరావుపేట ఆర్‌డీఓ, మున్సిపల్ కమిషనర్, చిలకలూరిపేట తహసీల్దార్‌లతో కలిసి స్థల పరిశీలన చేపట్టారు.కోర్టు భవన నిర్మాణానికి అనువుగా స్థల పరిస్థితులను అధికారులు పరిశీలించారు.ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.

## ఎన్ఈసి కళాశాలలో నషా ముక్త భారత్, డిజిటల్ వెల్‌నెస్ పై అవగాహన

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల (వినిది)లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో "నషా ముక్త భారత్" మరియు "అవేర్‌నెస్ ఆన్ డిజిటల్ వెల్‌నెస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు,కార్యదర్శి మిట్టపల్లి





రమేష్,రాజయోగినులు అరుణ, సుహాసిని, పల్లవి, అన్నపూర్ణ మాట్లాడుతూ వ్యసనాలకు దూరంగా ఉండి విలువలతో కూడిన జీవితాన్ని గడపాలన్నారు.సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. మొబైల్ ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని, సోషల్ మీడియాకు అధిక సమయం కేటాయించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషి మెదడు ఏ అంశంపై ఏకాగ్రత పెంచుకుంటే దానిపైనే మనస్సు కేంద్రీకృతమవుతుందని, సరైన దిశలో దృష్టి సారించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల సిబ్బందిని చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి అభినందించారు. కార్యమ్రంలో సాంబశివరావు, మల్లికార్జునరావు, కోఆర్డినేటర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

నరసరావుపేట టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త : :స్థానిక సంస్థల్లో బీసీలకు గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.13 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని టీడీపీ పల్నాడు జిల్లా కోశాధికారి తిరుమలకొండ నరసింహారావు అన్నారు. నరరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో బీసీ సంఘం నేతలు సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ



సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా పెద్దపీట వేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాది వేశారని గుర్తుచేశారు. కదం నాగజ్యోతి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం బీసీలకు మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పిస్తోంన్నారు.రొంపిచర్ల మండల తెలుగు యువత అధ్యక్షుడు బాలమురళీకృష్ణ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వడ్డెర్లకు రాజకీయ ప్రాతినిధ్యంపై ఇచ్చిన హామీని నెరవేర్చడం అభినందనీయమన్నారు. నరసరావుపేట మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి నసింహారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో అధిక ప్రాతినిధ్యంతో గ్రామస్థాయి నుంచి బీసీ నాయకత్వం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాల మేరకు నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి తూర్పుమాలపల్లిలో పోలీసులు విస్తృతంగా "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించారు. నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ సుమారు 100 మంది పోలీసులతో ఇల్లిల్లూ తనిఖీలు చేపట్టి, సరైన ధ్రువపత్రాలు లేని 51 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని





తెలిపారు. వాహన యజమానులు సాయంత్రంలోపు పట్టణ సీఐ వద్దకు వచ్చి రికార్డులు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని, లేనిపక్షంలో వాటిని దొంగ వాహనాలుగా పరిగణించి సీజ్ చేసి కోర్టుకు పంపిస్తామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతత పాటించాలని, గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే డయల్ 112 కు తెలియజేయాలని, రోడ్డు భద్రత కోసం హెల్మెట్ ధరించాలని డీఎస్పీ కోరారు.

## తోట నరసింహారావు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఆంధ్రాప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు ప్రజా కళాకారులు అమరజీవి కామ్రేడ్ తోట నరసింహారావు పురుషోత్తమ పట్నంలోని వారి స్వగృహం వద్ద నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు పేలూరి రామారావు, నాగభైరు రామసుబ్బాయమ్మ, రావిపాటి వెంకటేశ్వరరావు,, నాయుడు శివకుమార్ ,షేక్ ఖాదర్ వలీ, మూసా బోయిన వెంకటేశ్వర్లు, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్ తదితరులు ఉన్నారు.



## ఉత్తమ ఎంపిడిఓగా ఎంపికైన నాగలక్ష్మీకి ఘనసత్కారం



**నిజాంపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఉత్తమ ఎంపిడిఓగా ఎంపికైనా స్థానిక ఎంపిడిఓ నాగలక్ష్మిని విబిజి రామ్‌జి సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నాగలక్ష్మిని కలిసి దుశా ్శలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ జయచంద్ర, టిఎ జాఫర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## విద్యుత్తు వినియోగదారులు సహకరించాలి

**- రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్యామ్ సుధాకర్ బాబు**

**రేపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పట్టణంలోని 33 కెవి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిజాంపట్నం రహదారికి ఇరువైపులా,మజీద్ సెంటర్, బస్టాండ్ సెంటర్ ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్యామ్ సుధాకర్ బాబు బుధవారం తెలిపారు.మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రైలుపేట ప్రధాన రహదారికి ఇరువైపులా,తాలూకా ప్రభుత్వ కార్యాలయాలు,నెహ్రూ బొమ్మ సెంటర్,మున్సిపల్ ఆఫీస్ రోడ్డు,ప్రభుత్వ వైద్యశాల ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## సూర్యలంకలో స్వదేశీ దర్శన్ పనులను తనిఖీ చేసిన కలెక్టర్



**బాపట్ల, ఆగస్టు19, ప్రభాతవార్త. ప్రతినిధి:** సూర్యలంక పర్యాటక ప్రాంతంలో స్వదేశీ దర్శన్ పథకం పనుల్లో భాగంగా జరుగుతున్న వివిధ నిర్మాణాల పనులు నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. తెలిపారు.సూర్య లంక బీచ్ లో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాల పనులను సంబంధిత అధికారులతో కలిసి బుధవారం సాయింత్రం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక పర్యాటక ప్రాంతంలో స్వదేశీ దర్శన్ పథకంపనుల్లో భాగంగా జరుగుతున్న వివిధ నిర్మాణాల పనులు నాణ్యతగా ఉండాలని నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయడంతో పాటు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.నిర్మాణాల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని స్పష్టం చేశారు.సూర్యలంకను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా పనులు చేపట్టాలన్నారు.పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ.వి.హరి కుమార్,జిల్లా పర్యాటక శాఖ అధికారి బెన్హర్,తహశీల్దార్ షేక్ సలీమా,మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ, టూరిజం ఏఈ శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ఎలక్ట్రోల్ రోల్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**బాపట్ల, ఆగస్టు19, ప్రభాతవార్త. ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ఎలక్ట్రోల్ రోల్ ప్రక్రియను పకడ్బందీగా



నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునీత్ చెప్పారు. బుధవారం,రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్థానిక సంస్థల ఎన్నికల ముందస్తు చర్యలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునీత్ మాట్లాడుతూ,పంచాయితీ,జిల్లా పరిషత్,మండల పరిషత్ మరియు లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి ముందస్తు చర్యలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.ఇందుకు సంబంధించి ఎన్నికలకు ముందు నిర్వహించాల్సిన కార్యక్రమాలు,ఎన్నికల ప్రక్రియ పై సంబంధిత ఎన్నికల అధికారులకు వివరించారు.ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని,బ్యాలెట్ బాక్స్ ల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక సమర్పించాలని ఆయన తెలిపారు.ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు,వాటి బందోబస్తు పట్ల దృష్టి సారించాలని ఆదేశించారు. స్థానికంగా సమకూర్చుకోవలసిన ఎన్నికల సామగ్రి,రాష్ట్ర స్థాయి నుండి రావలసిన సామాగ్రి జాబితాపై స్పష్టమైన అవగాహన ఉండాలని ఆయన అన్నారు.ఎన్నికల నిర్వహణకు కావలసిన సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు.ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు శిక్షణా తరగతులు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి మాట్లాడుతూ,ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని ఆయన చెప్పారు. చీరాల, వేటపాలెం కు సంబంధించి కోర్టు కేసులు పూర్తయినాయని, బాపట్ల కు సంబంధించి తీర్పు వెలువడాల్సి ఉందని, ఎన్నికల నిర్వహణపై ఎంపీడీవోలకు శిక్షణ ఇవ్వాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, పంచాయతీ అధికారి కే ప్రభాకర్, బాపట్ల, చీరాల, రేపల్లె మున్సిపల్ కమిషనర్లు హాసిని, డానియల్ జోసెఫ్, సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి**

**బాపట్ల, ఆగస్టు19, ప్రభాతవార్త, ప్రతినిధి:**

రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ డిప్యూటీ స్పీకర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోన రఘుపతి విమర్శించారు.స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని గందరగోల పరిస్థితికి నెట్టిన అసమర్ధత కూటమి ప్రభుత్వం అనిఅన్నారు.శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రి రైతులను రోడ్ల పాలు చేసిన పరిస్థితి, రాష్ట్రంలో తొలి నుంచి ఎలినినో ప్రభావం వాతావరణ శాఖ నుంచి ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికి వ్యవసాయ శాఖ రైతులను తగిన విధంగా అప్రమత్తం చేయడంలో విఫలమైందన్నారు.రైతులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వకుండా గందరగోల పరిస్థితులకు కారనమైందన్నారు.వాతావరణపరిస్థితులకు అనుగుణంగా ప్రత్నామ్న్యాయ పంటలు.సాగు విదానాలపైరైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. కృష్ణా పరివాహన రైతుల పరిస్దితిని ప్రభుత్వ ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. రైతులకు అందుబాటులో ఉననన చివరి అవకాశాన్ని కూడా వినియోగించు కునేలా ప్రభుత్వం సహాకరించాలన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వద్ద స్పష్టమైన ప్రత్యామ్నాయ ప్రణాళిక కనిపించడం లేదని ఆరోపించారు. అసెంబ్లీలో విలువైన సభా సమయాన్ని ఇతర అంశాలపై వెచ్చిస్తున్న ప్రభుత్వం.రైతాంగం,వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై మాత్రం తగిన స్థాయిలో దృష్టి సారించడం లేదని అన్నారు.

రైతు సమస్యలను కేవలం నష్టపరిహారం చెల్లింపుతోనే పరిష్కరించలేమన్నారు.వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటపడేసేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో పాటు తక్షణ చర్యలు




అవసరమన్నారు. "ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రైతు మీకు సంబంధించిన వాడు కాదా?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయ రంగానికి సంబంధించి ఎమర్జెన్సీ పరిస్థితి నెలకొందన్నారు.రైతులతో పాటు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతు కూలీలను కూడా ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వ్యవసాయ వ్యవస్థను నిలబెట్టేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతు పండించే పంటలపై ఆధారపడిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి రైతుకు కనీసం ఒక పంట పండించే పరిస్థితిని కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు సాగునీరు,పెట్టుబడి, అవసరమైన సహకారం అందకపోతే ఆ ప్రభావం మొత్తం రాష్ట్రంపై పడుతుందని హెచ్చరించారు రైతులకు తక్షణ ఆర్థిక చేయూత అవసరమన్నారు.

వ్యవసాయ రంగంలో నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వం అత్యవసరంగా సమీక్షి ంచాలన్నారు. పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు,భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తే వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.రైతు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు.కృష్ణా పరివాహక ప్రాంతంపై దృష్టి పెట్టాలని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని రైతుల పరిస్థితిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చివరి అవకాశం ఉన్నంత వరకు అందుబాటులో ఉన్న నీటిని రైతుల సాగుకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నీటి లభ్యత, పంటల పరిస్థితి, రైతుల ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత పరిస్థితిని సాధారణ సమస్యగా కాకుండా అత్యవసర పరిస్థితిగా ప్రభుత్వం గుర్తించాలని, రైతులు, రైతు కూలీలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గవిని కృష్ణమూర్తి,కోకి రాఘవరెడ్డి, వడ్డిముక్కల దేవిడ్,కాగిత సుధీర్‌బాబు,మరుప్రోలు ఏడుకొండలరెడ్డి,మాల్యాద్రి,విన్నిబోయిన ప్రసాద్,కిరణ్,ఆట్ల ప్రసాద్‌రెడ్డి,ఆదేనాని,గునివిని బుల్లిరెడ్డి,పీటబాబు,గుడారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అండగా తెదేపా

**- జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు**



**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో గతంలో టిడిపి కీలక పాత్ర పోషించిందని, అదేవిధంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కూడా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర కూడా టిడిపికే దక్కుతుందని జిల్లా రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్లకు బాటలు వేసింది స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలకు రాజకీయ సాధికారతను అందించడమే కాకుండా, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బీసీ నాయకత్వం ఎదగడానికి మరిన్ని అవకాశాలు కల్పించినట్లవుతుందన్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. గత వైకాపా ప్రభుత్వం బీసీలకు ఉన్న 34శాతం రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించి బీసీల రాజకీయ హక్కులను దెబ్బతీసిందన్నారు. జిల్లా అధికార ప్రతినిధి షేక్ బాజిసాహెబ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ రాష్ట్రంలోని బీసీల జనాభాపై- అధ్యయనం చేసి 27శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేసినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని 34శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. 34శాతం రిజర్వేషన్లతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం మరింత పెరగడంతోపాటు, కొత్త తరం బీసీ నాయకులు రాజకీయంగా ఎదగడానికి గొప్ప అవకాశం లభిస్తుందన్నారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ సాధికారతకు టిడిపి ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, బుడ్డా బీరయ్య, దాసరి విజయకుమార్,అనిశెట్టి వీరబాబు తదితరులున్నారు.

## బిసిల రాజ్యాధికారం కూటమి ప్రభుత్వానికే సాధ్యం : అనగాని శివప్రసాద్

**రేపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుబడిన తరగతులకు రాజ్యాధికారం కల్పించడంలో కూటమి ప్రభుత్వం కీలకంగా వ్యవహరించటం ప్రశంసనీయమని రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త అనగాని శివప్రసాద్ అన్నారు. బిసిలకు రాజకీయ రిజర్వేషన్ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించి ఆమోదించిన సందర్భంగా బుధవారం రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలకులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.రేపల్లె నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్,రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫొటోలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు సంబంధించి పట్టణాలలో 33.33 శాతం,గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు.సమాజంలో బిసిల సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం వలన సత్ఫలితాలు సాధ్యమని శివప్రసాద్ అభిప్రాయపడ్డారు.గత వైకాపా ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌ను 24 శాతానికి పరిమితం చేసిన విషయాన్ని వెనుకబడిన తరగతుల వారు మర్చిపోలేదన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటనతో బిసిలకు రాజకీయాల్లో అవకాశాలు పెరుగుతాయని ఆయన వివరించారు.ప్రత్యక్ష పద్ధతిలోనే మేయర్,ఛైర్మన్ల ఎన్నికలను నిర్వహించడం వలన విశేషమైన ప్రయోజనం ఉంటుందని అనగాని శివప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు జి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు ఎన్టీరామారావు బిసిలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు.ఆ ఘనత తెదేపా వ్యవస్థాపకుడు నాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుదేనని ఆయన చెప్పారు.అంతకముందు బిసి అభ్యర్థులు పోటీ చేయలేని పరిస్థితులు అనేకం ఉన్నాయన్నారు.దేశం,రాష్ట్రంలో అణగారిన వర్గాలలో బిసిల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు.బిసిలపై దాడులు,అణచివేత సంఘటనలు కొనసాగుతున్న సందర్భంలో తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే బిసిల సంక్షేమం,రాజ్యాధికారం గురించి ఆలోచన చేసిందని నాగేశ్వరరావు గుర్తు చేశారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా 1996లో బిసిలకు 34



శాతం రిజర్వేషన్ కల్పించడమే కాకుండా స్థానిక ఎన్నికలలో మహిళలకు సముచిత స్థానం కల్పించిందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సవ్యంగా బిసిల రిజర్వేషన్ కొనసాగితే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక బిసిల రిజర్వేషన్‌ను 24.15 శాతానికి కుదించివేయడం బాధాకరమన్నారు.దీని వలన 16816 మంది బిసి ప్రజాప్రతినిధులు రాజకీయ అధికారానికి దూరమయ్యారని ఆయన చెప్పారు.భవిష్యత్‌లో కూటమి తరపున పోటీ చేసే బిసి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జి.వి.నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టాకమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు,చెరుకుపల్లి మండల తెదేపా అధ్యక్షుడు తాతా ఏడుకొండలు,రేపల్లె నియోజకవర్గం తెదేపా బిసి సెల్ అధ్యక్షుడు పంతాని సాయికుమార్,రేపల్లె పట్టణ తెదేపా బిసి సెల్ అధ్యక్షుడు తాడిపర్తి మల్లికార్జునరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి కొలుసు శ్రీను,పట్టణ బిసి సెల్ కార్యదర్శి వాడపల్లి ప్రసాద్,నాయీ బ్రాహ్మణ నేత కొడాలి సాంబశివరావు,బిసి నాయకులు కేసన రామకృష్ణ,దండుప్రోలు పిచ్చయ్య,నిజాంపట్నం ఉమామహేశ్వరరావు,దాసరి అమరనాథ్,రాయన ప్రసాదరావు,పొన్నూరు గౌరీరామకుమారి,నల్లూరి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యను పరిష్కరించని ప్రభుత్వం

**రేపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ తీవ్రంగా విమర్శించారు.వరి సాగుకు అవసరమైన సాగునీటిని సమృద్ధిగా పంట



భూములకు విడుదల చేయాలని కోరుతూ బుధవారం రేపల్లె నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 2000 టిఎంసిల నీరు అవసరమైతే 500 టిఎంసిల నీటిని విడుదల చేస్తే ఎలా సరిపోతుందని ప్రశ్నించారు.వరి పండించే రైతు ఉరేసుకునే స్థితికి చేరుకుంటున్నాడని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కోటా పద్ధతిలో యూరియా అందజేస్తామని చెప్పటం శోచనీయమన్నారు.సాగునీరు,యూరియా కొరత కూటమి పాలనలోనే కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు.రేపల్లె నియోజకవర్గంలోని 77 వేల ఎకరాల సాగు భూమికి నీరందించాలని ఆయన డిమాండ్ చేశారు.రైతే రాజు అని భావించిన మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన గుర్తుచేశారు.నీటి సమస్య కారణంగా వరినాట్లు పడని పరిస్థితి నెలకొందన్నారు.రైతులను క్రాప్ హాలిడే తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడం సరైన విధానం కాదని చెప్పారు.రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇప్పటికైనా స్పందించకుంటే రైతుల పక్షాన పోరాడతామని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు యార్లగడ్డ మదన్‌మోహన్,కరేటి శేషగిరిరావు,గూడపాటి శ్రీనివాసరావు,రామాయణం రత్తయ్య,చిమటా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం

**-ఎస్టీ నాయకుడు దేవరకొండ గోపి**

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని ఎస్టీ నాయకుడు దేవరకొండ గోపి అన్నారు. నిడుబ్రోలు పదో వార్డుకు చెందిన మేజర్ల సుబ్బారావు హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ గోపి సంబంధిత కుటుంబం ఇంటికి వెళ్ళి సుబ్బారావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. సుబ్బారావు మృతి తనను చాలా బాధించిందన్నారు. సమాజంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు ప్రతి



ఒక్కరూ మానవతా ధర్మంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు స్పందిస్తున్న మాజీ డిఎస్పీ దేవరకొండ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారాయుడు, మేడ వెంకటేశ్వర్లు, పాలకుర్తి శ్రీనివాసరావు, సురేంద్ర, పలగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలి

**- మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** వరి వెదసాగు చేసిన పొలాల్లో నీటి ఎద్దడి నివారణకు రైతులు పొటాషియం నైట్రేట్‌ను వ్యవసాయాధికారులు సూచించిన విధంగా పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు, వెల్లలూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరిపైరు ఎండిపోకుండా ఉండేందుకు పొటాషియం నైట్రేట్(మల్టీకే) ఎకరానికి కిలో చొప్పున పిచికారి చేయాలన్నారం. వరిపైరు సాగుచేసిన రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందినట్లయితే పంటల బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ



నెల 30వ తేదీ లోపు పంట రుణము తీసుకున్న బ్యాంకుకు వెళ్ళి మేనేజర్‌ను సంప్రదించి బీమీ ప్రీమియం చెల్లించాలన్నారు. పంట వేయని భూములలో 80శాతం రాయితీపై రైతులు కోరితే అపరాలు విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వరిసాగు చేసిన భూములను రైతులు క్రాప్‌బుకింగ్ చేయించుకోవాలన్నారు. దీని ద్వారా పంట నష్టము జరిగినట్లయితే ఇన్సూరెన్స్ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు వి.భానురేఖ, సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలను పరిష్కరించాలి

**రేపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మండలంలోని సింగుపాలెం సచివాలయం పరిధిలోని సింగుపాలెం,నల్లూరుపాలెంలలోని దళితులు ఎదుర్కొంటున్న సాగు భూముల పట్టాలు,స్మశానస్థలాలు,పాత ఇళ్ళ మరమ్మతులకు



నిధులు మంజూరు వంటి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు.బుధవారం సింగుపాలెం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎల్),వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితుల సమస్యలను గుర్తించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి.దానియేలు,జి.రాహేలు,ప్రకాశమ్,గోపి,పరిశుద్ధరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో గుర్తు తెలియని మహిళ

**నిజాంపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గుర్తు తెలియని మహిళ నిజాంపట్నం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నదని అడవులదీవి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మహిళ వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని, వివరాలు చెప్పలేకపోతున్నదన్నారు. పరిసర ప్రాంతాలలో ఎవరైన మహిళ కనిపించకుండా ఉంటే నిజాంపట్నం ప్రభుత్వ వైద యశాలలో ఉన్న మహిళ అనే అనుమానం ఉంటే పరిశీలించుకోవాలన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:**

నాణ్యమైన, మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు, విద్యుత్ సరఫరాలో వస్తున్న అంతరాయాన్ని తొలగించేందుకు గురువారం మరమ్మత్తులు చేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. రవి కాలనీ, సంజీవనగర్‌కాలనీ, పిబిఎన్ కళాశాల రోడ్డు, వడ్డిముక్కల రోడ్డు, అంబేద్కర్ కాలనీ, నిడుబ్రోలు మెయిన్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అశోక్ కుమార్ తెలిపారు.

# 4 రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్



## చెన్నైని హౌరాతో కలిపే 410 కి.మీ. రైలు మార్గం

## ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.9,450 కోట్లు

## ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్‌లో 3, 4 రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం

## బీహార్‌లో రూ.3,590 కోట్ల ఎన్‌హెచ్ ప్రాజెక్టుకు ఓకే

## కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** రైలు సామర్థ్యాన్ని విస్తరించడం, రహదారి అనుసంధానాన్ని మెరుగు పరచడం లక్ష్యంగా, ఐదు రాష్ట్రాల్లో రూ.13,041 కోట్లకు పైగా విలువైన రైల్వే, రహదారి ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. చెన్నైని హౌరాతో కలిపే రూ.9,450 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో పాటు, బీహార్‌లోని జాతీయ రహదారి-22లోని ముజఫర్‌పూర్ - సీతామర్హి - సోన్‌బర్సా విభాగాన్ని రూ.3,590.73 కోట్లతో నాలుగు లేన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులన్నింటికీ కలిపి సుమారు రూ.13,041 కోట్ల పెట్టుబడి అవసరమని కేంద్ర రైల్వే, ఐటీ, సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. "దేశంలో సరుకు రవాణాకు డిమాండ్ యేటా కనీసం 10శాతం పెరుగుతోంది, దీనివల్ల ట్రక్కులు, రైళ్లు, ఓడలు, విమాన మార్గాలలో వృద్ధి చోటుచేసుకుంటుంది" అని వివరించారు.

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేసే ఈ నాలుగు రైల్వే ప్రాజెక్టులు, ప్రస్తుత రైల్వే నెట్‌వర్క్‌కు సుమారు 410 కిలోమీటర్లు అదనంగా చేర్చనున్నాయి. ఇవి 2030-31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ ప్రాజెక్టులలో ఖరగ్‌పూర్, భద్రక్ (రాణితల్) మధ్య 173 కిలోమీటర్ల నాలుగో లైన్, భద్రక్, హరిదాస్‌పూర్ మధ్య 75 కిలోమీటర్ల నాలుగో లైన్, గుమ్మిడిపూండి, గూడూరు మధ్య 90 కిలోమీటర్ల మూడో, నాలుగో లైన్లు ఉన్నాయి. నాలుగవ ప్రాజెక్టులో భాగంగా ఒడిశాలోని 72 కిలోమీటర్ల కటక్- పారాదీప్ (బడబంధ) మార్గంలో మూడవ, నాల్గవ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకారం, ఈ సామర్థ్య విస్తరణ వల్ల సంవత్సరానికి సుమారు 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా ఏర్పడుతుందని అంచనా. ఈ మార్గాలను బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఉక్కు, ఆటోమొబైల్స్, కంటైనర్లు, ఆహార ధాన్యాల రవాణాకు ఉపయోగిస్తారు. క్యాబినెట్ ప్రకటన ప్రకారం, ఈ విస్తరణ వల్ల సుమారు 13 కోట్ల లీటర్ల చమురు వినియోగం, దాదాపు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని కూడా అంచనా.

**బీహార్‌కు రూ. 3,591 కోట్ల హైవే ప్రాజెక్ట్:**
ఇదిలా ఉండగా, బీహార్‌లోని ఎన్‌హెచ్22లో 82.58 కిలోమీటర్ల ముజఫర్‌పూర్- సీతామర్హి- సోన్‌బర్సా విభాగాన్ని రూ. 3,590.73 కోట్ల మూలధన వ్యయంతో నాలుగు లేన్లుగా విస్తరించడానికి సిసిఇఎ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఎఎం) కింద అభివృద్ధి చేయబడుతుంది. తూర్పు- పశ్చిమ కారిడార్‌లో భాగమైన ఎన్‌హెచ్27కు అనుసంధానమైన సోన్‌బర్సా వద్ద ఉన్న భారత్- నేపాల్ సరిహద్దు, ముజఫర్‌పూర్ మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్టులో బాగమతి నదిపై 340 మీటర్ల వంతెనతో సహా ఏడు ప్రధాన వంతెనలు, మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రెండు ఫ్లైఓవర్‌లు ఉన్నాయి.



# ఎన్టీయేలో ప్రక్షాళన.. 600 మంది నిపుణులు తొలగింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో ప్రక్షాళన చేపట్టారు. సుమారు 600 మంది సబ్జెక్ట్ నిపుణులను తొలగించారు. వీరి స్థానంలో బోర్డులోకి కొత్త నిపుణులను నియమిస్తున్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశాల ప్రకారం ఈ మార్పులు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్టీఏ రివ్యూ మీటింగ్‌లో మంత్రి జోషి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు కావాల్సిన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రాల తయారీలో నాలుగు అంచెల విధానాన్ని అమలు చేయనున్నట్లు ఎన్టీఏ డైరెక్టర్ మంత్రి జోషికి వివరించారు. భద్రతను పెంచి, లోపాలను తగ్గించనున్నట్లు తెలిపారు. రాబోయే మూడు వారాల్లోగా సుమారు 25 మంది అధికారులను ఎన్టీఏలోకి తీసుకోనున్నట్లు డైరెక్టర్ జనరల్ చెప్పారు. ఎన్టీఏ ఆఫీసులను కొత్త ప్రదేశాలకు మార్చనున్నారు. సీఐఎస్ఎఫ్ దళాలను మోహరించే రీతిలో ఆఫీసులను ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల జరిగిన నీట్ యూజీ పేపర్ పరీక్ష లీక్, రద్దు ఘటనల నేపథ్యంలో విద్యాశాఖ కార్యదర్శి, ఎన్టీఏ డైరెక్టర్‌తో మంత్రి జోషి సమావేశం అయ్యారు. ప్రస్తుతం ఎన్టీఏ నుంచి 50 మంది సిబ్బందిని తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు. కొత్తగా 10 ప్రొఫెషనల్ లీడర్‌షిప్ పొజిషన్స్ ప్రకటించారు. చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూర్టీ ఆఫీసర్, జనరల్ మేనేజర్ టెస్ట్ సెక్యూర్టీ, ఆర్ అండ్ డీ జనరల్ మేనర్ పోస్టులకు రిక్రూట్మెంట్ చేస్తున్నారు. సైబర్ సెక్యూర్టీ, సైకోమెట్రిక్స్, క్వశ్చన్ పేపర్ డిజైన్ అంశాలపై ఫోకస్ పెట్టినట్లు మంత్రికి చెప్పారు. కాన్ఫిడెన్షియల్ ఆపరేషన్స్‌కు సంబంధించిన వ్యవస్థను సమూలంగా మార్చాలని మంత్రి ఆదేశించారు.




# నీట్ నిర్వహణలో సమగ్ర సంస్కరణలు అవసరం

## విచారణ ప్రారంభించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టిఎలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీం కోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టిఎలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఎను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసర మని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఎలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.



# జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం

## అమెరికా రాయబారి సెర్గియోగోర్

**శ్రీనగర్, ఆగస్టు 19:** జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఇక్కడికి రావడం తనకు ఎంతోసంతోషాన్నిస్తోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూ కశ్మీర్‌లో పర్యటిస్తున్న తొలి అమెరికారాయబారి ఆయనే కావడం విశేషం. బుధవారం శ్రీనగర్‌లో ఆయన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం సెర్గియో గోర్ మీడియాతో మాట్లాడుతూ, భారత్‌లో ఇది అత్యంత కీలకమైన ప్రాంతం. నేను ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఇది ఎంతో రమణీయమైన ప్రదేశం అని కొనియాడారు. కశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు మెరుగుపడిన నేపథ్యంలో, అమెరికా పౌరుల కోసం జారీ చేసిన ప్రయాణ హెచ్చరికలను (ట్రావెల్ అడ్వైజరీ) సడలించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పలువురు అమెరికన్లు ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా రాయబారి సెర్గియో గోర్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా సమావేశం కానున్నారు. అనంతరం గురువారం ఆయన లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. కాగా, కశ్మీర్ సమస్యలు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అంతర్గత విషయాలని, ఇందులో వాషింగ్టన్ జోక్యం అవసరం లేదని, అందుకే అమెరికా రాయబారితో ఈ అంశాలను ప్రస్తావించబోనని ఒమర్ అబ్దుల్లా ఈ పర్యటనకు ముందే స్పష్టం చేశారు.

# బలూచిస్థాన్‌లో పాక్ దుశ్చర్యలపై జోక్యంచేసుకోవాలి

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు బలూచ్ అధ్యక్షుడి లేఖ

**క్వెట్టా, ఆగస్టు 19:** బలూచిస్థాన్లో పాకిస్థాన్ సైన్యం ఇటీవల జరిపిన వైమానిక దాడుల ఘటన తీవ్ర రూపం దాల్చుతోంది. ఈ దాడుల్లో 30 మందికి పైగా పౌరులు మరణించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారా చంద్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు లేఖ రాశారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని, వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆయన కోరారు. పాకిస్థాన్ దుశ్చర్యలపై అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు ఆగస్టు 12వ తేదీ తెల్లవారుజామున సురబ్ జిల్లాలోని గిదర్ ప్రాంతంలో నివాస గృహాలపై పాకిస్థాన్ వైమానిక దళం విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపించిందని, ఈ ఘటనలో మహిళలు, చిన్నారులతో సహా అనేకమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని, భారీగా ఆస్తి నష్టం జరిగిందని బలోచ్ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తారా చంద్ రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ తీవ్రమైన ఆరోపణలపై మీ ప్రభుత్వం విచారణ జరపాలి. ఈ దాడుల్లో అమెరికాకు చెందిన విమానాలు, ఆయుధాలు, డ్రోన్లు, టెక్నాలజీ లేదా ఇతర సైనిక పరికరాలు ఏమైనా ఉపయోగించారా అనే విషయాన్ని నిర్ధారించాలి. ఒకవేళ అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను దుర్వినియోగం చేసినట్లు ఆధారాలు లభిస్తే, పాకిస్థాన్కు అందిస్తున్న సైనిక సహాయంపై సమీక్ష జరపాలి" అని ఆయన కోరారు. అంతే కాకుండా అంతర్జాతీయ మానవతా చట్టాలను ఉల్లంఘించిన ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు అమెరికా మద్దతు ఇవ్వాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని తారా చంద్ తన లేఖలో విజ్ఞప్తి చేశారు.



"అధ్యక్షా ప్రపంచంలో ఏ చిన్నారి ప్రాణమైనా ఎంత విలువైందో, బలోచ్ చిన్నారి ప్రాణం కూడా అంతే విలువైంది. సాక్ష్యాలను ముందుగానే నిర్ధారించాలని మేము అమెరికాను కోరడం లేదు. వాస్తవాలను నిగ్గు తేల్చి, పౌరులను రక్షించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే కోరుతున్నాం" అని పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ ఆరోపణలను పాకిస్థాన్ "మీడియా విభాగం ఇంటర్‌సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్పీఆర్) గట్టిగా ఖండించింది. ఇది వైమానిక దాడి కాదని, ఓ ఉగ్రవాదసంస్థకు చెందినవాహనంలో అమర్చిన శక్తిమంత మైన బాంబు అనుకోకుండా పేలిపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వివరణ ఇచ్చింది.

# పూర్వవైభవం కోసం తెరపైకి మళ్లీ పాతఫార్ములా

## బిఎస్‌పి అధినేత్రి వ్యూహాల్లో మార్పులు

**లక్నో, ఆగస్టు 19:** ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళితబ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు. ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్‌చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధిం చిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు. దీనికి తోడు, 2027 ఎన్నికల బరిలో నిలిపే బ్రాహ్మణులతో పాటు ఇతర అగ్రవర్ణాల అభ్యర్థులను బీఎస్పీ ఇప్పటి నుంచే ఖరారు చేయడం ప్రారంభించింది. తమ తాజా వ్యూహాలతో ప్రత్యర్థి పార్టీలలో కలవరం మొదలైందని మాయావతి వ్యాఖ్యానించారు.

# జార్ఖండ్‌లో నిరసనల ఆందోళన రెండునెలలు వాయిదా

## డిమాండ్లు పరిష్కరించనిపక్షంలో మరింత ఉధృతంచేస్తాం..

**రాంచి, ఆగస్టు 19:** జార్ఖండ్‌లో పరీక్షల వివాదం రాంచీ: టిడిపిఎల్‌కు సంబంధం ఉన్న 22 జెపిఎస్‌సి, జెఎస్ఎస్‌సి పరీక్షలను రద్దు చేస్తూ, మరో 23 పరీక్షలపై సిఐడీ దర్యాప్తునకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి నోటిఫికేషన్ జారీ చేసిన కొన్ని గంటల్లోనే పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ ఆందోళన చేస్తున్న జెపిఎస్‌సి,జెఎస్ఎస్‌సి రిఫార్మ్ మంచ్ తమ నిరసనను రెండు నెలల పాటు వాయిదా వేసింది.గత 26 రోజులుగా కొనసాగుతున్న ఆందోళనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మంచ్ బుధవారం ప్రకటించింది. తమ డిమాండ్లన్నింటినీ నెరవేర్చేందుకు ప్రభుత్వానికి రెండు నెలల సమయం ఇస్తున్నట్లు మంచ్ నేత రవీంద్ర పాస్వాన్ తెలిపారు.రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థులు మాట్లాడుతూ తమ పోరాటాన్ని, పరీక్షల సంస్కరణల డిమాండ్‌ను ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రభుత్వం గుర్తించాల్సి వచ్చిందన్నారు. పలు పరీక్షలను రద్దు చేయడం జార్ఖండ్ యువత 26 రోజులుగా సాగించినిత పోరాటం ఫలితమేనని పేర్కొన్నారు.రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వం తీసుకునే చర్యలను నిశితంగా పరిశీలిస్తామని మంచ్ తెలిపింది. ఈ వ్యవధిలో తమ డిమాండ్లన్నింటిపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత భారీ స్థాయిలో పునఃప్రారంభిస్తామని రవీంద్ర పాస్వాన్ హెచ్చరించారు.ప్రభుత్వం 22 పరీక్షలను రద్దు చేసిందని విద్యార్థులు తెలిపారు. తమడిమాండ్లన్నీ ఇంకా పూర్తిగా నెరవేరలేదని స్పష్టం చేశారు. పిజిటి, మున్సిపల్ సర్వీసెస్, ఎక్సైజ్ కానిస్టేబుల్, సెకండరీ స్కూల్ టీచర్ (మాధ్యమిక్ ఆచార్య) వంటి మరికొన్ని పరీక్షలను కూడా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ ఇంకా రద్దు చేయని పరీక్షలను కూడా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆందోళన సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దీపికా పాండే సింగ్, డాక్టర్ ఇర్ఫాన్ అన్సారీ నిరసన స్థలాన్ని సందర్శించారని విద్యార్థులు తెలిపారు. 'ఎగ్జామ్ మాఫియా'పై చర్యలు తీసుకుంటామని, పరీక్షల్లో అక్రమాలను నిర్మూలించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి ఇర్ఫాన్ అన్సారీ హామీ ఇచ్చి రెండు నెలల సమయం కోరినట్లు చెప్పారు.మంత్రి విజ్ఞప్తి, ప్రభుత్వం ఇప్పటికే పలు డిమాండ్లపై తీసుకున్న చర్యలను పరిగణనలోకి తీసుకుని ఆందోళనను రెండు నెలల పాటు నిలిపివేయాలని రిఫార్మ్ మంచ్ నిర్ణయించింది. ఈ వ్యవధిలో ప్రభుత్వం తమ డిమాండ్లన్నింటినీ నెరవేర్చాలని విద్యార్థులు కోరారు.రెండు నెలల తర్వాత కూడా ప్రభుత్వం తమ ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం లేదని, డిమాండ్లపై ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని భావిస్తే ఆందోళనను తిరిగి ప్రారంభిస్తామని హెచ్చరించారు.

# మధ్యాహ్నభోజనంలో ఉప్పుకు బదులు సర్ఫ్‌పౌడర్!

**పాట్నా, ఆగస్టు 19:** మధ్యాహ్న భోజనంలో ఉప్పునకు బదులు సర్ఫ్ పౌడర్‌ను వంటవాడు కలపడంతో ఆ భోజనం తిన్న తర్వాత 40మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బీహార్‌లోని నలంద జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం మధ్యాహ్నం పరాసిలోని మిడిల్ స్కూల్‌కు సోయాబీన్ రైస్‌తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ఒక ఎన్జీవో సంస్థ సరఫరా చేసింది. కొంతమంది విద్యార్థులు భోజనం చేసిన తర్వాత ఆహారంలో ఉప్పు తక్కువగా ఉన్నదని ఫిర్యాదు చేశారు. కిచెన్ రూమ్‌లో ఉప్పు, డిటర్జెంట్ పౌడర్ డబ్బాలు ఒకేచోట ఉండటంతో వంట వ్యక్తి పొరపాటుపడ్డాడు. సాల్ట్‌కు బదులుగా సర్ఫు పౌడర్‌ను ఆ ఆహారంలో కలిపాడు. ఆ భోజనం తిన్న తర్వాత 36మంది బాలికలు కళ్లు తిరుగుతున్నాయని చెప్పడంతో పాటు వాంతులు చేసుకున్నారు. స్కూల్‌లో ప్రాథమిక చికిత్స తర్వాత ఆ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నదని డాక్టర్లు తెలిపారు. మరోవైపు బీహార్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రవణ్ కుమార్ ఆ ఆసుపత్రిని సందర్శించారు. ప్రభావిత విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని మీడియాతో అన్నారు.

# ఇరాన్ పట్టు తప్పుతున్న హార్మూజ్!

**టెహ్రాన్, ఆగస్టు 19:** ప్రపంచ ఇంధన రవాణాకు గుండెకాయలా ఉన్న హార్మూజ్ జలసంధి ఇప్పుడు మరోసారి మూడు దేశాలకు కేంద్ర బిందువు అయింది. ఈ కీలక సముద్రమార్గంపై ఇరాన్ ఆధిపత్యం క్రమంగాతగ్గుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అమెరికా నౌకాదళం కొనసాగిస్తున్నదిగ్బంధం, ప్రత్యామ్నాయ మార్గాల్లో పెరుగుతున్న నౌకల రాకపోకలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి. దీంతో యుద్ధం మొదలైనతర్వాత తొలిసారిగా హార్మూజ్‌పై ఇరాన్ పట్టు బలహీనపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

**ట్రాఫిక్ దారి మారింది**

సముద్ర నౌకల కదలికలను పర్యవేక్షించే మెరైన్‌ట్రాఫిక్ గణాంకాల ప్రకారం గత వారం హార్మూజ్ జలసంధిని కనీసం 95 నౌకలు దాటాయి. అంతకుముందు వారంలో ఈ సంఖ్య 118గా ఉంది. అయితే నౌకలు ఎంచుకుంటున్న మార్గంలో కీలకమైన మార్పు కనిపించింది. గత రెండు వారాల్లో హార్మూజ్ దాటిన నౌకల్లో దాదాపు 80 శాతం ఒమన్ వైపు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నాయి. ఈ మార్గాన్ని ఐక్యరాజ్యసమితి అనుమతించింది. అయితే దీన్ని ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇరాన్ హెచ్చరికలను పట్టించుకోకుండా అమెరికా రక్షణపై నమ్మకంతో నౌకలు ఈ మార్గంలో సాగుతున్నాయి. ఇరాన్ సూచించిన మార్గాన్ని నౌకలు ఎంచుకోకపోవడంతో ఆ దేశానికి మరో దెబ్బ తగిలింది. జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలు చేసే అవకాశం తగ్గింది. మధ్యప్రాచ్య దేశాలు కూడా ఈ విధానాన్ని అంగీకరించేందుకు ఆసక్తి చూపడంలేదు. సౌదీ అరేబియా, కువైట్, యూఏఈ వంటి చమురు ఉత్పత్తి దేశాలు భారీ చమురునౌకలను హార్మూజ్ మీదుగా పంపిస్తున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్ దాటిన తర్వాత అక్కడి నుంచి ఇతర నౌకలకు చమురును బదిలీ చేస్తున్నాయి. ఇరాన్ దాడులను తప్పించుకునేందుకు కొన్ని భారీ నౌకలు తమ ట్రాన్స్‌పాండర్లను ఆపివేస్తున్నాయి. దీంతో వాటి కదలికలను సాధారణ ట్రాకింగ్ వ్యవ స్థలు కూడా గుర్తించలేకపోతున్నాయి. ఈ రహస్య రాకపోకలను డార్క్ షిప్పింగ్‌గా పిలుస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్మూజ్ జలసంధికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. జలసంధిలో ఉంచిన సముద్రపు మైన్లను తొలగించామని తెలిపారు. నౌకాదళ దిగ్బంధం కొనసాగుతోందని స్పష్టం చేశారు. హార్మూజ్ జలసంధి నుంచి సాధారణంగా ప్రపంచ చమురు, సహజ వాయువు రవాణాలో దాదాపు ఐదో వంతు సాగుతుంది.

# సంక్షిప్త వార్తలు

## పుస్తక రూపంలో సోనియా ఆత్మకథ..నవంబరు 10న విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ తన ఆత్మకథ(జీవిత చరిత్ర)ను పుస్తక రూపంలో పాఠకుల ముందుకు తీసుకొస్తున్నారు. బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్ పేరుతో ఈ పుస్తకం నవంబర్ 10న విడుదల కానున్నట్టు అంతర్జాతీయ ప్రచురణ సంస్థ ఆల్ఫ్రెడ్ ఏ.నాఫ్ (పెంగ్విన్ ర్యాండమ్ హౌస్) ప్రకటించింది. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జీవిత భాగస్వామిగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగానే సోనియాగాంధీ చాలా మందికి తెలుసు. చదువుకునే రోజుల్లో రాజీవ్‌తో ప్రేమాణం, పెళ్లి, భారత్‌కు రావడం, ఇలా తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలను ఈ పుస్తకం రూపంలో సోనియా పంచుకోబోతున్నారు.




## ఇమ్రాన్‌ను కలుసుకున్న సోదరీమణులు..

**రావల్పిండి, ఆగస్టు 19:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ రావల్పిండిలోని అడియాల జైలులో తన భార్య బుష్రా బీబీ, సోదరి నొరీన్ నియాజీలతో భేటీ అయ్యారు. పాక్ సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక ఆదేశాల మేరకు దాదాపు తొమ్మిది నెలల తర్వాత మొదటిసారి వీరిద్దరూ జైల్లో ఇమ్రాన్‌తో ములాఖత్ సందర్భంగా కలిశారు. పాకిస్థాన్ సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి కలిసేందుకు అనుమతినిస్తూ మంగళవారం ప్రభుత్వానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల నేపథ్యంలోనే జైలు అధికారులు ఈ భేటీకి ఏర్పాట్లు చేశారు.



## సిజెపి నిరసనలపై ఆదేశాలు వెనక్కి తీసుకున్న విజయ్ సర్కార్

**చెన్నై, ఆగస్టు 19:** తమిళనాడు సర్కారు యూటర్న్ తీసుకున్నది. ఆదేశాలు ఇచ్చి 24 గంటలు గడవకముందే వెనకడుగు వేసింది. ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు, యువత నిరసన ప్రదర్శనల్లో పాల్గొనరాదు అని మంగళవారం తమిళనాడు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సింథియా సెల్వి పి ఆ ఆదేశాలు జారీ చేశారు.ఆగస్టు 17వ తేదీన ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీల ప్రిన్సిపాళ్లకు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆందోళనల్లో పాల్గొనే విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ తన ఆదేశాల్లో పేర్కొన్నది.

## తమిళనాడు ఎమ్మెల్యేలకు కార్లు, నిర్వహణకోసం రూ.75 వేలు


**చెన్నై, ఆగస్టు 19:** తమిళనాడు సిఎం విజయ్ ఆ రాష్ట్ర ఎమ్మెల్యేలకు భారీ బొనాంజా ప్రకటించారు. ప్రతి ఎమ్మెల్యేకు ఓ కారు, పెట్రోల్ అలెవన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సిఎం చెప్పారు. తమిళనాడులో మొత్తం 234 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇప్పుడు వారందరికీ ప్రభుత్వం తరపున ఓ కారు అందనున్నది. దాని పెట్రోల్, మెయింటెనెన్స్ ఖర్చులు ప్రభుత్వమే ఇవ్వనున్నది. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యేలు నిత్యం ప్రయాణం చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వ వాహనం వల్ల పారదర్శక, అవినీతిలేని ప్రభుత్వాన్ని నడపవచ్చు అని అన్నారు.

## హోటల్‌లో అగ్నిప్రమాదం..చిన్నారిసహా 9 మంది మృతి

**కోల్‌కత్తా, ఆగస్టు 19:** కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఎసి పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీఆలపాటి

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్19(ప్రభాతవార్త):** మానవత్వమే ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్. తెనాలి నియోజకవర్గానికి చెందిన,కందలం ప్రసన్న వైద్య చికిత్స కోసం, తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో తెనాలి నియోజకవర్గానికి చెందిన చామర్తి క్రాంతి కిరణ్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,36,560/, కేతావత్ దేశ్యా నాయక్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.70,509/ ముఖ్యమంత్రి సహాయనిధి లెటర్ ఆఫ్ క్రెడిట్



నుంచి మొత్తం రూ. 2,07,069/ మంజూరైంది. ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి బుధవారం వారికి 2,07,069/ ల చెక్కులను శాసన మండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి, బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,పసుపులేటి త్రిమూర్తి,వసంతం అశోక వర్ధన,ఫణిదపు దుర్గ,అక్బర్,తవ్వా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాయ్ సూచనలతో సైబర్ మోసాల పై అవగాహనా సదస్సు

**తెనాలి ఆగస్ట్19(ప్రభాతవార్త):** తెనాలి ఎంటీడీవో ఆఫీస్ నందు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సీఏజీ మెంబెర్ శ్రీమతి బి.శారద ఆధ్వర్యంలో బుధవారం టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు మాట్లాడుతూ,పట్టణ పరిధిలో నెట్వర్క్ ఇష్యూస్ గురించి కంప్లైంట్స్ గురించి వినియోగదారులకు. తెలియజేశారు.తెనాలి వన్ టౌన్ సిఐ రాంబాబు వినియోగదారులకు సైబర్ క్రైమ్స్ గురించి జాగ్రత్తలు తెలియజేశారు. సైబర్ నేరగాలనుచ్చి



చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఏజి మెంబెర్ మాట్లాడుతూ టరీఫ్ అండ్ బిల్లింగ్ ఇన్ టెలికాం బ్రాడ్ కాస్టింగ్. సైబర్ క్రైమ్స్. గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో, తెనాలి టెలికామ్ డీఈ ఆకవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ, టెలికాం వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ యొక్క సేవల గురించి వివరించారు. బిఎస్ఎన్ఎల్, ఎస్డీఈ మదన్ మోహన్ మాట్లాడుతూ, వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. జెటీఓ అశోక్ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ట్రాయ్ వారు నిర్దేశించిన మార్గదర్శకాలు బుక్లెట్ ను ఆవిష్కరించారు. ఈ బుక్లెట్స్ ను టెలికాం వినియోగదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, ఏపిఎం జై శ్రీ మాట్లాడుతూ, మహిళలు సెల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తల గురించి తెలియజేశారు. అలాగే బ్యాంకులకు ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు మరియు స్పందన సేవా సంస్థ సభ్యులు,పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## పట్టణ పరిధిలో పర్యావరణం,పచ్చదనానికి ప్రాధాన్యం

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 19(ప్రభాతవార్త):** పట్టణ పరిధిలో పర్యావరణం,పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పేర్కొన్నారు.బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బుర్రిపాలెం రోడ్డు వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా "గో గ్రీన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు,ఎంహెచ్ఓ ముువ్వా ఏసుబాబు మరియు డాక్టర్ శారద పాల్గొని మొక్కలు నాటారు.పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యా



వరణాన్ని పరిరక్షించడం మరియు పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, పట్టణ ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సూచించారు.తెనాలి పట్టణాన్ని మరింత పచ్చగా, పరిశుభ్రంగా మరియు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి పర్యావరణహిత కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తామని అధికారులు తెలిపారు.

## 24న వెంకయ్యస్వామి ఆరాధనా మహోత్సవాలు

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** కట్టెంపూడి నాగేంద్రస్వామి దేవాలయం ఎదురు కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయి, భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి మందిరంలో ఈ నెల 24వ తేదీన భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆరాధనామహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కొల్లిపర సాంబశివరావు, పబ్బిశెట్టి త్రినాధగుప్తా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహోత్సవం సందర్భంగా ఉదయం 9గంటలకు పంచామృత అభిషేకాలు, 10గంటలకు హారతి, నైవేద్యం, తీర్థప్రసాద వినియోగం, భజన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెం: 9441065628, 9441033256 సంప్రదించాలని వారు కోరారు.

## పొదుపు చేసుకోండి..అధిక రుణాలు పొందండి : ఏపిఎం రమాదేవి


**కొల్లిపర,అగష్టు 19 ప్రభాతవార్త:** డ్వాక్రా మహిళలు పొదుపు ఎక్కువుగా చేసుకుంటే అధికంగా రుణాలు పొందే అవకాశం ఉందని డిఆర్డిఏ ఏపిఎం రమాదేవి అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో పొదుపు సంఘాల సభ్యులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి.. రికార్డులు పరిశీలించి.. రుణాలపై తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించు కోవాలన్నారు. పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు.నెల.. నెలా డ్వాక్రా మహిళలు సమావేశం ఏర్పాటు చేసుకోవటం మంచిదన్నారు.సమావేశంలో సీసీలు బుజ్జిబాబు,విజయకుమార్,ప్రమీలాదేవి,టి.మధు,ఎమ్ ఎస్ ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి


### -డిప్యూటి ఎంపీడీఓ దానయ్య

**కొల్లివర,అగష్టు 19 ప్రభాతవార్త:** సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటి ఎంపీడీఓ దానయ్య అన్నారు.బుధవారం మండలంలోని చివలూరు సచివాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులతో పత్తి పంటను కాపాడుకోవాలి

**ప్రత్తిపాడు, ఆగస్టు19, ప్రభాతవార్త :** బెట్ట పరిస్థితుల్లో యాజమాన్య పద్ధతులు, సమతుల్య పోషక వినియోగం ద్వారా పత్తి పంటను కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్.మోహనరావు తెలిపారు. గుంటూరు రూరల్ మండలంలోని పెదపలకలూరు, తురకపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పాల్గొని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ నీటి అవసరం కలిగిన ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ మాట్లాడుతూ..ప్రతి రైతు ఏపీఏ ఐఎంఎస్ 2.0 ఫార్మర్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఇన్స్టాల్ చేసుకోవాలని చెప్పారు. ఏపీ



రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పత్తి పంట బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నందున, రెండు శాతం యూరియా ద్రావణం లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ లేదా 191919 పిచికారీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు పంటకు అవసరమైన పోషకాలను అందించి, బెట్ట ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చన్నారు.కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు పొందాలని, పంట సాగు చేసిన ప్రతిరైతు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటల బీమా చేసుకున్న రైతులు కూడా తమ పంట వివరాలను ఈ క్రాఫ్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఎఫ్ఆర్ 11అంకెల ఫార్మర్ ఐడిని ఆర్.ఎస్.కె సిబ్బంది ద్వారా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఫార్మర్ ఐడి పొందని రైతులు వెంటనే తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ద్రవ జీవామృతం వినియోగం, పంటల ఆరోగ్యం మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : సిడిపిఓ లక్ష్మీదేవి

**కొల్లూరు, ఆగస్టు 19 (ప్రభాతవార్త) :** అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల పట్ల హెల్పర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అమృతలూరు ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మీదేవి అన్నారు. బుధవారం కొల్లూరు



మండల పరిషత్ కార్యాలయంలో అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని 5మండలాల అంగన్‌వాడీ హెల్పర్లకు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి హెల్పర్లకు అంగన్‌వాడీ కేంద్రంలోని విధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, టైం ప్రకారం కేంద్రాన్ని తీయాలన్నారు. పిల్లల కోసం ప్రతి ఇంటికి వెళ్ళి జాగ్రత్తగా తీసుకురావాలని, అదే విధంగా భోజనాన్ని పిల్లలకు సమయ ప్రకారం అందించాలన్నారు. కేంద్రం పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లలను చక్కగా ముస్తాబు చేయాలన్నారు. పిల్లలకి అందించే ఆహారాన్ని రుచికరంగా తయారు చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన వెలుగు ప్రకారం పిల్లలకు ఆహారాన్ని తయారు చేయాలన్నారు. లబ్ధిదారులతో మంచిగా ప్రవర్తించాలని, ప్రతిరోజు వంటగది పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, ఫజరున్నీసా, విజయలక్ష్మీ, శకుంతల, నాంచారమ్మ, కొల్లూరు, అమృతలూరు, భట్టిప్రోలు, చుండూరు, అంగన్‌వాడీ సహాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 19(ప్రభాతవార్త):** జై బీసీ అంటే నినాదం కాదని తెలుగుదేశం విధానమని పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో



బీసీలకు 34 రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ బీసీ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,శాసన మండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఫణిదపు దుర్గ మాట్లాడుతూ,మొదటి నుండి బీసీ లకు వెన్నుదన్నుగా ఉంది తెలుగుదేశంపార్టీ అని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలిపారు.రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ,గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఉన్న 27 శాతం నుండి 24 శాతానికి కుదించి కపట నాటకం ఆడిందని గుర్తు చేశారు.రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి పరుచూరి రమ్య మాట్లాడుతూ, మొన్నటికి మొన్న మహిళా రిజర్వేషన్ పెంచి మహిళల మన్నలను పొందిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు బీసీల పక్షమే కూటమి అని నిరూపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, వసంతం అశోక వర్ధన,పసుపులేటి త్రిమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గిరి గణేష్,సీనియర్ నాయకులు తాడిబోయిన శ్రీనివాసరావు,దివి అనిత, మైత్రా శ్రీరామ మూర్తి,జయరాం, అన్నం పిన్నారావు,బ్రహ్మేశ్వర రావు, చాట్రగడ్డ ఆంజనేయులు,పోతురాజు, సుభాని,కృవేన,మునగ నరసింహ ,శ్రీరాం సుభాష్ బాబు,దివి సత్యనారయణ, హైమారావు, రాజేష్, భాగ్యరాజు,దేవినేని రమాదేవి, చైతన్య, మహేష్,పినపాటి రవీంద్ర(ఏఎన్ఆర్),ఎన్టీఆర్ జగన్ , షావుల్ సయ్యద్, ఉలసి పూర్ణ, షబ్బీర్, పాల్గొన్నారు.

## విశ్రాంత జడ్పీ సూపరింటెండెంట్ కాజ నారాయణరావుకు సత్కారం

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 19(ప్రభాతవార్త):** సీనియర్ సిటిజన్ , గుంటూరు జిల్లా పరిషత్ విశ్రాంత సూపరింటెండెంట్ కాజ నారాయణరావు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణరావును పద్మశాలి ఉద్యోగుల సంఘం తరఫున బుధవారం ఘనంగా సత్కరించారు. రామలింగేశ్వరపేటలోని పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జవిఎస్ రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి కాజ నారాయణరావు ను దుశ్శాలువ తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగిగా ఉన్న నారాయణరావు అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనటం సంతోషకరమని అన్నారు. 72 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారాయణ రావు ను వారి వివాహ మహోత్సవ రోజున సత్కరించుకోవడం ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో తెనాలి పద్మశాలి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు తిరువీధుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అందెబాలచంద్రమోళి, ప్రధాన కార్యదర్శి బిట్రా వెంకట సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి పడవల శివయ్య, ఆరికాటి బాలసుబ్రమణ్యం, కందుల శ్రీనివాసరావు, మాచర్ల శివ నాగప్రసాద్, కౌతరపు శ్రీనివాసరావు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుడు అరెస్ట్

**తెనాలి ఆగస్ట్ 19(ప్రభాతవార్త):** తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాగ్గడిగుంటపాలెం గ్రామం, ఐటిఐ కాలేజీ వద్ద నివాసముంటున్న వివాహిత మహిళ (34) అనే ఆమెకు సోషల్ మీడియా ద్వారా పరిచయం అయి, ఆమెకు మాయమాటలు చెప్పి, నమ్మించి లోపరుచుకొని ఆమె వద్ద నుండి డబ్బులు , బంగారం ఆభరణాలు తీసుకుని ఆమెను ఆర్థిక, మానసికగా, శారీరకంగా వేధింపులు గురిచేయగా, ఆమె ఆగస్ట్ 11తేదీ సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా,ఈ కేసు లో బాధితురాలి భర్త నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,షేక్ బాజీ(30) చందోలు మండ్నల, బాపట్ల జిల్లా, మరియు నాగార్జున రాయచోటి కడప, అనే ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, దర్యాప్తు భాగంలో బుధవారం షేక్ బాజీ ని పెదరావూరు జంక్షన్ లో అరెస్టు చేసి తెనాలి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, నిందితునికి 14 రోజులు రిమాండ్ విధించగా గుంటూరు జిల్లా జైలుకి తరలించామని,తెనాలి గ్రామీణ పోలీసులు తెలిపారు.



## బీసీలకు 34 రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

### -ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్

**తెనాలి ఆగస్ట్ 19(ప్రభాతవార్త):** బీసీ రిజర్వేషన్ల పై పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు కై చంద్రబాబు కృషి చేయాలని,ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.స్థానికసంస్థల ఎన్నికలలో బీసీ లకు 34 రిజర్వేషన్ లు అమలు రిజర్వేషన్లు అమలుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీ పై ఒత్తిడి తేవాలన్నారు, గతంలో ఏపీ రాష్ట్ర శాసన సభ చట్ట సభలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ ల 34 రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటు లో ప్రవేశ పెట్టేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో బీసీ వర్గానికి చెందిన కేంద్ర, రాష్ట్ర బీసీ మంత్రులు, భాగస్వామ్య పార్టీల ఎం ఎల్ ఏ లు, ఓబీసీ సంఘాల



చేయాలనీ ఏపీ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవటం హర్షణీయమని,వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని గంగానమ్మ పేటలో ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముంగమూరి హైమారావు కార్యాలయం లో జరిగిన విలేకరుల వరప్రసాద్ యాదవ్ పాల్గొని మాట్లాడారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయం తీసుకోవటం, చట్ట సవరణ కు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుక్నున్న దుకు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ నాయకత్వానికి వరప్రసాద్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు . 34 రిజర్వేషన్ ల అమలు పై బీసీ వర్గాల లోని ఆందోళనను గుర్తించి స్థానిక సంస్థల, చట్ట సభల్లో 34 బీసీ ప్రతినిధి బృందం ను ప్రధాని వద్దకు పంపాలని వరప్రసాద్ యాదవ్ సీఎం చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు.ఈ విలేఖర్ల సమావేశంలో ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉరటీ అశోక్ కుమార్, వేమూరు నియోజక వర్గ నాయకులు షేక్ ఖాసిం, గుంటూరు జిల్లా నాయకులు పులివర్తి సుధీర్ ,వేముల రాజేష్, మైలా మహేష్ యాదవ్,దానబోయిన రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఎం ఎల్ సి అభ్యర్థుల ఎంపికలో రాజకీయ సమానత్వం ను, సామాజిక న్యాయం ను ప్రతిబింభించిదని వరప్రసాద్ యాదవ్ తెలిపారు. ఎం ఎల్ సి లు గా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవి లను ఎంపిక చేయటం పట్ల యువజన సంఘం నాయకులు హైమారావ్,అశోక్,ఖాసీం సుధీర్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంపు అభినందనీయం

### నాయీబ్రాహ్మణ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు.

**తెనాలి ఆగస్ట్ 19(ప్రభాతవార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు రిజర్వేషన్లు 34 పెంపు చారిత్రాత్మక నిర్ణయమని,ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంపు చేయటం చారిత్రాత్మక నిర్ణయం అని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం 2019లో బీసీ రిజర్వేషన్స్ 24 శాతానికి తగ్గించటం ద్వారా అప్పట్లో 16,800 మంది బీసీలకు అన్యాయం జరిగిందని వాపోయారు 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవో నంబరు 76 తీసుకొచ్చి బీసీలను అన్యాయం చేసిందని అన్నారు. 559, 560 జీవోల ద్వారా బీసీ రిజర్వేషన్లను ఏకపక్షంగా 34 శాతం నుండి 24.15 శాతానికి తగ్గించిన ఘనత గత పాలకులది అని పేర్కొన్నారు.బీసీలకు రాజకీయ చైతన్యం తెచ్చిన స్ఫూర్తి దాత ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు 1994లో బీసీలకు 34 రిజర్వేషన్స్ అమలు చేశారన్నారు. వైకాపా ప్రభుత్వ నిర్ణయాలతో కోల్పోయిన 16800 మంది పదవులు తిరిగి పొందేందుకు బీసీలకు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 , పట్టణ స్థానిక ఎన్నికల్లో 33.33 రిజర్వేషన్స్ కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభలో ప్రకటించడం స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని తాటికొండ నరసింహారావు తెలిపారు.అదేవిధంగా,గుంటూరు జిల్లా నాయీబ్రాహ్మణ జేఏసీ అధ్యక్షులు కొందూరు అంకమ్మరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి మార్టూరు వీరరాఘవులు, సౌందర్య శాలల సంక్షేమ విభాగం గుంటూరు అర్బన్ కమిటీ అధ్యక్షులు గంగాధర భాస్కర్ రావు ,కార్యదర్శి ఎన్ రవీంద్రమణి, ఆర్గనైజర్స్ అద్దంకి రవి, కే బత్తేశ్వరరావు తదితరులు, బీసీ లకు రిజర్వేషన్ పెంపుపై కూటమిప్రభుత్వ నిర్ణయం అభినందనీయమన్నారు.



## తెనాలి మండల గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తెనాలి ఆగస్ట్ 19,(ప్రభాతవార్త):** తెనాలి రూరల్ మండలం కొలకలూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అధికారులు తెలిపారు. కొలకలూరు 33/11 కె.వి. సబ్ స్టేషన్ పరిధిలో గల లైన్ మరమత్తులు, లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించు పనులు జరుగుతున్న కారణముగా తెనాలి రూరల్ మండలంలోని ఖాజీపేట, గుడివాడ వ్యవసాయ విద్యుత్ మరియు అనమర్లపూడి, తకెళ్ళమూడి గ్రామములకు గృహ విద్యుత్ మరియు వ్యవసాయ విద్యుత్ నిలుపుదల చేయుచున్నామని, గురువారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యానం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని, ఎ.పి.సి.పి.డి.సి.యల్, తెనాలి రూరల్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ. విశ్వనాదం ఒక ప్రకటనలో తెలిపారు.


## విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ

**తెనాలి ఆగస్ట్ 19,(ప్రభాతవార్త):** తెనాలి మండలం సంఘం జాగర్లమూడి గ్రామంలోని ఎస్టీ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెనాలి మండల తహసీల్దార్ కెవి. గోపాలకృష్ణ ప్రత్యేక చొరవతో తయారు చేయించిన నూతన దుస్తులను బుధవారం పాఠశాల విద్యార్థులకు అందజేశారు. వివిధ సందర్భాల్లో తహసిల్దార్ గోపాలకృష్ణ తనకు వచ్చిన శాలువాలను,అలాగే నూతన వస్త్రాలు ఎస్టీ పాఠశాలలోని 33మంది విద్యార్థులకు కుట్టించి బుధవారం మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ సమక్షంలో చిన్నారులకు అందజేశారు. అనంతరం తహసిల్దార్ కెవి. గోపాలకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించటానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.



## ఘనంగా సి.కే కళాశాల వ్యవస్థాపకులు చింతక్రింది కనకయ్య వర్ధంతి వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** సి కె కళాశాల వ్యవస్థాపకులు చింతక్రింది కనకయ్య వర్ధంతి కార్యక్రమం బుధవారం ఉదయం సీకే జూనియర్ కళాశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గంజి చిరంజీవి పాల్గొని ఆయన అగ్రహానికి పూలమాలవేశం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ సి కె హైస్కూల్ పాఠశాలను స్థాపించి ఎంతోమంది పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దిన చింత క్రింది కనకయ్య కు ఈ సందర్భంగా హృదయపూర్వక నివాళి అర్పిస్తున్న అని తెలిపారు. ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది పేదల జీవితాలలో చదువు అనే ఆయుధంతో వెలుగులు నింపారని అన్నారు...ఈ కార్యక్రమంలో సీకే కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ గంజి చిరంజీవి, డిగ్రీ కళాశాల అధ్యక్షులు ఇసునూరి చంద్రమోహన్, డిగ్రీ కళాశాల డీన్ దామర్ల వెంకట నరసింహం, సీకే గర్ల్స్ హైస్కూల్ అధ్యక్షులు చింతక్రింది కళ్యాణ్ కుమార్, కళాశాల కమిటీ మెంబర్స్ గోలి రామోహన రావు, ప్రగడ నరసింహామూర్తి, దామర్ల కుబేరస్వామి, సీకే కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ పావని, లెక్చరర్స్, స్కూల్ఇంచార్జ్ ఏవీఎస్ వరలక్ష్మి, గర్ల్స్ హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ గీతా కిరణ్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## స్టార్ క్యాంపైన్ వంగవీటి రాధాబాబుకు ఎమ్మెల్సీ కోటాలో మొండిచేయిపట్ల తీవ్ర ఆక్షేపణ

**ఎ కొండూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గత సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని విజయవాడకు చెందిన స్వర్గీయ విఎం రంగా తనయుడు వంగవీటి రాధాబాబును టిడిపి హై కమాండ్ స్టార్ క్యాంపైన్‌గా నియమించి గత వైసిపి అరాచక విధ్వంస పాలనను అంతమొందించటానికి కాపులనే కాకుండా ఎస్సీ ఎస్టీ బిసి ముస్లీం మైనార్టీ వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి టిడిపి కూటమి అధికారంలోకి రావడానికి రాత్రింబవళ్లు రాధాబాయి పడ్డ కష్టం శ్రమ సేవను అధికారంలోకి వచ్చిన టిడిపి హై కమాండ్ గుర్తించకపోవడం పట్ల విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వివిధ వర్గాల ప్రజలు హై కమాండ్ నిర్ణయాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. రాధాబాబుకు ఎమ్మెల్సీ దక్కుతుందని తావు ఆశించామని తీరా హై కమాండ్ మొండిచేయి చూపడం దుర్మార్గమని తద్వారా స్థానిక సంస్థల్లో టిడిపి కూటమి తీవ్ర ప్రజా వ్యతిరేకతకు గురికావాల్సి వస్తుందని పై వర్గాల ప్రజలు హై కమాండ్‌ను హెచ్చరించారు.

## జిల్లా వాలీబాల్ జట్టుకు లూథరన్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక

**నరసరావుపేట టౌన్ , ఆగస్టు 19 ప్రభాతవార్త :** తిరుపతిలో ఈ నెల 23న నిర్వహించనున్న అరావతి ఛాంపియన్‌షిప్ వాలీబాల్ పోటీల్లో పాల్గొనే పల్నాడు జిల్లా వాలీబాల్ జట్టుకు నరసరావుపేట లూథరన్ హైస్కూల్ విద్యార్థి కోనంకి అశోక్ ఎంపికయ్యాడు. విద్యార్థి అభినందన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.ఎస్. పద్మలత అధ్యక్షత వహించారు.జిల్లా జట్టుకు



ఎంపికైన కోనంకి అశోక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తనయుడు డాక్టర్ ఆదిత్య బాబు అభినందించారు. ప్రతిభ గలిగిన ఇటువంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు త వంతుగా సహకారం అందిస్తామని డాక్టర్ ఆదిత్య తెలియజేశారు. అక్షర హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాంప్రసాద్ ఘనంగా అశోక్ ని సత్కరించి అభినందించారు. క్రీడా రంగంలో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్క్రమంలో లూథరన్ హైస్కూల్ పీఈటీ కొండమూడి ప్రీత్ కుమార్, కరస్పాండెంట్ జంగాల సవీనా తదితరులు పాల్గొని అశోక్‌ను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థి జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## బ్యాంకర్లతో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు భేటీ

**నకరికల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వివిధ బ్యాంకర్లతో బుధవారం సమావేశయ్యారు. నియోజకవర్గంలో బ్యాంకింగ్ సేవలు, రైతులు, ప్రజలకు



అందుతున్న రుణ సదుపాయాలు, ప్రభుత్వ పథకాల అమలుపై బ్యాంకర్లతో చర్చించారు.ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, యువతకు అవసరమైన రుణాలు త్వరితగతిన మంజూరయ్యేలా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు.

## క్షబీసీలకు 34 శాతం రిజర్వేషన్ బిల్లుపై వార్షం

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త ::** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నిర్వహిస్తున్న "రెండేళ్లనమ్మకం–అభివృద్ధి–సంక్షేమం" డోర్‌టు డోర్ కార్యక్రమం బుధవారం నరసరావుపేట పట్టణంలోని 17వ వార్డులో వరవకట్ట మసీదు వద్ద జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు,



టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ జాన్ సైదా తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అనంతరం చట్టసభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలకు చేరువవుతోందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం కీలక నిర్ణయమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీ బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రాధాన్యత కల్పిస్తూ వస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. కార్యమంలో టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ జాన్ సైదా, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయ గుప్తా, రాష్ట్ర బులేని మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, షేక్ మాబు, కొట్ట కిరణ్, క్రాంతి కుమార్ తదితరులకు ఎమ్మెల్యే అరవిందబాబు ధన్యవాదాలు తెలిపారు.

## ఆక్వాకల్చర్‌లో సాయి వంశీకి పీహెచ్‌డి ప్రదానం

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్19, ప్రభాతవార్త:** ఏఎన్‌యులోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగంలో ఆచార్య కె.సుమంత్ కుమార్ పరిశోధన పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు రట్టి సాయి వంశీకి పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి.సుధాకర్ తెలిపారు. సాయివంశీ రొయ్యల సాగులో స్థిరమైన ఉత్పాదకతకు బెటర్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్‌పై పీహెచ్‌డి గ్రంథం సమర్పించారు.



## విచారణకు రావాలని వస్తున్న నోటీసులతో ఓటర్ల ఆందోళన

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 19,ప్రభాతవార్త :** సర్ పేరుతో జరుగుతున్న ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమం అస్తవ్యస్తంగా కొనసాగుతుందని ఇప్పుడు కొత్తగా వేలాది మందికి తమ ఓటుహక్కు గురించి వస్తున్న నోటీసులు,ఫోన్లతో ఆందోళన చెందుతున్నారని అసంబద్ధమైన వివరాలు అడుగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.80సంవత్సరాలు,ఆపైబడిన వారిని కూడా సచివాలయాలకు రమ్మని పదేపదే ఫోన్లు చేస్తూ బూత్ లెవల్ ఆఫీసర్లు సమస్యలు సృష్టిస్తున్నారని 2002 ఓటర్ల జాబితాల్లో చిన్నచిన్న తప్పులు,అక్షర తప్పులుంటే వారందరికీ నోటీసులు జారీ చేస్తున్నారని దీంతో చాలామంది మాకు ఓటువద్దు మేం తిరగలేమని సమాధానాలు చెబుతున్న పరిస్థితి ఉందని అవగాహన సంస్థ పేర్కొంది.

## చెన్నారెడ్డి రచించిన వివేకమందిరం నవల ఆవిష్కరణ

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్19, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ఆంగ్ల విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి రచించిన నాల్గవ నవల వివేక మందిరం నవలను వీసి ఆచార్య కె.గంగాధరరావు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెన్నారెడ్డి నవలలపై ఆంధ్రా యూనివర్సిటీ, నాగార్జున యూనివర్సిటీలలో పరిశోధకులు పీహెచ్‌డిలు చేయడం గర్వకారణమన్నారు. వివిధ సంఘటనలు ముఖ్యంగా విద్యాలయాలలో జరిగే సంఘటనలతో రాస్తున్న చెన్నారెడ్డి నవలలు మంరింత ప్రాచుర్యం



పొందాలని ఆకాంక్షించారు. రెక్టార్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ చెన్నారెడ్డి నవలలో కొత్తదనం ఉంటుందని, యువతకు, భావి రచయితలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మాజీ రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ ఆచార్య గంగప్ప వంటి రచయితలు మన క్యాంపస్ నుంచి రావాలని, చెన్నారెడ్డి రచనలు మంచి సంఘటనలతో వస్తున్నాయని అభినందించారు. రచయిత చెన్నారెడ్డి మాట్లాడుతూ అందరి ప్రోత్సాహంతో మరిన్ని రచనలు తీసుకువస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సింహాచలం, డీన్ రవికుమార్, సిడిఇ పరీక్షల కోఆర్డినేటర్ రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

**గుంటూరు విద్య ఆగస్టు 19 ప్రభాతవార్త :** గృహిణుల నిస్వార్థ సేవలను, కుటుంబ నిర్మాణంలో వారి కీలక పాత్రను వెళ్ళ వేళల కొనియాడ దగినవని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్ శరత్ వర్మ అన్నారు. స్థానిక జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గుర్తించేందుకు సంస్థ "ఘనం సోచ్" పేరుతో కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. జీతం, నెలవారీ ఆదాయం వంటి సంప్రదాయ కొలమానాలతో గృహిణుల కృషిని అంచనా వేయలేమని ఈ ప్రచారం చాటిచెబుతోంది. మహిళలు ప్రతిరోజూ కుటుంబాన్ని చూసుకోవడం, ఇంటిని నిర్వహించడం, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం వంటి బాధ్యతలను నిర్వర్తించే మహిళల శ్రమ తరచూ గుర్తింపునకు నోచుకోదని సంస్థ పేర్కొంది. కుటుంబంలో నిజమైన విలువను సృష్టించేది ఏమిటనే అంశాన్ని ఆలోచింపజేసేలా ప్రచార కథనాన్ని రూపొందించింది అని పేర్కొన్నారు."ఘనం సోచ్ సహజ కొనసాగింపని, గృహిణుల నిశ్శబ్ద శక్తిని గుర్తించి గౌరవించడమే ప్రచారం ఉద్దేశమని పేర్కొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో హెపటైటిస్ పై అవగాహనా సదస్సు

**గుంటూరు విద్య ఆగస్టు 19 ప్రభాతవార్త** హిందూ ఫార్మసీ కళాశాలలో హెపటైటిస్ పై అవగాహనా సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి.నాగభూషణం తెలిపారు.ఈ కార్యక్రమానికి గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ నీరెన్ రావెల గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి హెపటైటిస్ వ్యాధి వివిధ రకాల వైరస్ ద్వారా సంక్రమించే వాటిని హెపటైటిస్ ఏ ,బి ,సి ,డి ,ఈ అని గుర్తించారని వాటిలో హెపటైటిస్ బి వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, వ్యాధి సోకడానికి గల కారణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నివారణోపాయాలు, చికిత్స విధానం పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. 2014 వ సంవత్సరం



తరువాత పుట్టిన వారికి మొదటి రోజే బీసీజ్ తో పాటు హెపటైటిస్ బి వాక్సిన్ వేయించుకోవాలని అన్నారు.ఫార్మాడీ డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య గారు మాట్లాడుతూ హైదరాబాద్ లోని శాంత బయోటెక్ వారు హెపటైటిస్ బి తయారు చేయటం ప్రారంభించిన తరువాత రిటైల్ ప్రైస్ అంతకు ముందు ఒక డోస్ వెయ్యి రూపాయలు ఉండేదని, ప్రస్తుతం వంద రూపాయలకే లభిస్తున్నదని తెలియజేశారు.యూనివర్సల్ ఇమ్యు నైజేషన్ సందర్భంగా ప్రభుత్వ రంగ హాస్పిటల్స్ లో హెపటైటిస్ బి వాక్సిన్ ను ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఫార్మసి విద్యార్థులు హెపటైటిస్ వ్యాధి పై అవగాహన పెంచుకోవాలని, హెపటైటిస్ బి వాక్సిన్ తీసుకొని కాలేయ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జూపూడి రంగరాజు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు ముఖ్య అతిథికి తమ అభినందనలు తెలియ చేస్తూ శాలువా మరియు మెమెంటో తో ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మాడి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య , ఫార్మసి ప్రాక్టీసు డిపార్టుమెంటు హెచ్.ఒ.డి. డాక్టర్ ఎన్. హేమకుమారి మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్తమాన భారత రాజకీయాల్లో వినూత్న సంచలనాన్ని సృష్టించిన జెన్-జీ ఉద్యమం

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 18,ప్రభాతవార్త :** వర్తమాన భారత రాజకీయాల్లో ఒక వినూత్న సంచలనాన్ని సృష్టించిన జెన్–జీ ఉద్యమం భారతీయ యువత మానసిక అలజడిని ప్రతిబింబించిందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అన్నారు.కార్యక్రమానికి అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీక్ లకు వ్యతిరేకంగా జరిగిన సిజేపి ఉద్యమం యువతలో గూడుకట్టుకున్న అసంతృప్తి,ఆగ్రహాన్ని సంపూర్ణంగా వ్యక్తంచేసేందుకు ఒక వేదిక అయిందన్నారు.సిజేపి ప్రారంభించిన అభిజిత్ దీప్కే యువతలో పోరాట జ్వాలను రగిలించాడని,అధికారాన్ని ప్రశ్నించే యువశక్తికి ప్రతీకగా నిలిచాడన్నారు.అయితే ఈ సంఘటిత యువత ఉద్యమ లక్ష్యాలు నీరుకారిపోకుండా చూడాల్సిన అవసరం మేధావి వర్గం పై ఉందన్నారు.సర్ ప్రక్రియ గురించి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్‌ని తన కనుకూలురుతో నింపుకున్న బిజేపి ప్రతిపక్ష రహిత భారతాన్ని సాధించాలను కుంటుందన్నారు.2019నుంచి అన్ని చోట్లా జరిగిన ఎన్నికల్లో అక్రమాలే జరుగుతున్నాయని ప్రజాభిప్రాయానికి సంబంధం లేకుండా ఎన్నికల ఫలితాలు వస్తున్నాయని,ప్రతిఘటన లేకుండా పోయిందన్నారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులు దయాసాగర్,సింగరయ్య,చంద్రశేఖర్,తదితరులు ప్రసంగించారు.

## బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఒక చారిత్రాత్మక నిర్ణయం

### ఎమ్మెల్యే రామాంజనేయులు

**ప్రత్తిపాడు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఒక చారిత్రాత్మక నిర్ణయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో బీసీలకు స్థానిక



సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత ఒక చారిత్రాత్మక ముందడుగని, ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తూ, రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం, మున్సిపాలిటీల్లో 33.33 శాతం బీసీ రిజర్వేషన్ల అమలతో ప్రజాస్వామ్య పాలనలో బీసీల భాగస్వామ్యం మరింత పెరగనుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే సంక్షేమ రాజకీయ ప్రాతినిధ్యనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, అన్న స్వర్గీయ ఎన్టీఆర్ నాయకత్వంలో బీసీలకు రాజకీయాధికారంలో సముచిత స్థానం లభించిందని పేర్కొన్నారు. ఆస్ఫూర్తిని కొనసాగిస్తూ ముఖ్యమంత్రి బీసీల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలియజేశారు. అంతేకాకుండా కులవృత్తులు, చేతివృత్తులకు ప్రోత్సాహం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యాపార అవకాశాలు, వసతి గృహాల్లో మౌలిక వసతుల పెరుగుదలతో పాటు బీసీ యువత ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని వెల్లడించారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కేవలం ఒక ఎన్నికల హామీ కాదని, బీసీలకు రాజకీయంగా సాధికారత కల్పించాలనే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బీసీలకు న్యాయం, అవకాశం, అధికారం అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టంచేశారు.కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్.జె.సి. ఇంజినీరింగ్ కళాశాలఏ.ఐ.సీ.టీ. ఈ-ఐడియా ల్యాబ్‌ను సందర్శించిన గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థులు

**గుంటూరు విద్య ఆగస్టు 19 ప్రభాతవార్త :** పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నార్థానిక చౌడవరం ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.ఐ.సీ.టీ.ఈఐడియా ల్యాబ్, పరిశోధనా కేంద్రాన్ని గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక ఆలోచనను (్ల) ఆచరణాత్మక ప్రోటోటైప్‌గా, అనంతరం వినియోగదారులకు ఉపయోగపడే ఉత్పత్తిగా (శ్ప్పు్ల్ల) రూపొందించే వరకు జరిగే వివిధ దశలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఐడియా ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న రోబోటిక్ టెక్నాలజీ, ఇండస్ట్రీ–4.0, ఐఓటీ (్నగి), స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిక్స్, ఈవీ (నిజు) టెక్నాలజీ, 3డీ ప్రింటింగ్, 3డీ స్కానింగ్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వివరించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం పుస్తకాల్లో చదవడం మాత్రమే కాకుండా, ప్రయోగాత్మకంగా పరిశీలించడం ద్వారా తమలో కొత్త ఆలోచనలు, సమస్యలను పరిష్కరించాలనే ఆసక్తి, ఆవిష్కరణాత్మక స్ఫూర్తి పెరిగిందని విద్యార్థులు తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో నేటి విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన"వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" సంకల్పాన్ని సాకారం చేసే దిశగా విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి, పారిశ్రామిక ఆలోచనల వైపు అడుగులు వేయాలని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, డా.కె.చంద్రశేఖర్, డా. కె.స్వర్ణశ్రీ తదితరులు కలరు.



## బీసీలకు గుర్తింపు, గౌరవం తెచ్చింది టీడీపీ : నాగోతు సౌరయ్య

**నకరికల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతలో చారిత్రాత్మక అడుగు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ నాగోతు సౌరయ్య పేర్కొన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.13 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు.బీసీలకు రాజకీయంగా గుర్తింపు, గౌరవం కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని సౌరయ్య అన్నారు. ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాది వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ బీసీలకు మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు.టీడీపీకి బీసీలు కేవలం ఓటు బ్యాంకు కాదని, పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వెన్నెముక అని పేర్కొన్నారు. బీసీ కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా ఎదిగి ప్రజాసేవ చేసేలా తాజా నిర్ణయం మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి బీసీల తరఫున నాగోతు సౌరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కెఎల్‌యులో మొదటి సంవత్సరం నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహనా సదస్సు

**తాడేపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త.** వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్శిటీ గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో 2026–27 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ, బీబీఏ, బీ.ఎస్సీ యానిమేషన్ , గేమింగ్ ప్రోగ్రామ్‌లలో నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహనా సదస్సును (ఓరియంటేషన్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్యాంపస్‌లోని అభ్యాస వాతావరణం, అవకాశాలు, పరిశ్రమ ఆధారిత పర్యావరణ వ్యవస్థను పరిచయం చేస్తూ, వారి కొత్త విద్యా ప్రయాణం గురించి యూనివర్శిటీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెఎల్ ఇ ఎఫ్ ఉపాధ్యక్షురాలు కోనేరు నిఖిల గారు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్ధులను, తల్లి దండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యను జిజ్ఞాస, బాధ్యత మరియు నిరంతరం నేర్చుకోవాలనే తపనతో అభ్యసించాలని విద్యార్ధులను ప్రోత్సహించారు. నిరంతరం మారుతున్న ప్రపంచంలో విజయం సాధించడానికి నాయకత్వ లక్షణాలు, సమాజంపై విస్తృత అవగాహనతో పాటు జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి నొక్కి చెప్పారు.

వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ మాట్లాడుతూ క్యాంపస్ జీవిత ప్రారంభం అనేది కొత్త ఆలోచనలు, అనుభవాలు మరియు అవకాశాలకు ద్వారాలు తెరిచే ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. విద్యాభ్యాసంతో పాటు నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక అనుభవం, సృజనాత్మకత మరియు నాయకత్వ అభివృద్ధి ఉండే వాతావరణాన్ని విద్యార్థులకు అందించడమే తమ ప్రయత్నమని తెలిపారు. ప్రతి విద్యార్థి తరగతి గదికి మించిన అవకాశాలను అన్వేషించాలని, జిజ్ఞాసతో ఉండాలని, సమాజానికి అర్థవంతమైన సేవ చేయడానికి అవసరమైన జ్ఞానం, ఆత్మవిశ్వాసం మరియు విలువలను పెంపొందించుకోవడానికి ఈ కీలకమైన సంవత్సరాలను ఉపయోగించుకోవాలని నేను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త ఆకాంక్షలతో, ముందున్న అవకాశాలపై మరింత అవగాహనతో తమ ప్రయాణాన్ని ప్రారంభించిన కొత్త బ్యాచ్‌తో, ఓరియంటేషన్ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విద్యార్థులను విజయవంతమైన కెరీర్‌లకే కాకుండా, బాధ్యతాయుతమైన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నాయకులుగా ఎదిగేలా తీర్చిదిద్దే ఒక చైతన్యవంతమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి క్యాంపస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కెఐ.పవన్ కుమార్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాస రావు, ఎంహెచ్‌ఎస్ మరియు ఐర్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, అకడమిక్స్ అడిషనల్ డీన్ డాక్టర్ హరికిరణ్ వేగే, హెచ్ ఆర్ డీన్ డాక్టర్ వి.శ్రీకాంత్ లు పాల్గొని విద్యార్థులకు విద్యా సంస్కృతిని, అందుబాటులో ఉన్న అవకాశాలను పరిచయం చేయడంతో పాటు, అనుభవపూర్వక అభ్యాసం, పరిశ్రమలతో సంభాషణలు, ఆవిష్కరణలు మరియు సహ పాఠ్య కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించారు. సృజనాత్మకత, సహకారం మరియు వ్యవస్థాపక దృక్పథాన్ని పెంపొందించుకుంటూనే, బలమైన వృత్తిపరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి తమ విశ్వవిద్యాలయ సంవత్సరాలను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని వక్తలు విద్యార్థులను కోరారు.

## అభినవ జానకి బెల్లంకొండ భారతి

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** నిన్న అనగా మంగళవారం విజయవాడలోని కౌతాపూర్ణ కళావేదికలో సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ మరియు డ్రీమ్ ఆడియో నిర్వహించిన స్వర్గీయ ఎస్ జానకమ్మ స్వర నివాళి ఆకాశం ఏనాటిదో అనే శీర్షికతో ఏర్పాటు చేయడం జరిగింది ప్రముఖ గాయని బెల్లంకొండ భారతి కు ఘన సన్మానం అభినవ జానకి అనే బిరుదుతో సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా అనేక కళా సంస్థల అధినేతలు భారతిని పూలమాలలతో దృశ్యాలువలతో సత్కరించడం జరిగింది . సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ అధినేత బి.ఆర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాలలో 50 సాంస్కృతిక కళా సంస్థలు నిర్వహించిన రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పాటల పోటీలలో ప్రథమ స్థానాలు పొందిన గాయని బెల్లంకొండ భారతీయని కొనియాడారు డ్రీమ్ ఆడియో అధినేత చావా నరసింహారావు మాట్లాడుతూ జానకమ్మ స్వరంతో అంతే స్థాయిలో నీ లీల పాడెద దేవా, ఆకాశం ఏనాటిదో, గున్నమామిడి కొమ్మమీద, ఇది ప్రియ నర్తన హేళ, వెన్నెల్లో గోదావరి, పాటలను అద్భుతంగా ఆలపించిన బెల్లంకొండ భారతి అభినవ జానకిగా బిడ్డతో సత్కరించడం జరిగింది. సావిత్రి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ జానకమ్మ గారి చేత ప్రశంసలు పొందిన గాయని బెల్లంకొండ భారతీయ అని కొనియాడారు రిటైర్డ్ సీఐ డేవిడ్ రాజు మాట్లాడుతూ బెల్లంకొండ భారతి ఉభయ రాష్ట్రాలలో పేరున్న మంచి గాయనీకాక, కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సు రెండు సంవత్సరాలు డిప్లమా కోర్సు పూర్తి చేసి ఎంఏ మ్యూజిక్ చేస్తున్నారని చాలా అంకితభావం గల గాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవి మ్యూజిక్ అకాడమీ రాజు, డిజె టిల్లు అధినేత నాయక్, జానపద గాయకులు గణపతి కళాంజలి వ్యవస్థాపకులు రమేష్ ఎస్సార్ సాంస్కృతిక సంస్థ మూర్తి రమణి దంపతులు, ప్రముఖ సీనియర్ గాయని విష్ణు ప్రియ సాయి దంపతులు, బాబురావు ఇస్మాయిల్ మొదలగు ప్రముఖులు పాల్గొని బెల్లంకొండ భారతిని సన్మానించడం జరిగింది



## ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే

**చిలకలూరిపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** 19వ శతాబ్దము నాటికి ఫోటోగ్రఫీ వ్యవస్థ యావత్తు బ్రిటిష్ వారి ఆధీనములో సాగిందని , అటువంటి కె మేరా కళ నేడు ప్రపంచంలో అన్ని దేశాలలో ప్రముఖ స్థానమును అలంకరించినదని ఇన్నర్ వీళ్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు తోటకూర రామ సీత అన్నారు. వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఆదివారం శ్రీకాంత్ స్టూడియోలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఫోటోగ్రాఫర్ ధూళిపాళ్ల శ్రీకాంత్‌కు ఇన్నర్ వీల్ సభ్యులు ఘనమైన అభినందన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు భారతదేశంలో మారుమూల ప్రాంతాలకు కూడా ఈ కళ విస్తరించిందని అన్నారు. భారతదేశంలో ఫోటోగ్రఫీ కళను అత్యున్నత స్థానములో నిలబెట్టిన రాజా దీనదయాళ్ వహించిన పాత్రను శ్రీకాంత్ లాంటి యువ ఫోటోగ్రాఫర్లు కొనసాగించాలని అన్నారు. అనంతరం శ్రీకాంతకు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు తోటకూర రామ సీత, శ్రీ హర్ష, వెంకటనారాయణ, ఆల వేమన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సింక్‌ఫీల్డ్ కప్: వాచియర్‌ను ఓడించి
# అగ్రస్థానానికి ప్రజ్ఞా




**సెయింట్ లూయిస్:** సింక్‌ఫీల్డ్ కప్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద దూసుకుపోతున్నాడు. అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో బుధవారం ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమ్ వాచియర్-లాగ్రావ్‌పై కేవలం 28 ఎత్తుల్లోనేఓడించి, అమెరికన్ గ్రాండ్ మాస్టర్ వెస్లీ సోతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. ఈ విజయంతో ప్రజ్ఞానంద ఎనిమిది పాయింట్లకు గాను ఐదు పాయింట్లను సాధించి ఈ ఏడాది చివర్లో జరగనున్న గ్రాండ్ ఫైనల్‌లో స్థానం ఖారారు చేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అందరి దృష్టి చివరి రౌండ్‌పైనే ఉంది. ప్రజ్ఞానంద తెల్ల పావులతో అనిష్ గిరితో తలపడనున్నాడు. అలాగే ఉజ్బెకిస్తాన్ గ్రాండ్ మాస్టర్ జవోఖిర్ సిందరోవ్ కూడా అద్భుత ఫామ్‌లోకి వచ్చాడు. డచ్ ప్లేయర్ జోర్డన్ వాన్ ఫోరెస్ట్‌పై విజయం సాధించి వరుసగా మూడో గేమ్ గెలిచాడు. దీంతో సిందరోవ్ 4.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. దీంతో మరో కీలక పోరులో సిందరోవ్, వెస్లీ సోను ఎదుర్కోనున్నాడు. మరోవైపు జర్మనికి చెందని విన్సెంట్ కీమర్ టాప్ సీడ్ అమెరికన్ ఫాబియానో కరువానాను ఓడించి 4.5 పాయింట్లతో సిందరోవ్‌తో కలిసి మూడో స్థానాన్ని పంచుకున్నాడు. కీమర్ వాన్ ఫోరెస్ట్‌తో తలపడనున్నాడు. మరో మ్యాచ్‌లో అమెరికాకు చెందిన లెవోన్ అరోనియన్, నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి డ్రా చేసుకున్నారు.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో
# భారత్ స్టార్ లక్ష్య, ఉన్నతి నిష్క్రమణ
### డబుల్స్‌లో అర్జున్-హారిహారన్ ఓటమి




**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్-2026 నుండి భారత్ స్టార షట్లర్ లక్ష్యసేన్, ఉన్నతి హుడా అనూహ్యంగా నిష్క్రమించారు. ఢిల్లీలో బుధవారం పురుషుల సింగిల్స్ రౌండ్ ఆఫ్‌లో అమెరికాకు చెందిన గారెట్ టాన్‌పై తొలి గేమ్‌ను గెలుచుకున్న లక్ష్య రెండో గేమ్‌లో వెనుకబడ్డాడు. టాన్ పుంజుకుని రెండో గేమ్‌ను దక్కించుకోవడంతో మ్యాచ్ నిర్ణాయక మూడో గేమ్‌కు చేరుకుంది. ఈ గేమ్‌లో లక్ష్య పోరాడినా టాన్ ప్రారంభం నుండే దూకుడును ప్రదర్శించాడు. ఒక దశలో 11-4 ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే లక్ష్యసేన్ చివరిన వరుస పాయింట్లు సాధించడంతో స్కోర్ 17-16కు చేరింది. కీలక సమయంలో గారెట్ వరుస పాయింట్లు తెచ్చుకోవడంతో 21-17తో మూడో గేమ్‌ను గెలుచుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ ఓటమితో ఈ టోర్నీలో లక్ష్యసేన్ ప్రయాణం ముగిసింది. అలాగే మహిళల మూడుగేమ్‌ల పోరులో, 18 ఏళ్ల ఉన్నతి హుడా కెనడాకు చెందిన 13వ సీడ్ మిషెల్ లీ చేతిలో ఓడిపోవడంతో ఛాంపియన్‌షిప్ ప్రచారం ముగిసింది. ఉన్నత ర్యాంకులో ఉన్న కెనడియన్ క్రీడాకారిణిపై ఆధిపత్యం చెలాయిస్తూ, ఉన్నతి తొలి గేమ్‌ను 21-11 తేడాతో సునాయాసంగా గెలుచుకుంది. రెండో గేమ్‌లో లీ బలంగా పుంజుకుని, 21-9 తేడాతో ఆధిక్యం సాధించి మ్యాచ్‌ను సమం చేయడంతో నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. మూడో గేమ్ పోరులో చివరి నిమిషాల్లో ఉన్నతిపై లీ స్వల్ప ఆధిక్యం సాధించి గేమ్‌ను 23-21 తేడాతో ముగించింది. ఇక పురుషుల డబుల్స్‌లో భారత్‌కు చెందిన ఎంఆర్ అర్జున్-హరిహరన్, దక్షిణ కొరియాకు చెందిన ఎంహెచ్ కాంగ్-డి కి చేతిలో వరుస గేమ్‌లలో ఓటమి పాలయ్యారు. తొలి రౌండ్‌లో భారత ద్వయం, కొరియా జోడీ చేతిలో 17-21, 14-21 తేడాతో ఓడిపోయింది.



## టీమిండియా ఘన విజయం
### 165 రన్స్ తేడాతో శ్రీలంక ఓటమి

**కొలంబో:** శ్రీలంక పర్యటనను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. గాలె వేదికగా బుధవారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 165 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. యువ స్పిన్నర్ మానవ్ సుతార్(6/55, 4/76)10 వికెట్ల ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 84/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను కొనసాగించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 206 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు ధనంజయ డిసిల్వా(151 బంతుల్లో 7 ఫోర్లతో 59), సోనాల్ దినుషా (129 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీలతో రాణించగా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(6/55) ఆరు వికెట్లు తీయగా, ప్రసిధ్ కృష్ణ(2/16) రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో డిసిల్వా, సోనాల్ దినుషా భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించినా, జడేజా ఈ జోడీని విడదీసి ఐదో వికెట్‌కు నమోదైన 95 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. కేశర నువాంతతో కలిసి సోనాల్ దినుషా పోరాడినా, మానవ్ సుతార్ దెబ్బతీసాడు. వరుస బంతుల్లో సోనాల్ దినుషా, ప్రబాత్ జయసూర్యను పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్లలో లాహిరు కుమార, కేశర నువాంతలను ఔట్ చేసి భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## కెప్టెన్ హార్దిక్ సహా
# 8 మందికి గుడ్‌బై
### ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్ జట్టులో భారీ మార్పులు జరుగుతున్నాయి. 2020లో చివరిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ముంబయి ఇండియన్స్ ఆ తర్వాతి ఆరు సీజన్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. 2026 సీజన్‌లో ముంబై తొమ్మిదో స్థానంలో నిలిచింది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు జట్టును పునర్నిర్మించే ఆలోచనలో ఫ్రాంచైజీ ఉందనే అంచనాలు పెరిగాయి. ఇందులో భాగంగా ప్రక్షాళన చేపట్టి 2027 ఐపీఎల్ నాటికి జట్టును పటిష్ట స్థితికి తీసుకెళ్లాలని యాజమాన్యం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే రిటెన్షన్‌పై కీలక నిర్ణయాలు తీసుకోనుందనే అంచనాలు ఉన్నాయి. అందులో కెప్టెన్ హార్దిక్ పాండ్యా పేరు ఉండటం చర్చకు దారితీస్తోంది. ఐపీఎల్ 2027 రిటెన్షన్ జాబితా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

అయినా కోర్ ఆటగాళ్లలో కొందరిని కొనసాగించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మతో పాటు, రియాన్ రికెల్టన్, విల్ జాక్స్, నామన్ ధీర్, కార్బిన్ బోష్, మిచెల్ సాంట్నర్, అల్లా గజన్‌ఫర్ పేర్లు రిటెన్షన్ రేసులో ఉన్నట్లు సమాచారం. హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపైనే ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. హార్దిక్‌తో పాటు, క్వింటన్ డి కాక్, ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి. 2024 నుంచి ముంబై కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న హార్దిక్ వచ్చే సీజన్‌లో మరో ఫ్రాంచైజీకి వెళ్లే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఆయనను ట్రేడ్ చేయడం లేదా నేరుగా విడుదల చేయడం జరిగే అవకాశాలను ప్రస్తావిస్తున్నారు. హార్దిక్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ముందంజలో ఉండొచ్చని సమాచారం. చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కూడా ఆసక్తి చూపే జట్లుగా పేర్కొంటున్నారు. అయితే తుది నిర్ణయం ఫ్రాంచైజీల అధికారిక ప్రకటనల తర్వాతే స్పష్టమవుతుంది. ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది. ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా 8 మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న అంచనాలతో ముంబై జట్టు రూపమే గణనీయంగా మారే అవకాశం ఉంది.





## సిన్సినాటి ఓపెన్‌లో దూసుకెళుతున్న సబాలెంకా, ఆండ్రీవా, గౌఫ్

**న్యూఢిల్లీ:** ప్రపంచ నంబర్ 1 అరీనా సబలెంకా, ఐదవ సీడ్ మీరా ఆండ్రీవా, నాల్గవ సీడ్ కోకో గాఫ్ సిన్సినాటి ఓపెన్‌లో ఘన విజయాలతో దూసుకెళుతున్నారు. సబలెంకా కేవలం 54 నిమిషాల్లో వాంగ్ జిన్యును 6-1, 6-3 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. మరోవైపు, ఆండ్రీవా 32వ సీడ్ జానిస్ టెన్ నుండి గట్టి పోటీని ఎదుర్కొని, ఒక గంట 42 నిమిషాల పోరులో 6-1, 7-6(5) తేడాతో విజయం సాధించింది. 19 ఏళ్ల ఆ క్రీడాకారిణి తన నాలుగో మ్యాచ్ పాయింట్‌ను కైవసం చేసుకుని విజయాన్ని ఖాయం చేసుకుని, సిన్సినాటిలో రెండోసారి నాలుగో రౌండ్‌కు చేరుకుంది. అలాగే నాలుగో సీడ్, 2023 సిన్సినాటి ఛాంపియన్ కోకో గాఫ్ కూడా తన తోటి అమెరికన్ క్రీడాకారిణి ఆన్ లీని 6-1, 7-6(3) తేడాతో ఓడించి ముందంజ వేసింది.

# వాణిజ్యం

## ఇండిగో టికెట్ల బుకింగ్ వ్యవస్థలో సడెన్ బ్రేక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశీయ విమానయాన మార్కెట్లో అతిపెద్ద సంస్థ ఇండిగో వెబ్‌సైట్‌లో బుధవారం సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో పలువురు ప్రయాణికులు విమాన టికెట్లు బుక్ చేసుకోలేకపోయారు. ఢిల్లీ నుంచి పలు నగరాలకు వెళ్లేందుకు ఇండిగో వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు ఈ సమస్య ఎదురైంది. వేర్వేరు తేదీల్లో విమానాల కోసం వెతికినా





అందుబాటులో ఉన్న సర్వీసుల వివరాలు కనిపించలేదని ప్రయాణికులు తెలిపారు. మరో ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫామ్‌లోనూ ఇండిగో టికెట్ బుక్ చేసుకునే సమయంలో సాంకేతిక సమస్య ఉన్నట్లు సందేశం వచ్చింది. వెబ్‌సైట్ సమస్యపై పలువురు ప్రయాణికులు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఫిర్యాదు చేశారు. టికెట్లు బుక్ చేసుకోవడంతోపాటు ఆన్‌లైన్ చెక్‌ఇన్ పూర్తి చేయడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు. విమానాల వివరాలు కనిపించకపోవడంతో తదుపరి ప్రక్రియకు వెళ్లలేకపోయామన్నారు. ఈ సాంకేతిక సమస్యకు కారణమేంటన్న దానిపై ఇండిగో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సమస్య ఎంతమందిని ప్రభావితం చేసిందన్న వివరాలు కూడా వెల్లడించలేదు. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగోకు 65 శాతానికిపైగా వాటా ఉంది. గత డిసెంబరులోనూ సంస్థ భారీ స్థాయిలో కార్యకలాపాల సమస్యను ఎదుర్కొంది. పైలట్ల రోస్టర్ నిర్వహణలో లోపాల కారణంగా సుమారు 4,500 విమానాలు రద్దయ్యాయి. దాంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజా ఘటనతో విమాన ప్రయాణాలకు సంబంధించిన డిజిటల్ సేవలపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



# వరుస నష్టాల్లో బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు

**ముంబయి, ఆగస్టు 19:** అధిక స్థాయిలో కొనసాగుతున్న ముడి చమురు ధరలు, పెరిగిన గ్లోబల్ బాండ్ ఈల్డ్స్, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో కీలక బెంచ్‌మార్క్ సూచీలు బుధవారం వరుసగా నష్టాలను చవిచూశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా దిగువకు ముగిశాయి. రక్షణ, ఇంధన రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా అత్యధిక రంగ సూచీలు నష్టాల్లో ముగియగా, ఐటీ షేర్లు మాత్రం బేరసారాల కొనుగోళ్లతో లాభపడ్డాయి. అమెరికాఇరాన్ వివాదం, హోర్ముజ్ జలసంధిపై కొనసాగుతున్న అనిశ్చితి నేపథ్యంలో సరఫరాపై ఆందోళనలు కొనసాగడంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 92 డాలర్లకు చేరువలోనే ఉంది. బీఎస్ఈ సెన్సెక్స్ 325.78 పాయింట్లు నష్టపోయి 76,909.68 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 సూచీ 76.60 పాయింట్లు కోల్పోయి 24,078.30 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ నష్టపోయింది. మొత్తం 1.49 శాతం దిగజారింది. నిఫ్టీ వరుసగా ఏడో సెషన్‌లో నష్టపోయి మొత్తం 2.05 శాతం క్షీణించింది. నిఫ్టీ నష్టాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.83 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.71 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.41 శాతం క్షీణతతో ప్రధాన కారణాలుగా నిలిచాయి. విస్తృత మార్కెట్‌లో బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.44 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.67 శాతం పడిపోయాయి. బీఎస్ఈలో మొత్తం 4,734 షేర్లలో 1,807 షేర్లు లాభపడగా, 2,483 షేర్లు నష్టపోయాయి. మరో 244 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. కమోడిటీ మార్కెట్‌లో అక్టోబర్ 2026 సెటిల్‌మెంట్ బ్రెంట్ క్రూడ్ ధర 97 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 91.99 డాలర్లకు చేరింది. ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి స్వల్పంగా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 95.7550 వద్ద ట్రేడైంది. గత సెషన్‌లో ఇది 95.7450 వద్ద ముగిసింది. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ 5, 2026 సెటిల్‌మెంట్ బంగారం ఫ్యూచర్స్ 0.02 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,54,290 వద్దకు చేరాయి. వ్యక్తిగత షేర్లలో రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 3.50 శాతం, ప్రిజమ్ జాన్సన్ 5.10 శాతం, ఎల్‌అండ్‌టీ టెక్నాలజీ సర్వీసెస్ 1.05 శాతం, సీగల్ ఇండియా 2.06 శాతం, క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ 0.98 శాతం లాభపడ్డాయి. మరోవైపు రెఫెక్స్ ఇండస్ట్రీస్ 0.93 శాతం, ఇండిజీన్ 0.14 శాతం, ఇంటర్‌ఆర్చ్ బిల్డింగ్ సొల్యూషన్స్ 1.33 శాతం నష్టపోయాయి.

## ఈ యేడాదిలో ఒక్కసారే
# రెపోరేట్ల సవరణఛాన్స్
### ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ పూనమ్ గుప్తా




**ముంబై, ఆగస్టు 19:** అంతర్జాతీయ అనిశ్చితులు, పెరుగుతున్న చమురు ధరల నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఇకపై వడ్డీ రేట్ల కోతకు అవకాశం కనిపించడం లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్, ఎంపీసీ సభ్యురాలు పూనమ్ గుప్తా పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఒకసారి వడ్డీ రేటు పెంపునకు అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. బుధవారం విడుదలైన ఎంపీసీ సమావేశం మినిట్స్‌లో పూనమ్ గుప్తా తన అభిప్రాయాలను వెల్లడించారు. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణం గరిష్ఠంగా 5.9 శాతానికి చేరే అవకాశం ఉన్నందున, ఈ ఏడాది కాలంలో వడ్డీ రేటు పెంపునకు పరిస్థితులు అనుకూలించవచ్చని ఆమె తెలిపారు. ప్రస్తుతం మరింత ద్రవ్య విధాన సడలింపునకు అవకాశం లేదని పేర్కొన్న ఆమె, మెరుగుపడుతున్న రుతుపవన పరిస్థితులు, దేశీయ ఆర్థిక కార్యకలాపాల్లో స్థిరత్వం కారణంగా భారత వృద్ధి అంచనాలు బలపడ్డాయని చెప్పారు. జూన్‌లో నమోదైన వర్షాభావ లోటు జూలైలో తగ్గిందని, దీంతో పంటల సాగు వేగం పుంజుకుందని తెలిపారు. జలాశయాల్లో నీటి మట్టాలు కూడా పెరిగాయని పేర్కొన్నారు. పలు ఆర్థిక సూచీలు దేశీయ ఆర్థిక వ్యవస్థలో చురుకుదనం, స్థిరత్వాన్ని కొనసాగిస్తున్నాయని, ఇవి వృద్ధి వేగానికి మద్దతునిస్తున్నాయని పూనమ్ గుప్తా వివరించారు. జూన్‌లో స్వల్ప విరామం తర్వాత జూలైలో అమెరికాఇరాన్ ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రతరం అయినప్పటికీ, చమురు, ఇతర ఇంధన ఉత్పత్తుల ధరలు, లభ్యతపై అంచనాలు మెరుగుపడ్డాయని ఆమె తెలిపారు. 2026-27లో భారత వాస్తవ జీడీపీ వృద్ధి 6.7 శాతంగా, వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 5.0 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. గత అంచనాలతో పోలిస్తే వృద్ధి అంచనాను 10 బేసిస్ పాయింట్లు పెంచగా, ద్రవ్యోల్బణ అంచనాను 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఏడాది సగటు ముడి చమురు ధర అంచనాలో స్వల్ప మార్పు చేయాల్సిన అవసరం ఉందని పూనమ్ గుప్తా అన్నారు. ప్రస్తుత చమురు ఫ్యూచర్స్ ధరలను బట్టి చూస్తే, 2026-27లో ముడి చమురు సగటు ధర బ్యారెల్‌కు సుమారు 90 డాలర్లు ఉండొచ్చని అంచనా వేశారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్‌లో ప్రకటించిన ద్రవ్య విధానంలో ఏడాది సగటు చమురు ధరను బ్యారెల్‌కు 85 డాలర్లుగా అంచనా వేయగా, జూన్ పాలసీలో ఆ అంచనాను 95 డాలర్లకు పెంచిన విషయం తెలిసిందే.




# ధేను బిల్డ్‌కాన్‌లో రూ.1,000 కోట్ల రుణాల మళ్లింపు
### సర్క్యులర్ ఫండింగ్‌పై సెబీ మధ్యంతర ఉత్తర్వులు

**ముంబయి,ఆగస్టు 19:** ధేను బిల్డ్‌కాన్‌ఇన్‌ఫ్రాకు సంబంధించి నిధులమళ్లింపు వ్యవస్థను సెబీ గుర్తించింది. మొదట సేకరించిన కొంత మొత్తాన్ని పలు కంపెనీల ద్వారా పదేపదే తిప్పి, రూ.1,000కోట్ల కొత్తరుణాలు వచ్చినట్లుగా చూపించి, అందులో సుమారు రూ.840 కోట్లను షేర్లుగా మార్చినట్లు నియంత్రణ సంస్థ ఆరోపించింది. దీనిని సెబీ మోసపూరిత ఆర్థిక నెట్‌వర్క్ గా అభివర్ణించింది. బుధవారం జారీ చేసిన మధ్యంతర, ఎక్స్‌పార్టీ ఉత్తర్వుల్లో సెబీ ఈ వివరాలను వెల్లడించింది. ధేనుసంస్థ, బ్యాంకు ఖాతాలు, భవిష్యత్తులో జరగాల్సిన ప్రిఫరెన్షియల్ షేర్ల కేటాయింపుపై చర్చలు జరిగినట్లు సందేశాలు సూచిస్తున్నాయి. నవంబర్ నాటికి రుణ ఒప్పందాలు, స్టాంప్ పేపర్లు, కేవైసీ, బ్యాంకు ధ్రువీకరణ అంశాలపై చర్చలు జరిగినట్లు గుర్తించింది. 46 లావాదేవీల ద్వారా రూ.1,000 కోట్లుడిసెంబర్ 21,2024న ధేను తనరుణపరిమితిని రూ. 1,000 కోట్లకు పెంచింది. అనంతరం డిసెంబర్ 24 నుంచి 31 మధ్య 46 లావాదేవీల ద్వారా ఏడు రుణదాతల నుంచి రూ.1,000 కోట్లు అందుకున్నట్లు చూపించారు. ఈ లావాదేవీలను వెనుకకు అనుసరించిన సెబీ 28 రకాల నిధుల మళ్లింపు మార్గాలను గుర్తించింది. ధేను రూ.1,000 కోట్ల రుణాలు పొందినట్లు చూపించినప్పటికీ, ఆ సమయంలో సంస్థ బ్యాంకు ఖాతాల్లో గరిష్ఠ నిల్వ రూ.25.81 కోట్లుగా ఉన్నట్లు గుర్తించింది. అదే సమయంలో ధేను నుంచి సుమారు రూ.996.1 కోట్లు ఐదు సంస్థలకు వెళ్లినట్లు సెబీ తెలిపింది. వాటిలో జెనెసిస్ డెవలపర్స్ అండ్ హోల్డింగ్స్, హిల్‌రిడ్జ్ ఇన్వెస్ట్‌మెంట్స్, అభిజిత్ ట్రేడింగ్, ఇంటెలెక్చువల్ బిల్డర్స్ తదితర సంస్థలు ఉన్నాయి. ఇది కేవలం కంపెనీల మధ్య డబ్బు బదిలీ కాదని సెబీ పేర్కొంది. ఉదాహరణకు టియాన్ సంస్థ సంబంధిత సంవత్సరాల్లో కేవలం కొన్ని లక్షల రూపాయల ఆదాయాన్ని చూపినప్పటికీ, ధేనుకు రూ.160 కోట్ల రుణం ఇచ్చినట్లు పేర్కొంది.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబై
ఫోన్: 022-22820427

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI)లో క్లరికల్ కేడర్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ & సేల్స్) రిక్రూట్‌మెంట్

భారతీయ స్టేట్ బ్యాంకు రెగ్యులర్ బేసిస్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ & సేల్స్) నియామకం కోసం అర్హులైన భారతీయ పౌరులనుండి దరఖాస్తులు కోరుచున్నది

ఖాళీల సంఖ్య :
సాధారణ : 7680 + బ్యాక్ లాగ్ : 287

అర్హత ప్రమాణాలు (వయస్సు, అర్హత మొదలైనవి) అవసరమైన ఫీజులు మరియు ఇతర వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు లింక్‌తో పాటు, బ్యాంక్ వెబ్‌సైట్ **https://sbi.bank.in/web/careers/current-openings** ప్రకటన నం. **CRPD/CR/2026-27/17** లో లభిస్తుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసే ముందు మరియు ఫీజు చెల్లించే ముందు పూర్తి ప్రకటనని చూసి, తమ అర్హతలను నిర్ధారించుకోమని సలహా.

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 11.08.2026 నుండి 31.08.2026 వరకు.

ఏమైనా సందేహాలు ఉన్నా, దయచేసి మాకు - **"CONTACT US" —> "Post Your Query"** లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ **https://sbi.bank.in/web/careers/current-openings**లో లభించును.

స్థలం: ముంబై
తేదీ: 11.08.2026
మహానిర్వహణాధికారి (ఆర్‌పి & పీఎం)

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14